20-06Pg1fB.qxd:20-06Pg1fB.qxd 01/01/01 6:59 AM Page 1







తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ

: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

20-6-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 139 పేజీలు: 12 వెల: 6.50






## అపూర్వ యోగా సంగమం



11వ ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న
యోగా సమ్మేళనంలో పాల్గొనేందుకు విశాఖపట్నం విచ్చేస్తున్న...

గౌII భారత ప్రధాని

## శ్రీ నరేంద్ర మోదీ గారికి

స్వాగతం.. సుస్వాగతం...

మీకు దగ్గరలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం-2025
కార్యక్రమంలో పాల్గొనండి

**ముఖ్య వేదిక**
RK బీచ్,
విశాఖపట్నం

యోగాంధ్ర

**తేదీ & సమయం**
21 జూన్, 2025
ఉదయం 5:30 గంటల నుండి

**యోగా డే కార్యక్రమాలు**

- ప్రధానితో పాటు విశాఖలో 3 లక్షల మందికి పైగా యోగాసనాలు
- 50 లక్షల మందికి యోగా సర్టిఫికెట్లు
- రాష్ట్రవ్యాప్తంగా 1 లక్షకు పైగా ప్రాంతాల్లో 2 కోట్ల మంది ప్రజలు పాల్గొంటారు
- గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు మన ప్రభుత్వ లక్ష్యం

యోగా ఆచరణ.. ప్రశాంత జీవనానికి సూచన

యోగాతో జీవన విధానం - ఆరోగ్యకర ఆనందానికి సాధనం



ఇండోనేసియాలోని తబనాన్‌లోగల ఓ ఆలయంలో గురువారం స్థానికులు యోగా సాధన చేస్తున్న దృశ్యం

## ఎపి పిజిఎల్‌సెట్ 2025
# ఫలితాలు విడుదల

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో న్యాయ విద్య కోర్సుల ప్రవేశాల కోసం నిర్వహించిన ఎపి లాసెట్-2025, ఎపి పిజిఎల్‌సెట్-2025 ఫలితాలు విడుదల అయ్యాయి. గురువారం మధ్యాహ్నం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ ఫలితాలను అధికారికంగా ప్రకటించారు. పరీక్ష రాసిన అభ్యర్థులు తమ ఫలితాలను అనే అధికారిక వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. ఈ మేరకు మంత్రి నారా లోకేష్ ఎక్స్ పోస్టులో వివరాలను వెల్లడించారు. లాసెట్ పరీక్షల్లో మొత్తం 95 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. మొత్తం 27,253 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, వారిలో 20,826 మంది అర్హత సాధించినట్లు ఆయన తెలిపారు. పరీక్షలో విజయం సాధించిన విద్యార్థులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. 'మనమిత్ర' వాట్సాప్ సర్వీస్ ద్వారా కూడా ఫలితాలను సులభంగా తెలుసుకోవచ్చనని ఆయన పేర్కొన్నారు. ఇందుకోసం 9552300009 అనే వాట్సాప్ గవర్నెన్స్ నంబర్‌కు హాయ్ అని మెసేజ్ పంపి, ఆ తర్వాత 'విద్యా సేవలు' ఆప్షన్‌ను ఎంచుకుని, ఎపి లాసెట్ ఫలితాలు2025 పై క్లిక్ చేయడం ద్వారా ర్యాంక్ కార్డును పొందవచ్చు.



గురువారం న్యూఢిల్లీలో కేంద్ర క్రీడలమంత్రి మన్సుఖ్ మాండవీయతో భేటీ అయిన మంత్రి లోకేష్

# జగన్ లక్ష్యం

>> రాష్ట్రాన్ని నడపాలని అనుకుంటున్నాడు. ఇక్కడ సీఎంగా ఉంది. నక్సలైట్లను,సంఘ విద్రోహశక్తులను ధైర్యంగా ఎదుర్కొన్న చంద్రబాబు అనేది గుర్తుంచుకోవాలి.జగన్ చేసే అరాచకాలను సహించేది లేదు. ఈ తరహా మాటలను సమర్థించి సమాజానికి జగన్ ఏం చెప్పాలనుకుంటున్నారు. ఎవర్ని నరుకుతారు..ప్రజలనా ప్రజాస్వామ్యాన్నా, గంజాయి బ్యాచ్‌లోఉన్నవారిని పరామర్శకు వెళ్తారా.తన పర్యటనలో ఇద్దరు చనిపోయినా పట్టించుకోకుండా వెళ్ళిపోయారు.ప్రమాదం చేసి రోడ్డు పక్కన వదిలేసి పోతే ప్రభుత్వం కాపాడింది. బెట్టింగ్‌లో డబ్బులు కోల్పోయి ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని ఏడాది తర్వాత పరామర్శకు వెళ్ళారు.జగన్ తన బాబాయి విగ్రహాన్ని ఏర్పాటు చేయవచ్చుకదా.సొంత బాబాయ్ కుటుంబాన్ని జగన్ ఎందుకు పరామర్శించలేదు.తప్పులు చేసి అరెస్టైన మీ పార్టీ నేతలందరినీ అమాయకులంటూ జగన్ వెనకేసుకొస్తున్నారు.కూటమి ప్రభుత్వం ఎక్కడా పరిధి దాటి వ్యవహరించడం లేదు.ప్రభుత్వం స్వేచ్ఛ ఇచ్చింది కాబట్టే రాష్ట్రంలో జగన్ స్వేచ్ఛగా తిరగగల్గుతున్నారు.తన పర్యటనల ద్వారా రాష్ట్రంలో అరాచకాన్ని విద్వంసాన్ని సృష్టించడమే లక్ష్యంగా జగన్ పర్యటనలు సాగుతున్నాయి.జగన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాం. రాష్ట్రంలో అరాచకాన్ని రెచ్చగొట్టి శాంతి భద్రతలకు విఘాతం కల్గించేలా జగన్ ప్రయత్నిస్తున్నారు. లిక్కర్ కేసులో ఎన్నివేలకోట్లు దోపిడి జరిగిందో బయటకు వస్తే రాష్ట్రం నివ్వెరపోతుంది అన్నారు.

# ఇక భీకర సమరమే!

>> బ్రిగేడియర్ జనరల్ ఎఫీ డెఫ్రిన్ మాట్లాడుతూ ఇరాన్ సుమారు 450 బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగించిందని, ఇజ్రాయెల్‌పై 1000కిపైగా డ్రోన్లుప్రయోగించిందని ప్రకటించారు. అయితే ఇజ్రాయెల్‌కూడా తాము ఇరాన్‌లోని మూడొంతుల క్షిపణి లాంచర్లను ధ్వంసంచేసామని చెపుతోంది. ఆసుపత్రిపై దాడులుచేసి యుద్ధ నేరాలకు పాల్పడుతోందని, యుద్ధ నియమాలను ఉల్లంఘిస్తోందని ఇజ్రాయెల్ ఆరోపిస్తోంది. అయితే ఇరాన్ ఐఆర్జీసీ మాత్రం తాము ఆసుపత్రిపై దాడులుచేయలేదని, ఆసుపత్రి సమీపంలో ఉన్న ఇజ్రాయెల్ గూఢచర్య కమాండ్ సెంటర్‌ను ధ్వంసంచేసామని వివరణ ఇచ్చింది. అలాగే ఇరాన్‌లోని ముషెహర్ అణు ఇంధన ప్లాంట్‌పై దాడిచేయడాన్ని రష్యా తీవ్రంగా పరిగణిస్తూ హెచ్చరికలుచేసింది. ఈ దాడి చెర్నోబిల్ అణుకేంద్రంపై దాడి తరహాలో ఉందని అక్కడ మా రష్యా సిబ్బంది అధికారులే పనిచేస్తున్నారని గుర్తుచేసింది. రష్యా విదేశాంగ ప్రతినిది మారియా జఖరోవా మాట్లాడుతూ బుషెహర్ అణు ఇంధన ప్లాంట్‌లో రష్యా స్పెషలిస్టుల రక్షణ మాబాద్యత అని పేర్కొంది. ఈలోపు యూరోప్ దేశాలమద్దతు కూడగట్టేందుకు ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాగ్చి జెనీవాలో భేటీ అవుతున్నారు. అరాక్ న్యూక్లియర్‌కేంద్రాన్ని కూడా ధ్వంసంచేసామని ఇజ్రాయెల్ తాజాగాప్రకటించుకుంది. మిలిటరీ ఇంటెలిజెన్స్ ప్రాంతాలకు చేరువగా ఉండవద్దని ఇరాన్ అటు తమ దేశ పౌరులతోపాటు ఇజ్రాయెల్ వాసులను కూడా హెచ్చరించింది.

దెబ్బతిన్న సరోకా మెడికల్ కేంద్రాన్ని ఇజ్రాయెల్‌ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సందర్శించారు. ఇప్పటికే అమెరికా ఎంతో సాయం చేసిందని, ఇరాన్‌తో యుద్ధం మొదలయిన తర్వాత అమెరికా తనవంతుగా ముందుకువస్తోందని, గగనతలాన్ని పరిరక్షిస్తోందని అభినందించారు. అమెరికా ప్రత్యేకప్రతినిది స్టీవ్ విట్‌కాఫ్ ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాగ్చి లు అనేక పర్యాయాలు దౌత్యపరమైన చర్చలుజరిపినా ఫలితం కనిపించడంలేదు. సరికదా దాడులు మరింత తీవ్రం అయ్యాయి. ఇపుడు అమెరికా కూడా ఇజ్రాయెల్‌కు వత్తాసు పలుకుతూ ఇరాన్ మరింతగా ప్రత్యక్ష నరకం చవిచూస్తుందని హెచ్చరించారు. అలాగే ఇజ్రాయెల్ అయితే అయతొల్లాఖమైనీ అంతమే మా లక్ష్యం అంటూ త్వరవలోనే మాసైన్యం అపనిచేస్తుందని ప్రకటించుకుంది. 40 యుద్ధవిమానాలు, వంద బాంబులతో ఇజ్రాయెల్ ఏకకాలంలో ఇరాన్‌పై దాడులుచేసింది. కీలకమైన అణుస్థావరాలను కూడా లక్ష్యంగాచేసుకుని దాడులుచేసింది. అణుస్థావరాల్లో కీలకంగా ఉన్న అరాక్ హెవీ వాటర్ రియాక్టర్‌కూడా ఉంది. ఇజ్రాయెల్ మరో యుద్ధవిమానం నాతాంజ్ సమీపంలోని యురేనియం నిల్వలకేంద్రంపైగ ఆడిచేసినట్లుప్రకటించుకుంది. నాతాంజ్‌పై ఇదేమీ కొత్తగాచేసిన దాడి కానేకాదు. 2021 ఏప్రిల్‌లోకూడా ఇజ్రాయెల్ సైబర్ దాడులుచేసి ఇరాన్ యురేనియం మౌలికవనరులను లక్ష్యంగాచేసుకుంది. ఆపరేషన్ రైజింగ్ లయన్‌పేరిట నిర్వహిస్తున్న ఈ దాడరలు రెండుదేశాలమధ్య భీకర పోరుకు దారితీయడంతో ఇరాన్ వాసులే ఎక్కువగా దాడుల భయం ఉన్న ప్రాంతాలను వీడి వెళ్లిపోతున్నారు.

## జులై 1దాకా రిమాండ్

>> కేసు నమోదు చేశారని...ప్రభుత్వానికి పోలీసులకు ఈ విషయం తెలుసన్నారు. కోర్టులో చెవిరెడ్డి తన వాదనలను స్వయంగా వినిపించారు. బాలాజీ తన పిఎ కాదని,అతను ప్రభుత్వ ఉద్యోగని తెలిపారు. ఎన్నికల సమయంలో నామినేటెడ్ పోస్టులో ఉన్న వ్యక్తుల అధికారిక వాహనాలను ఎవరూ వినియోగించుకునే అవకాశం ఉండదని, ఈసీ స్వయంగా పర్యవేక్షిస్తుందన్నారు. తనకున్న ఎగుమతుల వ్యాపారం పనిమీద తరచూ కొలంబో వెళ్తుంటానని, మంగళవారం అలాగే వెళ్లబోగా బెంగుళూరు విమానాశ్రయంలో ఇమిగ్రేషన్ అధికారులు ఆపారని, తనపై ఎల్‌ఓసి ఉన్నట్లు చెప్పారని అన్నారు. గన్‌మెన్ గిరిని ప్రలోభపెట్టి తమకు అనుకూలంగా పోలీసులు స్టేట్‌మెంట్ ఇప్పించుకున్నారని,మరో గన్‌మెన్ మదన్‌రెడ్డి.. అనుకూలంగా చెప్పనందున సిట్ అధికారులు దాడి చేశారని, దీంతో అతను చికిత్స పొందుతున్నాడని చెవిరెడ్డి వాదించారు. విజయవాడ ప్రభుత్వాసుపత్రికి వైద్యపరీక్షల కోసం తీసుకొచ్చినపుడు చెవిరెడ్డి భాస్కరరెడ్డి పోలీసులపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పోలీసు వ్యానులో ఆయనను బుధవారం సాయంత్రం నాలుగు గంటలు అసుపత్రి ప్రాంగణానికి తీసుకొచ్చారు. ఆ సమయంలో అస్పత్రి వద్ద ఉన్న వైకాపా శ్రేణులను చూసి...తనను అక్రమంగా అరెస్ట్ చేశారంటూఅరిచారు. 'తప్పుడుకేసులు ఎదుర్కోవడానికి సిద్దంగా ఉన్నాను. వాళ్ళు చెప్పిన చోట సంతకం పెట్టాలని ఒత్తిడిచేశారు. వాళ్ళు చెప్పినట్లు సంతకం చేయడానికి నేనున్నాన' అంటూ చెవిరెడ్డి హల్‌చల్ చేయడంతో పోలీసులు ఆయన్ను ఆస్పత్రి లోపలకు తీసుకెళ్లారు.

## పిఎస్సార్‌కు ఊరట

>> నేత కుక్కల విద్యాసాగర్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా తనపై తప్పుడు కేసు నమోదు చేసి,అరెస్ట్ చేసి వేధింపులకు గురిచేసారంటూ జెత్వానీ ఇచ్చిన ఫిర్యాదుపై ఇబ్రహీంపట్నం పోలీసులు,ఐపిఎస్‌లు,ఇతర పోలీసు అధికారులపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. తనపై కేసును కొట్టేయాలని కోరుతూ పిఎస్సార్ దాఖలు చేసిన వ్యాజ్యంపై హైకోర్టు విచారణ జరిపింది.ఇదే కేసులో ఐపిఎస్ అధికారులు కాంతిరాణా టాటా,విశాల్ గున్నీ, ఎసిపి కె.హనుమంతరావు,సిఐ ఎం.సత్యన్నారాయణలపై తదుపరి చర్యలు నిలుపుదల చేస్తూ హైకోర్టు ఈ ఏడాది మేలో మధ్యంతర ఉత్తర్వులిచ్చింది.

# అమరావతిలో స్పోర్ట్స్ సిటీకి సహకరించండి
## ఎపిని స్పోర్ట్స్ హబ్‌గా మార్చేందుకు చేయూతనివ్వండి: కేంద్రమంత్రి మాండవీయను కోరిన మంత్రి లోకేష్

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించే స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి సహకారం అందించాలని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడలు, కార్మిక, ఉపాధి శాఖల మంత్రి మన్సుఖ్ మాండవీయను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. న్యూఢిల్లీలో కేంద్రమంత్రి మన్సుఖ్‌తో లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... అమరావతిలో రాజధాని నిర్మాణపనులు శరవేగంగా కొనసాగుతున్నాయి, స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. ప్రపంచస్థాయి శిక్షణ, సౌకర్యాలను కల్పించడం, జాతీయ,అంతర్జాతీయ వేదికలపై వివిధ క్రీడావిభాగాల్లో అథ్లెట్లకు మద్దతు నివ్వడం స్పోర్ట్స్ సిటీ ప్రధాన లక్ష్యమన్నారు. ఆంధ్రప్రదేశ్ ను స్పోర్ట్స్ హబ్ గా మార్చడానికి సహకారం అందించాలని కోరారు. కేంద్ర క్రీడల మంత్రిత్వశాఖ ఆధ్వర్యాన గుంటూరు సమీపాన నాగార్జున యూనివర్సిటీలో అథ్లెటిక్స్, ఆర్చరీ, వెయిట్ లిఫ్టింగ్, కాకినాడ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్స్‌లో హాకీ, షూటింగ్‌లకు సంబంధించి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లను ఏర్పాటు చేయాలని కోరారు. ఖేలో ఇండియా పథకంలో క్రీడా మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా 39 ప్రాజెక్టులకు సంబంధించి రూ.341.57 కోట్లతో ఎపి ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనలకు త్వరితగతిన ఆమోదంతెలపాలన్నారు. ఖేలో ఇండియాలో భాగంగా అథ్లెటిక్స్, రెజ్లింగ్ స్టేట్ లెవల్ సెంటర్ ను తిరుపతిలో నెలకొల్పాలన్నారు.ఎపిలో ఇఎస్ఐ హాస్పిటల్స్ అభివృద్ధికి సహకరించాలని లోకేష్ విజ్ఞప్తిచేశారు. కేంద్రమంత్రి మాండవీయ స్పందిస్తూ ఎపిని స్పోర్ట్స్‌హబ్‌గా మార్చేందుకు పూర్తిస్థాయిలో సహకరిస్తామన్నారు.

# టోనీ బ్లెయిర్‌తో మంత్రి లోకేష్ భేటీ

>> యేడాది జులైనెలలో బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌ను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ముంబాయిలో కలిశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కార్యకలాపాలు, విద్యావ్యవస్థలో ఎఐ టూల్స్ ను ఉపయోగించడానికి తమ సంస్థ అయిన టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్(టిబిఐ) ద్వారా సహకరించేందుకు టోనీ బ్లెయిర్ అంగీకరించారు. ఆ మేరకు విద్యారంగంలో అధునాతన సాంకేతికతను అమలుచేయడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడానికి ఎపి విద్యాశాఖ, టోనీబ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్ (టిబిఐ) నడుమ 2024 డిసెంబర్‌లో ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంలో భాగంగా టిబిఐ విజయవాడలో తమ ఎంబెడెడ్ బృందాన్ని మోహరించి రెండు ప్రధాన అంశాలపై దృష్టి సారించి అభివృద్ధి చేస్తోంది. అందులో 1). ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యలో సంస్కరణలు 2). గ్లోబల్ ఇనిస్టిట్యూట్ ఫర్ గుడ్ గవర్నెన్స్ స్థాపన. ఎపి విద్యాశాఖ, టిబిఐ నడుమ ఒప్పందం తర్వాత ఏ మేరకు పురోగతి సాధించారనే అంశంపై ఇద్దరు నేతలు సుదీర్ఘంగా సమీక్షించారు. రాష్ట్రంలో అమలుచేస్తున్న నైపుణ్యాభివృద్ధి ఎజెండా, స్కిల్ సెన్సస్, దేశం వెలుపల యువతకు ఉపాధి వంటి అంశాల్లో టిబిఐ సాంకేతిక మద్దతుపై ఈ సమావేశంలో చర్చించారు. గ్లోబల్ ఇనిస్టిట్యూట్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సలహా బోర్డులో చేరాల్సిందిగా టోనీ బ్లెయిర్‌ను మంత్రి లోకేష్ ఈ సందర్భంగా ఆహ్వానించారు. నైపుణ్య శిక్షణ అంశాలు మరియు గ్లోబల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ గుడ్ గవర్నెన్స్ స్థాపనకు సహకారం పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, టోనీ బ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్ మధ్య ఒప్పందం కుదిరింది. ఆగస్టులో విశాఖపట్నంలో జరగబోయే రాష్ట్రాల విద్యామంత్రుల కాంక్లేవ్‌కు టిబిఐ భాగస్వామిగా ఉంటుందని టోనీ బ్లెయిర్ అన్నారు. ఈ సమావేశంలో విద్య శాఖ కార్యదర్శి కోన శశిధర్, టోనీ బ్లెయిర్ ఇన్స్టిట్యూట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# యోగా వర్సిటీకి కృషి

>> బీచ్ నుంచి భోగాపురం వరకు కార్యక్రమాలు ఉంటాయి. యోగా నిర్వహణకు యోగి 5 స్మార్ట్ మ్యాట్ యాప్ అందుబాటులోకి వచ్చింది. ఇది మ్యాట్ టీచర్‌కు అసిస్టెంట్‌గా, విద్యార్థికి గైడ్‌లా పనిచేస్తుంది. సిఎస్ఆర్ ద్వారా యోగాను జిల్లాల్లో ప్రోత్సహించేలా చర్యలు తీసుకుంటాము. భారత్‌లో యోగా వారసత్వంగా వచ్చింది.యోగా ఫర్ వన్ ఎర్త్ వన్ హెల్త్ నినాదంతో ఈ ఏడాది కార్యక్రమం చేపట్టాము. 2 గిన్నిస్ బుక్ రికార్డుల కోసం కృషిచేస్తున్నాము. పెద్ద సంఖ్యలో యోగాలో పాల్గొనడంలో రికార్డు. 3.50 లక్షల మందితో సూర్య నమస్కారాల కార్యక్రమం ఉంటుంది. రేపు 108 నిమిషాలపాటు సూర్య నమస్కారాల కార్యక్రమం ఉంటుంది. ఏజెన్సీ ప్రాంతాల నుంచి 25000 మంది విద్యార్థులు వస్తారు. మొత్తం 22 వరల్డ్ బుక్ రికార్డుల కోసం కృషిచేస్తున్నాము. ఉ.6.30 నుంచి ఉ.8 వరకు కార్యక్రమం ఉంటుంది. ఉదయం 7 గం.కు యోగా ప్రారంభమవుతుంది. ఆర్కె బీచ్ నుంచి 3.75లక్షల మందికిపైగా యోగాలో పాల్గొనే విధంగా ఏర్పాట్లు చేస్తున్నాం,ఇదే సందర్భంలో విశాఖలోనే కొన్ని ప్రత్యేక స్కెరుల్లో లక్షల సంఖ్యలో యోగా చేస్తారన్నారు.యోగా ఇకపై మన జీవన సరళిగా మారుతుందన్నారు.ప్రధాని నరేంద్రమోడీ యోగాసనాలు చేసేందుకు వీలుగా ప్రత్యేక ఏర్పాట్లు ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఒక యువకుడు ఆరోగ్యపరంగా ఉపయోడే ఒక విధానాన్ని వివరించారు.ఇక ఇదే కార్యక్రమంలో సిఎం మాట్లాడుతూ యోగ పరమైనది కాదన్నారు. ఇది భారతీయ సాంస్కృతిక జీవనమన్నారు,హిందువులు గతంలో శనివారం ఉపవాసం ఉండే వారు. క్రైస్తవులు ఉపవాసం చేసారు. ముస్లిములు ఉపవాసం చేసారు. వీటిని మతపరంగా భావించకూడదు. ఇవన్ని ఆరోగ్య సూత్రాలతో ముడిపడి ఉంటాయన్నారు. తాము బ్రహ్మోత్సవాల సమయంలో ఉపవాసం ఉండే వాళ్లమన్నారు.యోగా ఆరోగ్యానికి ఉపకరించే శారీరక వ్యాయమన్నారు.

# 'రివర్స్ పంపింగ్' శ్రేయస్కరం

>> వరం నుంచి సంవత్సరానికి వందరోజులు రోజుకు 3నుంచి నాలుగు టిఎంసిలు తీసుకొని రావొచ్చని దీనికి గాను పోలవరం కుడికాల్వకు మరో కాల్వకూడా సమాంతరంగా తవ్వి ఉపయోగించుకోవచ్చని వారు తెలిపారు. ఏలాంటి భూసేకరణ చేపట్టకుండా నాగార్జునసాగర్‌కు, శ్రీశైలంకు నీటిని ఎత్తిపోసే అవకాశం ఉందని పేర్కొన్నారు.నాగర్జునసాగర్,శ్రీశైలంలో రివర్స్ టర్బన్స్‌కూడా ఇప్పటికే ఉపయోగిస్తున్నారు. 2019 నుంచి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రితో తెలంగాణ ముఖ్యమంత్రి ప్రగతి భవన్‌లో గోదావరి జలాలు ఉభయరాష్ట్రాలు శ్రీశైలం వరకు తీసుకొచ్చి అన్ని బేసిన్‌లకు వాడుకొందామని అనేక సమావేశాలలో చర్చించారు. కృష్ణానదిలో తగ్గిపోతున్న వరదజలాలను పూడ్చుకోవడానికి నాలుగు సార్లు ఉభయరాష్ట్రాల ఇంజనీర్ల సమావేశం కూడా జరిగింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసినజగన్ రెండు టిఎంసిలు పోలవరం నుంచి బనకచర్లద్వారా ఎత్తిపోసుకుంటామని రివర్స్‌పంపింగ్ ప్రతిపాదనకు సమ్మతి తెలుపకుండా తిరస్కరించారు. ప్రస్తుత సిఎం చంద్రబాబు కూడా అదే ప్రతిపాదనతో ముందుకు పోతున్నారు. ఈ పథకాన్ని హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఏఎం) అంటే పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంలో నిర్మించతలపెట్టారు. 3 లక్షల హెక్టార్ల ఆయకట్టు స్థిరీకరణ, కొత్తగా 9.14 లక్షల హెక్టార్ల ఆయకట్టుకు సాగునీరు, 80 లక్షల మందికి తాగునీరు, పారిశ్రామికావసరాలకు 20 టీఎంసీలు, 200 మెగావాట్ల విద్యుదుత్పత్తి లక్ష్యంగా నిర్ణయించారు. ఇందుకోసం రోజుకు రెండు టీఎంసీల చొప్పున 100 రోజుల పాటు 200 టీఎంసీల గోదావరి వరద జలాలను ఈ ప్రాజెక్టుకు తరలిస్తారు. . కరువు సీమ రాయలసీమతో పాటు పల్నాడునూ సస్యశ్యామలం అవుతుందని భావిస్తున్నారు.

పెన్నాబేసిన్‌కు నీటిని తరలించే బనకచర్ల పథకం మూడు దశల్లో చేపడుతారు.పోలవరం-బనకచర్ల మొదటి దశ కింద గోదావరి జలాలను పోలవరం డ్యాంనుంచి కుడి ప్రధాన కాలువ ద్వారా ప్రకాశం బ్యారేజీకి మళ్లిస్తారు. ఇప్పటికే ఈ కుడి కాలువ ద్వారా పట్టిసీమ నుంచి 80 టీఎంసీలను కృష్ణా డెల్టాకు మళ్లిస్తున్నారు. ఈ కాలువ సామర్థ్యం రోజుకు 18,000 క్యూసెక్కుల నుంచి 35,000 క్యూసెక్కుల చొప్పున రెండు టీఎంసీల చొప్పున 100 రోజులు ఎత్తిపోస్తారు. ఇందుకు 290 మెగావాట్ల విద్యుత్ అవసరం. కుడికాలువ విస్తరణకు 9,000 ఎకరాల భూమి సేకరించాలి. అలాగే దీనికి సమాంతరంగా 40 కిలోమీటర్ల మేర కొత్త కాలువ నిర్మించాల్సి ఉంటుంది. ఈ దశకు రూ.13,800 కోట్లు వ్యయమవుతుందని అంచనావేశారు. బొల్లాపల్లి రిజర్వాయర్లోకి ఎత్తిపోయడంతో రెండోదశ మొదలవుతోంది. పోలవరంబనకచర్ల ప్రాజెక్టుకు వెన్నెముక బొల్లాపల్లి రిజర్వాయరు వ్యవహరిస్తుంది. దీని సామర్థం 173 టీఎంసీలు. రెండో దశలో ప్రకాశం బ్యారేజీ ఫోర్‌షోర్ నుంచి ఆరు దశల్లో ఈ రిజర్వాయరులోకి నీటిని ఎత్తిపోస్తారు. దీనికి మరో ప్రత్యామ్నాయం 1.2 కిలోమీటర్ల పొడవున టన్నెల్‌ను నిర్మించడం. అయితే మొదటి ప్రణాళికతోనే సాంకేతికంగా, ఆర్థికంగా లబ్ధి చేకూరుతుంది. దీని అమలుకు కేవలం 15 గ్రామాలకు సహాయ, పునరావాసం కల్పిస్తే సరిపోతుంది. పైగా జాతీయ స్థాయిలో నిర్మించే రిజర్వాయర్లకు ఒక టీఎంసీకి సగటున రూ.100 కోట్ల నుంచి 200 కోట్లు వ్యయమవుతుంటే, బొల్లాపల్లి రిజర్వాయరుకు టీఎంసీకి సగటున రూ.30 కోట్లు మాత్రమే ఖర్చవుతుంది. పైగా దీనిద్వారా 230మెగావాట్ల జలవిద్యుదుత్పత్తి కూడా జరుగు తుంది. ఈ రిజర్వాయరు నిర్మాణానికి రూ.35,760 కోట్ల వ్యయమవు తుందని అంచనా. మూడు ఎత్తిపోతలతో మూడో దశ ఉంటుంది.

మూడో దశలో బొల్లాపల్లినుంచి రోజుకు రెండు టీఎంసీలను బనకచర్ల హెడ్‌రెగ్యులేటర్‌కు తరలించేందుకు 3 ఎత్తిపోతల పథకాలను నిర్మించాల్సి ఉంటుంది. ఆ రిజర్వాయరు నుంచి సిద్ధాపురం చెరువుకు నీటిని తీసుకెళ్లి.. అక్కడి నుంచి 11 కిలోమీటర్ల టన్నెల్ మార్గంగుండా బనకచర్ల హెడ్‌రెగ్యులేటర్ లోకి తరలించాలి. సిద్ధాపురం నుంచి నీటిని తోడిన తర్వాత.. కాలువ ద్వారా 200 మెగావాట్ల జల విద్యుత్‌ను ఉత్పత్తి చేసే వీలుంది. అలాగే నల్లమల సాగర్ నుంచి వెలిగొండ ప్రాజెక్టుకు కూడా 0.5 టీఎంసీని తరలించాలి. మూడో దశ పూర్తి చేసేందుకు రూ.32,350 కోట్ల ఖర్చవుతుందని అంచనా. మొత్తంగా మూడు దశల్లో ప్రాజెక్టు నిర్మాణానికి రూ.81,900 కోట్లు వ్యయమవుతాయి. తెలంగాణ విశ్రాంత ఇంజనీర్లు ప్రతిపాదన కేవలం 25వేల కోట్లతోనే పూర్తవుతోంది అంతే కాదు ఉభయ రాష్ట్రాలలోని కోట్లాది మందికి తాగునీరు మూడు కోట్లఎకరాల సాగుభూమికి స్థిరీకరణ ఏర్పడే అవకాశం కూడా ఉంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈదిశగాఆలోచిస్తే తెలుగు రాష్ట్రాలమధ్య స్నేహబంధం పెరుగుతోంది. అలాకాదని మొండిగా ముందుకు పోతే పెన్నాబేసిన్‌కు 200 టిఎంసిలు ఎపి తరలిస్తున్నదని కృష్ణానదిలో తెలంగాణ అదనంగా 200 టిఎంసిలు నీటిని డిమాండ్ చేస్తుందని తెలంగాణ విశాంత ఇంజనీర్లు అప్పుడే గొంతు విప్పారు. ఒకవేళ తెలంగాణ విశ్రాంత ఇంజనీర్ల ప్రతిపాదన ఒప్పుకొంటే ఈ ప్రాజెక్టు నిర్మాణబాధ్యత కేంద్రప్రభుత్వం తీసుకొంటుంది. ఇరురాష్ట్రాలకు ఆర్థికభారం ఉండదు అంతేకాదు పాలమూరు రంగారెడ్డి, డిండి,కల్వకుర్తి, నెట్టెంపాడు ఎస్ఎల్‌బిసి,ఉదయసముద్రం ప్రాజెక్టులకు నికరనీటి జలాలు ఉపయోగించుకొనే అవకాశం గోదావరి జలాల ఎత్తిపోతలతో వస్తుంది.

## వారం - వర్జ్యం

తేది : 20-06-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణ పక్షం
నవమి ఉ.9.47
రేవతి రా.9.42
వర్జ్యం సా.4.06-5.35
దు.8.13-9.04, 2) మ.12.36-1.28
శుభసమయం : ఉ.5.15-6.00
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** పెండింగ్‌లో పడిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**వృషభం:** సంతానం సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు. ఇంటాబయిటా ప్రోత్సాహం.

**మిథునం:** బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. వివాహయత్నాలు ఫలిస్తాయి.

**కర్కాటకం :** వృత్తి - వ్యాపారాలలో లాభాలు పొందుతారు. తండ్రిద్వారా ఆస్తి లాభాలు పొందుతారు.

**సింహం :** కాంట్రాక్టులు లాభిస్తాయి. ఆరోగ్యం విషయంలో జాగ్రత్త అవసరం. వివాదాలకు దూరంగా వుండండి.

**కన్య :** దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకొంటారు. రుణ ఒత్తిడులనుండి బయటపడతారు.

**తుల :** అందరిలోను ప్రత్యేక గుర్తింపు పొందుతారు. నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలుచేస్తారు.

**వృశ్చికం:** సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**ధనుస్సు:** జీవిత భాగస్వామి సలహాతో నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. వాహన సౌఖ్యం.

**మకరం:** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాలవారికి ఊహించని సన్మానాలు, సత్కారాలు పొందుతారు.

**కుంభం :** శత్రువులు సైతం మిత్రులుగా మారి సాయం అందిస్తారు. అనుకున్న లక్ష్యాలు సాధిస్తారు.

**మీనం :** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అరాచకాలు సృష్టిస్తే తాటతీస్తాం
## అభివృద్ధికి అడ్డు తగిలితే అసలు సహించం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అరాచకాలు.అల్లర్లు సృష్టించాలనుకుంటే తాట తీస్తామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.తమ ప్రభుత్వం ఎవ్వరిపైన కక్షసాధించదన్నారు.గత ప్రభుత్వంలో తప్పులు చేసిన పరిధిలో శిక్షలకు గురికాక తప్పదన్నారు.చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందన్నారు.ఏ వ్యవస్థను తాము దుర్వినియోగం చేయమని స్పష్టం చేసారు.విశాఖలో యోగా కార్యక్రమంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసిన తరువాత గురువారం సచివాలయంలో సిఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. మాజీ సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సత్తెనపల్లి పర్యటన సందర్భంగా అల్లర్లు చోటు చేసుకున్నాయి. ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. రాష్ట్రంలో అభివృద్ధికి అడుగడుగున అరాచకం సృష్టించాలనే ఓ దుర్మార్గపు ఆలోచన దోరణి కొనసాగుతుందన్నారు. జగన్‌కు సత్తెనపల్లి పర్యటన నిమిత్తం 3 కార్లు, 100 మంది జనానికి మాత్రమే పోలీసులు అనుమతిఇచ్చారు. అంతకంటే ఎక్కువమంది ఎలావెళ్లారు.మేం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాకు అనుమతులు ఇచ్చారా? విశాఖకు, తిరుపతికి నేను వచ్చినప్పుడు మీరు ఎలా వ్యవహరించారు.అయినా సహించామన్నారు. మీరు ఎంత చేస్తున్నారు. 2029లో ఎన్నికలు ఉంటాయి.. ఇప్పుడు నీ వెంట వచ్చిన జనాన్ని చూసి మేము ఎందుకు భయపడతాం. ప్రజలు అడిగితే మేము సమాధానం చెబుతాం. కానీ మా నేతలను వైకాంగ్రెస్ శ్రేణులు నిలదీస్తే తాటతీస్తాను .. ఇందులో సందేహం లేదు. నీ వాహనాలు ఢీ కొట్టి ఒకరు చనిపోతే ఎందుకు పరామర్శించవు. బెట్టింగ్ ప్రాణానికి ఉన్న విలువ నీ వాహనం ఢీకొట్టి చనిపోయిన వారి ప్రాణానికి లేదా. నన్ను, వైజాగ్, తిరుపతిలో ఆపితే నేను దౌర్జన్యం చేశానా. శాంతి భద్రతలు ప్రభుత్వానికి చాలా ముఖ్యం. ఓ వైపు యోగా జరుగుతుంటే.. మరోవైపు వైకాంగ్రెస్ పార్టీ శ్రేణులు రఫ్ఫా రఫ్ఫా అంటున్నారని మండిపడ్డారు. చంపండి.. నరకండి.. అని ఎవరైనా అంటారా అని ప్రశ్నించారు. గంజాయి, బెట్టింగ్ బ్యాచ్‌లు, రౌడీలకు విగ్రహాలు పెడతారా అని సీఎం చంద్రబాబు నిలదీశారు. ఎపిలో ఎప్పుడైనా ఇలాంటి పోకడలు చూశారా అని ప్రశ్నించారు. తప్పుడు పనులతో అతలాకుతలం చేస్తామంటే సరికాదు. ఏడాది క్రితం చనిపోయిన వ్యక్తికి ఇప్పుడు పరామర్శా. వైసీపీ హయాంలోనే నాగమల్లేశ్వరరావు చనిపోయాడు. వైసీపీ నేతల వాహనం ఢీకొని చనిపోతే పట్టించుకోరా అని సీఎం చంద్రబాబు ప్రశ్నల వర్షం కురిపించారు. కొందరికి క్రైమ్ కూడా అలవాటు అయిపోయింది. అంతా యోగా చేస్తే పబ్లిక్ అటెన్షన్ డైవర్ట్ చేయాలని ఇలాంటివి చేస్తున్నారు. ఒకప్పుడు చెడ్డ లక్షణాలు ఉన్న వ్యక్తిని రాజకీయాల్లో దూరం పెట్టేవారు. ఇప్పుడు వారినే వెనకేసుకుని తిరుగుతున్నారు. మేము ఎప్పుడైనా పోలీసులు వద్దంటే నిబంధనలకు విరుద్ధంగా వెళ్లామా. గంజాయి, బెట్టింగ్ బ్యాచ్, అత్యాచారాలు చేసే వారికి విగ్రహాలు పెడుతున్నారు. ఎపిలో గంజాయి చాలా వరకు కంట్రోల్ చేశాం. గత జగన్ ప్రభుత్వ హయాంలో ఎన్నో అరాచకాలు జరిగాయి. తాను చేసిందే చట్టం అంటే ఎలా కుదురుతుంది. మీరు మారాలి.. లేకుంటే ప్రజలు మార్చాలి. ప్రశాంతంగా ఉండే కుప్పంలో అలజడి సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు.అటువంటి వారిని ఉపేక్షిస్తే చరిత్ర క్షమించదన్నారు.

# బనకచర్లను అడ్డుకోండి

>> విషయంలో గోదావరి జల వివాదాల ట్రైబ్యునల్1980 (జీడబ్ల్యూడీటీ), ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం2014లకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని కేంద్ర మంత్రికి వారు తెలియజేశారు. ఢిల్లీలోని శ్రమశక్తి భవన్‌లో జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఆ శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ, ఇతర ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం సమావేశమయ్యారు. బనకచర్ల ప్రాజెక్టు అనుమతుల విషయంలో కేంద్ర ఆర్థిక శాఖ, పర్యావరణ శాఖ వ్యవహరిస్తున్న తీరుతో తెలంగాణ ప్రజలు, రైతుల్లో ఆందోళనలు నెలకొన్నాయని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. గోదావరి వరద జలాల ఆధారంగా బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదిస్తున్నామని ఎపి చెబుతోందని, జిడబ్ల్యూడీటీ 1980లో వరద జలాలు, మిగులు జలాల ప్రస్తావనే లేదన్నారు.2014 ఎపి పునర్విభజన చట్టం ప్రకారం ఏ రాష్ట్రంలోనైనా నూతన ప్రాజెక్ట్ నిర్మించాలనుకుంటే ముందు ఆ నదీ యాజమాన్య బోర్డు,కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), జల్‌శక్తి మంత్రి అధ్యక్షతన రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉండే ఎపెక్స్‌కౌన్సిల్‌లో చర్చించి అనుమతి పొందా లని, బనకచర్ల విషయంలో ఏపీ వీటన్నింటిని ఉల్లంఘిస్తోందని కేంద్ర మంత్రికి తెలియజేశారు.బనకచర్ల విషయంలో ఏ నిబంధనలు పాటించని ఆంధ్రప్రదేశ్ వరద జలాల ఆధారంగా ప్రాజెక్ట్ చేపడుతున్నా మని చెబుతుండడం తీవ్ర అభ్యంతరకరమని జల్‌శక్తి మంత్రితో సిఎం పేర్కొన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం, జల్‌శక్తి మంత్రిత్వ శాఖ తక్షణమే జోక్యం చేసుకొని బనకచర్ల ప్రాజెక్ట్ ముందుకెళ్ల కుండా చూడాలని కేంద్ర మంత్రి సిఆర్ పాటిల్‌కు విజ్ఞప్తి చేశారు.సీడబ్ల్యూసీ పరిధిలోని సాంకేతిక సలహా మండలి నుంచి అనుమతులు పొందకుండానే వరద జలాల పేరుతో పోలవరం కింద పురుషోత్త పట్నం, వెంకటనగరం, పట్టిసీమ, చింతలపూడి ఎత్తిపోతల పథకాలను ఎపి చేపట్టిందని కేంద్ర మంత్రి సిఆర్ పాటిల్‌కు తెలియజేశారు.

# యుద్ధాన్ని నేను ఆపలేదు..

>> ట్రంప్ మాట్లాడుతూ చాలా తెలివైనిద్దరు వ్యక్తులు యుద్ధాన్ని కొనసాగించకూడదని నిర్ణయించారు. లేదంటే ఆపరిస్థితులు అణుయుద్ధానికి దారితీసేవే. ఆ రెండూ అణుశక్తికలిగిన దేశాలు. అందుకే ఉద్రిక్తతలను పరిష్కరించుకున్నాయన్నారు. అంతేకాకుండా భారత్ ఫాకిస్థాన్‌తో అమెరికా వాణిజ్య ఒప్పందాలపై తాము పనిచేస్తున్నట్లు తెలిపారు. భారత్ పాకిస్థాన్‌మధ్య గతనెలలో జరిగిన కాల్పుల విరమణ ఒప్పందంలో అమెరికా ప్రమేయం ఏమీ లేదని మోడీ తేల్చిచెప్పిన సంగతి తెలిసిందే. ఇది రెండుదేశాల సైన్యం చర్చలుజరిపి తీసుకున్న నిర్ణయమని మధ్యవరినత ఎవరూ లేరన్నారు. ఇదే విషయాన్ని తాను స్వయంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌కు ఫోన్‌లో చెప్పానని మోడీ అన్నారు. తమ వ్యవహారాల్లో ఇతరుల జోక్యాన్ని భారత్ ఎన్నటికీ అంగీకరించదని ఆయన స్పష్టంచేసారు. ఈ చర్చల తర్వాతకూడా ట్రంప్ మళ్లీ పాతపాటే పాడారు. మంచిది నేను యుద్ధాన్ని ఆపా. పాకిస్థాన్‌పై నాకు ప్రేమ ఉంది. మోడీ అత్యద్భుత వ్యక్తి అని భావిస్తున్నానని అన్నారు. ఆ తర్వాత 24 గంటలు గడవకముందే అమెరికా అధ్యక్షుడు యుద్ధాన్ని తాను ఆపలేదని ఇద్దరు మేధావులైన ప్రముఖులే పరిష్కరించుకున్నారన్నారు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ : fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
20-6-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 139 పేజీలు: 12 వెల: 6.50

జస్టిస్ వర్మ ఇంట్లో కరెన్సీ కట్టలు నిజమే: కమిటీ
అమెరికా స్టూడెంట్ వీసా జారీ ప్రక్రియ షురూ
11లో

# సముద్రంలో కలిసే నీటిపై జగడమా?

- తెలంగాణవాదం వింతగా ఉంది..
- రెండు రాష్ట్రాలు ఆ నీటిని వాడుకోవచ్చు
- వివాదం సృష్టించడం ప్రజలను మభ్యపెట్టడానికే
- 'బనకచర్ల'ప్రాజెక్టుపై సిఎం చంద్రబాబు



**విజయవాడ, జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** సముద్రంలో కలిసే నీళ్ల వాడకంపై వివాదం ఎందుకు తెలంగాణా లేవనేత్తుందో అర్ధంగాని అంశమని ఏపీ చంద్రబాబు వ్యాఖ్యానించారు. గురువారం మీడియాతో ఇష్టాగోష్టిలో బనకచర్లపై అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణా లేవనెత్తిన అభ్యంతరంపై ముఖ్యమంత్రి సముద్రంలోకలిసే జలాలను రెండు రాష్ట్రాలూ కలిసి వాడుకుందామని అన్నారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ "గోదావరిలో నీళ్లను ఇరురాష్ట్రాలు వాడుతున్నాయి. పోలవరం తప్ప మిగతావి అనుమతి రాని ప్రాజెక్టులే. విభజన చట్టంలో భాగంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం జరుగుతోంది. గోదావరి ప్రవాహంలో చిట్టచివరి రాష్ట్రంగా వచ్చిన నీటిని మరో బేసిన్ కు తరలిస్తున్నాం. గతంలో కృష్ణా బ్యారేజ్ పై ఇరు రాష్ట్రాల సిబ్బంది గొడవ పడ్డారు. గవర్నర్‌వద్ద కూర్చొని గతంలో సమస్య పరిష్కరించు కున్నాం. కృష్ణాలో తక్కువ ఉన్న నీటిపై గొడవ పడితే లాభంలేదు. ప్రాజెక్టుల వారీగాచేసిన కేటాయింపులను అలాగే కొనసాగిద్దాం. కొత్త ట్రిబ్యునల్ వచ్చాక కేటాయింపుల మేరకు ముందుకెళ్లాలి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నేనే చాలా ప్రాజెక్టులు మొదలుపెట్టాను. దేవాదుల, కల్వకుర్తి ప్రాజెక్టులు నేనే మొదలు పెట్టాను. ఎల్లంపల్లి ప్రాజెక్టుపై వివాదం వస్తే అసెంబ్లీలో పోరాడాం. కాళేశ్వరం గురించి ఎప్పుడూ నేను అభ్యంతరం చెప్పలేదు. రెండు తెలుగు రాష్ట్రాలు కలిసి వాడుకునే నీటిపై ఎందుకు వివాదాలు పెట్టుకోవాలి. సముద్రంలో కలిసే నీటి వాడకంపై చట్టబద్ధత కావాలంటే కేంద్రంతో చర్చిద్దాం. సముద్రంలో కలిసే నీటివాడకంపై సమస్య సృష్టించడం ఎంత వరకు సమంజసం? రెండు రాష్ట్రాల జల వివాదాల వల్ల ఎలాంటి లాభం లేదు. వివాదం సృష్టిస్తే ప్రజలను మభ్యపెట్టడమే అవుతుంది. ఈ అంశంపై పోరాటాలు అక్కర్లేదు. ప్రాజెక్టులు కట్టి నీళ్లు తీసుకోండి ఎవరు వద్దన్నారని ముఖ్యమంత్రి అన్నారు.

## బనకచర్లను అడ్డుకోండి

### కేంద్రాన్ని కోరిన తెలంగాణ సిఎం రేవంత్, మంత్రి ఉత్తమ్



ఆ ప్రాజెక్టు తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధం

జిడబ్ల్యుడిటి, పునర్విభజన చట్టాన్ని ఉల్లంఘిస్తున్న ఎపి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్19:** తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా ఎపి ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు ప్రీ ఫీజుబిలిటీ రిపోర్ట్‌ను తిరస్కరించాలని జల్‌శక్తి మంత్రి సిఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. బనకచర్ల ప్రాజెక్టు >>2



గురువారం న్యూఢిల్లీలో బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తో భేటీ అయిన మంత్రి లోకేష్

## బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తో మంత్రి లోకేష్ భేటీ

### రాష్ట్ర విద్యాశాఖ, టిబిఐ నడుమ ఒప్పందంపై సమీక్ష

### విద్యలో ఎఐ టూల్స్ వినియోగంపై చర్చలు

**విజయవాడ, జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** బిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ తో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా న్యూఢిల్లీలోని తాజ్ ప్యాలెస్‌లో టోనీ బ్లెయిర్‌ను మంత్రి లోకేష్ కలుసుకుని పలు అంశాలపై చర్చించారు ప్రభుత్వ కార్యకలాపాలు, విద్యలో ఎఐ టూల్స్ వినియోగంపై నైపుణ్య శిక్షణ అంశాలు గ్లోబల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గుడ్ గవర్నెన్స్ స్థాపనకు సహకారంపై ఒప్పందం కుదుర్చుకున్నారు. ఉన్నత విద్యలో సంస్కరణలు, సాంకేతిక మద్దతుపై సమీన్యూఢిల్లీ: బ్రిటన్ మాజీ ప్రధాని, టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్(టిబిఐ) వ్యవస్థాపకుడు టోనీ బ్లెయిర్‌తో రాష్ట్ర విద్య,ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖలమంత్రి లోకేష్ సమావేశంలో చర్చించారు. గత >>2

## 23న కూటమి ప్రభుత్వ విజయోత్సవ సభ

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎన్డీయే పాలన ఏడాది పూర్తి చేసుకుంది. ఈ నెల 23న కూటమి ప్రభుత్వం మొదటి వార్షికోత్సవ సభ జరుపుకోనుంది. ఎపి సచివాలయం వెనక ప్రాంతంలో సాయంత్రం ఐదు గంటలకు సభ ప్రారంభం కానుంది. 'సుపరిపాలన తొలి అడుగు' పేరుతో దీనిని నిర్వహించనున్నారు. ఈ సంవత్సర కాలంలో ప్రభుత్వం ఏం సాధించింది? రాబోయే నాలు గేళ్లలో ఎలాంటి లక్ష్యాలను సాధించాలనుకుంటోంది? ఏ విజన్‌తో అడుగులు ముందుకు వేయనుందన్న అంశాలు ప్రజలకు వివరించేలా ఈ కార్యక్రమం రూపొందించారు. సుపరి పాలన, సమ్మిళితవృద్ధికి పునరంకితం అయ్యేలా ఈ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 12న కూటమి మొదటి వార్షికోత్సవ సభ జరగాల్సి ఉంది. కానీ ఆ రోజు అహ్మదాబాద్ విమాన ప్రమాదంతో అది కాస్తా వాయిదా పడింది. ఈ క్రమంలో ఈ నెల 23న దీనిని నిర్వహించనున్నారు.

## చెవిరెడ్డి, వెంకటేష్ జులై 1దాకా రిమాండ్

### రెండు రోజులు కస్టడీ కోరిన సిట్

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో వైకాంగ్రెస్‌పార్టీ నేత,మాజీ ఎంఎల్ఎ చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఆయన సన్నిహితుడు వెంకటేష్‌నాయుడులకు విజయవాడలోని ఎసిబి ప్రత్యేక కోర్టు రిమాండ్ విధించింది. వచ్చే నెల ఒకటవ తేదీ వరకు ఇద్దరికీ రిమాండ్ విధిస్తూ న్యాయాధికారి భాస్కరరావు...బుధవారం రాత్రి ఆదేశాలు జారీ చేశారు. వీరిని విజయవాడ లోని జిల్లా జైలుకు తరలించారు. చెవిరెడ్డిని బెంగుళూరు అరెస్ట్ చేసారు. ప్రభుత్వాసుపత్రిలో వైద్యపరీక్షల అనంతరం నిందితులను సాయంత్రం ఎసిబి కోర్టు న్యాయాధికారి ఎదుట సిట్ అధికారులు ప్రవేశపెట్టారు. ఇరువర్గాల వాదనల అనంతరం న్యాయాధికారి ఈమేరకు ఆదేశాలిచ్చారు. తనకు వెన్నునొప్పి ఉందని, ప్రత్యేక వసతులు కల్పించాలని న్యాయాధికారిని చెవిరెడ్డి భాస్కరరెడ్డి కోరారు. దీనిని పరిగణనలోకి తీసుకుని.. మంచం,దిండు,దుప్పటి,దోమతెరకు అనుమతించారు. వైద్యపరీక్షల అనంతరం నిందితులను న్యాయాధికారి ఎదుట హాజరుపర్చేందుకు కోర్టు కాంప్లెక్స్‌కు పోలీసులు తీసుకొచ్చినపుడు చెవిరెడ్డి వారిపై మండిపడ్డారు. బస్సు దిగి, కోర్టులోకి వెళ్లే తనపై తప్పుడు >>2

## జెత్వానీ కేసు: పిఎస్సార్‌కు ఊరట

**విజయవాడ,జూన్ 19,ప్రభాతవార్త ప్రతినిధి:** సినీనటి కాదంబరి జెత్వానీ కేసులో ఐపిఎస్ అధికారి పిఎస్సార్ ఆంజనేయులుకు హైకోర్టులో ఊరట లభించింది. ఆమె ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఇబ్రహీంపట్నం పోలీసులు నమోదు చేసిన కేసులో పిఎస్సార్‌పై తదుపరి చర్యలన్నింటినీ నిలుపుదల చేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. ఇదేకేసులో ఇతర నిందితులు, ఐపిఎస్ అధికారులు కాంతిరాణా టాటా, విశాల్‌గున్నీ తదితరులు చేసిన వ్యాజ్యాలతో పిఎస్సార్ వ్యాజ్యాన్ని జత చేయాలని రిజిస్ట్రీని ఆదేశించింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్ బుధవారం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులిచ్చారు. వైకాపా >>2

## పోలవరం నుంచి శ్రీశైలం 'రివర్స్ పంపింగ్' శ్రేయస్కరం

### రెండు తెలుగు రాష్ట్రాలకు లాభదాయకం





### రూ. 25 వేల కోట్లతో సాగర్ నుంచి శ్రీశైలానికి గోదావరి జలాలు

### భూసేకరణ వంటి ప్రతిబంధకాలు లేని ప్రాజెక్టు

### తెలంగాణ విశ్రాంత ఇంజనీర్ల కొత్త ప్రతిపాదన

**హైదరాబాద్,జూన్ 19,ప్రభాతవార్త:** జాతీయ నదుల అనుసంధానం లోనూ కీలక భూమిక వహించే పోలవరంబనకచర్ల అనుసంధాన పథకానికి రాయలసీమకు మాత్రమే గేట్‌వేగా పరిమితం చేయకుండా ఉభయ తెలుగురాష్ట్రాలకు వరప్రదాయినిగా ఉపయోగించుకొనే అవకాశం ఉంది. తెలంగాణ ఆంధ్రప్రదేశ్‌ల మధ్య చిచ్చు రాజేసిన పోలవరం బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణంకు రూ.81,900 కోట్ల వ్యయమవుతుందన్నది ప్రాథమిక అంచకట్టారు. పోలవరం నుంచి శ్రీశైలంకు రివర్స్ నీటిని తరలిస్తే ఉభయ రాష్ట్రాల మధ్య శాశ్వతంగా నీటి యుద్ధాలకు ముగింపు పలకడమే కాకుండా పసిడి పంటలతో తులతూగే అవకాశం ఉంది. పోలవరం నుంచి శ్రీశైలంకు గోదావరి నీటిని రివర్స్‌పంపింగ్ ద్వారా ఎత్తిపోయడం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు మేలుజరుగుతుందని తెలంగాణ విశ్రాంత ఇంజనీర్ల సంఘం అధ్యక్షులు శ్యాంప్రసాద్‌రెడ్డి, కార్యదర్శులు వెంకటేశం అభిప్రాయపడుతున్నారు. పోలవరం నుంచి గోదవరి వరదజలాలు రోజుకు 3నుంచి 4 టిఎంసిలు పులిచింతల, నాగార్జున సాగర్ టేయిల్‌పాండ్,ఎస్ఎస్‌పి జలాశయాలను ఉపయోగించుకొని శ్రీశైలం వరకు రివర్స్‌పంపింగ్ ద్వారా తరలించి ఉభయ తెలుగురాష్ట్రాల నీటి అవసరాలను తీర్చుకోవచ్చని వారు తెలిపారు.

బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం కర్నాటక రాష్ట్రం లాల్‌బహద్దూర్ డ్యామ్ 5మీటర్ల ఎఫ్ఆర్ఎల్ ఎత్తును పెంచుకోవడాని 125 టిఎంసిలు అదనంగా నిల్వచేసుకోవడానికి అవకాశం ఇచ్చిందని తెలంగాణ విశ్రాంత ఇంజనీర్లు గుర్తుచేశారు. శ్రీశైలంకు తగ్గే కృష్ణానది వరద జలాలను ప్రత్యామ్నయంగా గోదావరి జలాలు సప్లమెంటరీ ఫీడింగ్గా ఉపయోగించుకోవడానికి వీలవుతోందని వారు పేర్కొన్నారు. శ్రీశైలం, నాగార్జున సాగర్‌లో లోటు ఏర్పడేజలాలు గోదావరి జలాలతో పూడ్చుకొనే అవకాశం ఉందని వారు వివరించారు. పోల >>2



## భారత్-పాక్ యుద్ధాన్ని నేను ఆపలేదు.. వారిద్దరే పరిష్కరించారు

### మాటమార్చిన ట్రంప్

**వాషింగ్టన్,జూన్ 19:** భారత్ పాక్ యుద్ధాన్ని ఆపింది తాను కాదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ఎట్టకేలకు నిజం అంగీకరించారు. భారత్ ఫాక్‌కు చెందిన ఇద్దరు మేధావులైన నేతలు ఇరుదేశాలమధ్య ఉద్రిక్తతలను పరిష్కరించారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌అన్నారు. ఈ ఒప్పందంలో అమెరికా ప్రమేయం ఏమీ లేదని అన్నారు. ఈ యుద్ధం విరమింపచేయడంలో తన జోక్యం ఏమీ లేదని భారత్‌పాక్ దేశాలే ఉద్రిక్తతలు పరిష్కరించుకున్నాయని అన్నారు. పాకిస్థాన్ ఆర్మీచీఫ్ ఆసిమ్ మునీర్‌కు ట్రంప్ విందు ఇచ్చిన అనంతరం ఓవర్ ఆఫీసులో వీరిద్దరూ మీడియా ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా >>2



ఇరాన్ క్షిపణి దాడితో ధ్వంసమైన ఇజ్రాయెల్‌లోని సొరోకా హాస్పిటల్ భవనం

## ఇక భీకర సమరమే!

### ఇరాన్ యురేనియం నిల్వలే ఇజ్రాయెల్ టార్గెట్

### ఖమేనీ అంతమే తమ లక్ష్యమన్న నెతన్యాహు

### ఇజ్రాయెల్ హెచ్చరికలకు ట్రంప్ వత్తాసు

### దూసుకువస్తున్న క్షిపణులతో రణరంగంలా మారిన పశ్చిమాసియా


**టెహ్రాన్,జూన్ 19:** ఇరాన్ ఇజ్రాయల్‌లమధ్య దాడులు తీవ్రం అయ్యాయి. యుద్ధం తీవ్రతరం చేసినట్లుగా ఇపుడున్న సైనిక ఘర్షణలు చెపుతున్నాయి. ఇరాన్‌లోని అణుస్థావరాలు, అణు శాస్త్రవేత్తలే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులుచేస్తే ఇరాన్ కూడా తామేమీ తక్కువ కాదంటూ ఇజ్రాయెల్‌కు చెందిన గూఢచర్య సంస్థ మొస్సాద్ కేంద్రకార్యాలయంపై దాడులుచేసామని ప్రకటించింది. అంతేకాకుండా కొత్తతరహా క్షిపణి,డ్రోన్లతో ఏకకాలంలో దాడులు ప్రారంభించామని హైఫా, టెల్ అవీవ్‌లేలక్ష్యంగా దాడులుచేసినట్లు ప్రకటించుకుంటున్నది. తీవ్రం అవుతున్న ఈ యుద్ధభేరిని విరమింపచేసేందుకు అటు రష్యా, ఇటు అమెరికా రెండూ కూడా తహతహలాడుతున్నాయి. తాను మధ్యవర్తిత్వం వహించేందుకు సిద్ధమేనని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌ప్రకటించడాన్ని అమెరికా అధ్యక్షుడు వ్యంగ్యంగా విమర్శించారు. ముందు మీరు ఉక్రెయిన్ యుద్ధవిరమణ చేయండి ఆతర్వాత ఇరాన్ ఇజ్రాయెల్‌కు రావచ్చు అని వ్యంగ్యాస్త్రాలు సంధించడంతో చూస్తే శాంతి చర్చలు జరిగే సూచనలు ఎక్కడా కనిపించడంలేదు.

ఇరాన్ అధ్యక్షుడు అయొతుల్లా ఖమేనీ ఇక జీవించి ఉండేందుకు అర్హుడు కాదని, ఖమైనీ అంతమే ఇజ్రాయెల్ అక్ష్యంటూ నేరుగా ఇజ్రాయెల్ ఉప విదేశాంగమంత్రి ప్రకటించడాన్ని చూస్తుంటే ఇజ్రాయెల్ అమెరికా పరోక్ష సాయంతో ఈ దాడులు మరింత తీవ్రంచేస్తుందనేది తెలుస్తోంది. ఇప్పటి వరకూ వందలాదిగా సంభవిస్తున్న మరణాలు ఇక వేలు లక్షల్లోకి మారనున్నాయని ఈదేశాల పాలకులు వైఖరులు స్పష్టంచేస్తున్నాయి. ఇజ్రాయెల్ సైన్యంకూడా ఇరాన్ ఒక క్షిపణిని ప్రయోగించి అనేక వార్‌హెడ్‌లు జోడించిందని, బాలిస్టిక్ క్షిపణులకంటే తీవ్రత ఎక్కువ ఉంటుందని కూడా ప్రకటించింది. ఇజ్రాయెల్ ఐడిఎఫ్ >>2

## యోగా వర్సిటీకి కృషి

### రేపు విశాఖలో ఘనంగా యోగా దినోత్సవం

### రెండు గిన్నిస్ బుక్ రికార్డులకోసం యత్నం: సిఎం చంద్రబాబు



గురువారం యోగాపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** యోగా మన జీవితంలో భాగం కావాలని సిఎం చంద్రబాబు అన్నారు. అమరావతిలో డిమ్డ్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తామన్నారు. ఇందుకు ప్రత్యేకంగా ఆస్పత్రి అవసరం లేదన్నారు. మంతెన సత్యనారాయణరాజు ఏర్పాటు చేసిన యోగాస్పత్రిని అనుసంధానం చేస్తూ విశ్వవిద్యాలయం ఏర్పాటుచేసే, సూక్ష్మకాల కోర్సులు అమలులోకి తేవాలని ఉందన్నారు. తనకు యోగా డీమ్డ్ యూనివర్సిటీపై ఆలోచన బలీయంగా ఉంది. 9వ తరగతిలో సిలబస్‌గా యోగాపై ప్రతిపాదన ఉంది అని సిఎం చంద్రబాబు అన్నారు. యోగాంధ్రపై ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. విశాఖలో ప్రధాని పాల్గొనే యోగా దినోత్సవానికి సంబంధించి ఆయన పవర్‌పాయింట్ ప్రజంటేషన్ చేసారు. "యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవాలి. రాష్ట్రమంతా ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ శిక్షణ నిర్వహణ ఉండాలి. 9వ తరగతి నుంచి విద్యార్థులు యోగా చేయాలి. భవిష్యత్తులో ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ శిక్షణ, కోర్సులు కోర్సులు నిర్వహించనున్నాము" అన్నారు. గత నెల 21 నుంచి ఈ నెల 21 వరకు కార్యక్రమాలు చేస్తున్నాము. యోగాలో 2 కోట్ల మంది రిజిస్ట్రేషన్ జరగాలనేది లక్ష్యం. లక్ష్యానికి మించి 2.39 కోట్ల మంది రిజిస్టర్ చేసుకున్నారు. ఎల్లుండి రాష్ట్రంలో 1.30 లక్షల ప్రాంతాల్లో యోగా నిర్వహణ ఉంటుంది. దేశమంతా దాదాపు 7 లక్షల ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు చేస్తారు. ప్రపంచమంతా 8 లక్షల ప్రాంతాల్లో యోగా డేలో పాల్గొంటారు అని సిఎం చంద్రబాబు వివరించారు. విశాఖలో 3.5 లక్షల మంది మొబిలైజ్ చేసేలా ఏర్పాట్లు చేశాము. రామకృష్ణాపురం >>2

## రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడం జగన్ లక్ష్యం

### ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్



గురువారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి కేశవ్

**సచివాలయం,జూన్ 19,ప్రభాతవార్త :** రాష్ట్రంలో రౌడీలంతా నా వెనుక నడవండి...మీకు నేను నాయకత్వం వహిస్తానని జగన్ అన్నట్లుందితప్ప జగన్ పరామర్శ కాదని రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. గురువారం సచివాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి అడ్డుకోవడం ఆయన లక్ష్యంగా ఆయన తీరు ఉందన్నారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో ఐదేళ్ళు ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారు. జగన్‌కు అధికారం పోయినా ప్రజలను అధికారులను భయపెట్టడాన్ని ఆపలేదు. రాష్ట్రంలోని రౌడీలు బ్లేడ్‌బ్యాచ్,బెట్టింగ్ బ్యాచ్‌లను జగన్ సమీకరణ చేస్తున్నారు. తన తాత రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేసిన జగన్ డైరెక్ట్‌గా ప్లెక్సీలు పెట్టుకుంటున్నారు. రప్పా రప్పా నరుకుతామనిప్లెక్సీలు పెట్టి చెబుతున్నారు. ఇది సినిమాకాదు.. ప్రజాస్వామ్యం...ఇలా చేయడాన్ని తప్పుపట్టకపోగా జగన్ సమర్థించడం దారుణం. ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా ఓటమి నుంచి కూడా జగన్ పాఠాలు నేర్చుకోలేదు. రాష్ట్రంలో రౌడీలందర్ని సమీకరించి >>2

వార్త

అందరిలోనూ శక్తిసామర్థ్యాలు ఎంతో కొంత ఉంటాయి. వాటిని వినియోగించుకోవడంలోనే అసలు సమస్య ఉంటుంది.

-రామకృష్ణ పరమహంస

# మాటలతో ధరలు తగ్గవు!

అదుపు లేకుండా పెరిగిన, పెరుగుతున్న ధరలకు ఉక్కుపాదం మోపుతాం, నల్లబజారు వ్యాపారులపై ఎస్మాచట్టాన్ని ప్రయోగిస్తామంటూ పాలకులు చేస్తున్న హెచ్చరికలు, ప్రకటనలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. ధరలు పెరగడాన్ని నియంత్రిస్తామని చెప్పడం, అక్రమంగా నిల్వలు చేసేవారిపై పటిష్టమైన చర్యలు తీసుకొని జైళ్లకు పంపుతామని బెదరించడం ఒక రివాజుగా మారిపోయింది. అయితే ఈ విషయంలో ఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడం లేదు. రకరకాల చట్టాలు తెచ్చారు. బ్లాక్‌మార్కెటరీలను జైళ్లకు పంపారు. ప్రభుత్వమన్నా, అందులో పనిచేసే అధికారులన్నా అక్రమార్కులు గడగడలాడిన సందర్భాలు కూడా ఉన్నాయి. కానీ రానురాను పరిస్థితులు మారిపోతున్నాయి. దళారుల ఆధిపత్యమే కొనసాగే దురదృష్టపు రోజులు దాపురించాయి. అందుకే పాలకుల అరుపులు తప్ప చర్యలు నామమాత్రంగా మిగిలిపోతున్నాయి. హెచ్చరికలు తప్ప ఆచరణ లేకుండాపోతున్నది. గతంలో ఉన్న భయభక్తులు నేడు కన్పించడం లేదు. రాజకీయ ఒత్తిడిలతోనో లేక చట్టాల్లో ఉన్న లోపాలతోనో ఇవేమీకాకపోతే లంచాలు ఇచ్చి అయినా కేసుల నుంచి బయటపడవచ్చుననే ధీమా కొందరు దళారులలో రానురాను పెరిగిపోతున్నది. జరుగుతున్న పరిస్థితులు కూడా ఈ అనుమానాలకుబలం చేకూరుస్తున్నాయి. ఇందుకు ప్రధాన కారణం రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తున్న కొందరు పెద్దలు, అక్రమ వ్యాపారులతో మమేకం కావడం, కొన్ని ప్రాంతాల్లో రాజకీయ నాయకులే వారి బంధుమిత్రుల పేరుతో వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఇదేమీ కొత్తకాకపోయినా ఈ సంప్రదాయం రానురాను పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తున్నది. రాజకీయమే వ్యాపకంగా జీవనం సాగించేవారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది. డబ్బు సంపాదనే ధ్యేయంగా మారుతున్నది. ఎన్నికలు కూడా అలానే రూపాంతరం చెందుతున్నాయి. ఇందులో ప్రజల బాధ్యత కూడా కొంత వరకు ఉందని చెప్పక తప్పదు. పెట్టుబడి, సంపాదన, తిరిగి పెట్టుబడిగా రాజకీయం ఒక విషవలయంగా మారింది. దీంతో కొందరు బడా వ్యాపారులతో మరికొందరు రాజకీయ నాయకులకు అవినాభావ సంబంధాలు ఏర్పడుతున్నాయి. కావడి ఎన్ని వంకలు తిరిగినా చివరికి ఇంటికి చేరాలన్నట్టే ఈ భారమంతా ప్రజలు భరించక తప్పడం లేదు. దీంతో ఎన్ని కేకలు పెట్టినా, మరెన్ని హెచ్చరికలు చేసినా, ఉద్యమించినా తమను ఏమీ చేయలేవనే ధీమా ఈ అక్రమ వ్యాపారుల్లో పెరిగిపోయింది. కృత్రిమ కొరత సృష్టించడం, ఇష్టానుసారంగా పెంచడం పరిపాటి అయిపోయింది. ద్రవ్యోల్బణంతోపాటు మార్కెట్ మాయాజాలం కొత్తగా వచ్చిన జిఎస్టీ విధానం అన్నీ కలిపి సామాన్యుడు అందుకోలేనంతగా ధరలు పెరిగిపోతున్నాయి. రైతుల వద్ద ఉత్పత్తులు ఉన్నప్పుడు ధరలు పెరగడం అటుంచి తగ్గించే ప్రయత్నం చేస్తారు. రైతులందరూ తమ సరుకులను అమ్ముకున్న తర్వాత ధరలను పెంచే కార్యక్రమం ఆరంభమవుతుంది. కొరతను ఎంతగా సృష్టించగలిగితే అంతగా ధరలు పెంచుకోగలుగుతున్నారు. బియ్యం, నూనెలతోపాటు, ఉప్పు, పప్పు, ఒకటేమిటి ప్రజలకు అవసరమయ్యే నిత్యావసర వస్తువులన్నీ పెరిగిపోయాయి. వాస్తవానికి తెలుగు రాష్ట్రాల్లో కానీ, దేశవ్యాప్తంగా కూడా గత మూడేళ్లుగా వరి పంట విస్తారంగా పండుతున్నది. దిగుబడులు ఇబ్బడిముబ్బడిగా వస్తున్నాయి. అయినాబియ్యం ధర ఆకాశాన్ని అంటుతుంది. రైతులు అమ్ముకునేటప్పుడు అన్ని కలిపినా క్వింటాలుకు మూడు నుంచి నాలుగువేల రూపాయల లోపనే ఉంటున్నాయి. కానీ మార్కెట్లోకి వచ్చే సరికి క్వింటాలుకు ఆరువేల రూపాయలకు దాటిపోతున్నది. ఇవేకాదు అన్ని వస్తువుల పరిస్థితి అలానే ఉంది. ఈ రోజు ఉన్న ధర రేపు ఉండడంలేదు. కూరగాయాల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. సాగువిస్తీర్ణం తగ్గుతున్న మాట వాస్తవం కావొచ్చు. కానీ పెరుగుతున్న ధరలకు పొంతన లేకుండాపోతున్నది. తెలుగు రాష్ట్రాల్లో కూరగాయాల ధరలను అదుపు చేసేందుకు కొన్ని ప్రయత్నాలు చేస్తున్నా ఫలితాలు కన్పించడం లేదు. మొత్తం మీదఇటు కూరగాయాలు, అటు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఇందువల్ల ఉన్న డబ్బును ఎలా ఖర్చుపెట్టాలో తెలియని నల్లధనస్వాములకు ఇబ్బంది ఉండకపోవచ్చు కానీ రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేదలు, మధ్యతరగతి వర్గాలు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. గతంలో కూడా ఈ నిత్యావసర వస్తువుల ధరలను అందుబాటులో ఉంచేందుకు అప్పటి పాలకులు గట్టి ప్రయత్నమే చేశారు. భారతదేశానికి సంబంధించి 1851లో తీవ్ర క్షామం ఏర్పడి సరుకులు లభించక, లభించినా కొనే ఆర్థిక స్తోమత లేకపోవడంతో అనేకమంది ఆకలితో అసువులు బాయడంతో ఆనాటి బ్రిటిష్‌ప్రభుత్వం కమిటీని వేసింది. ఆహార కొరతలకు మూలకారణమైన కరవులు ఎందుకు వస్తున్నాయి? వాటిని ఎలా నివారించాలి? ఆహార ధాన్యాలను సరసమైన ధరల్లో ప్రజలకు ఎలా ఉంచాలో తదితర అంశాలపై ఆ కమిటీ అధ్యయనం చేసి కొన్ని సూచనలు చేసింది. 1943లో ఏర్పడిన తీవ్ర క్షామంతో భారత్‌లో ఎన్నో లక్షల మంది అసువులు బాయగా ఒక్క బెంగాల్‌లోనే ముప్పైలక్షల మంది చనిపోయారు. అప్పటి నుండి పేదలను ఆదుకునేందుకు సరసమైన ధరలకు సరుకులు అందించే కార్యక్రమం కొనసాగుతూనేఉన్నది. ఆ వ్యవస్థలు కూడా నిర్వీర్యమయ్యానేవిమర్శలకు పెరుగుతున్న ధరలు అద్దంపడుతున్నాయి. ఏదిఏమైనా పెరిగిన,పెరుగుతున్న ధరలను నియంత్రించేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నించాల్సిన అవసరం ఉంది.

సంపదకి అహంకారం తోడైతే, అన్ని దుర్గుణాలూ వరుసగా ఉత్పన్నమవుతాయి. వాటి ఫలితం మనిషి నాశనమే.



గోల్డ్‌స్మిత్

హింసకు హేతువు అహంకారం, అహంకారమే స్వపరభేదాలను సృష్టిస్తుంది. ఈ విభేదాలు హింసకు దారితీస్తాయి.



శ్రీ రమణ మహర్షి

# ప్రజావాక్కు



### ఆన్‌లైన్ మోసాలను అరికట్టలేమా?

ఆధునిక డిజిటల్ యుగంలో ఆన్‌లైన్ లాటరీ సైబర్ మోసాలు ప్రస్తుత సమాజానికి పెను సవాలుగా మారాయి. ఇంటర్నెట్ విస్తృతి పెరిగిన కొద్దీ ఈ మోసగాళ్లు కొత్త రూపాలుసంతరించుకుంటూ, ప్రజలసొమ్మును దోచుకుంటున్నారు. మనుషుల మానసిక అత్యాశను అడ్డంపెట్టుకొని అమాయకులను నిండా ముంచుతున్న సైబర్ నేరగాళ్ల వారి మోసపూరిత పన్నాగాలతో ప్రజల జీవితాలను ఛిద్రం చేస్తున్నారు. ఈ మధ్యనే తెలంగాణా రాష్ట్రంలో 54ఏళ్ల ప్రభుత్వ ఉద్యోగిని కేరళ లాటరీ పేరుతో ఏకంగా 7.55లక్షల రూపాయలు పోగొట్టుకోవడం అనే సంఘటన ఆన్‌లైన్ లాటరీ మోసాల తీవ్రతను స్పష్టం చేస్తుంది. ముందుగా సైబర్‌నేరాల గురించి అంతఅవగాహన పెంచుకొని అప్రమత్తంగా ఉండటం ప్రతీ ఒక్కరి భాధ్యత.

- దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### మోటివేషన్ తరగతులను నిర్వహించాలి

తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ గురుకులాలలో అదే గురుకులంలో పనిచేయుచున్న ఇద్దరు సీనియర్ లెక్చరర్స్‌ను నియమించి విద్యార్థులకు విజ్ఞానానికి సంబంధించిన, వ్యక్తిత్వ వికాసం, పోటీ పరీక్షలు, నోటిఫికేషన్ టైంటేబుల్, విద్యా అర్హతలు పోటీ పరీక్షలకు సిద్ధం చేయడం, అవగాహన చైతన్య కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. కనుక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ గురుకులాలలో పనిచేయుచున్న ఇద్దరు సీనియర్‌లెక్చరర్‌లను విద్యార్థుల విద్య అభివృద్ధికి గాను, ఆర్థిక, సామాజిక, రాజకీయఅంశాలపై అవగాహన కలిగి ఉండడానికి గాను తరగతులను ఏర్పాటు చేయాలి.

- రాపాక రవీందర్, జనగాం

### చమురు నిల్వలపై ఆధిపత్యం

పశ్చిమాసియా మంటలు వచ్చేకాలంలోకూడా ఆరే సూచనలు కనిపించడం లేవు. ఒకవైపు అస్తిత్వ కాంక్ష, ఒకవైపు బలమైనశక్తిగా నిలవాలని ఇరాన్ కోరుకుంటుండగా మరోవైపు ఆధిపత్యం చేజారిపోతుంది అని అమెరికా లాంటి దేశాలు భయపడుతున్నాయి. వాటికి కావలసింది ఇరాన్ బలపడడం కాదు ఆదేశంలో ఉన్న ఖనిజ, చమురు నిల్వలపైన ఆధిపత్యం అని గమనించాలి.

- భారత అవినాష్, జనగామ

### అక్రమ మైనింగ్‌ను నిషేధించాలి

తూర్పుకనుమలు ఉత్తరాంధ్ర ప్రజలకు జీవనాధారంగా నిలుస్తున్న ప్రకృతి వరమని చెప్పవచ్చు. ఈ కనుమలు వేలాది సంవత్సరాలుగావాతావరణ సమతుల్యతను కాపాడుతూ, వర్షపు నీటిని నిల్వచేస్తూ, స్థానిక జనజీవనానికి ఆధారంగా నిలిచాయి. అయితే ప్రస్తుతం తూర్పు కనుమలు తీవ్రమైన ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయి. అక్రమమైనింగ్, రహదారి విస్తరణ పేరుతో జరిగే అట్టడుగు మార్పులు ప్రకృతివైపరీత్యాలకు దారితీస్తున్నాయి. అడవులను నరకడం వల్ల ఈ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయి. వర్షాల ప్రమాణం తగ్గింది. తూర్పు కనుమలలో పుట్టే అనేక వాగులు, వంకలు కాలువలు ఇప్పుడు ఎండిపోతున్న పరిస్థితి ఏర్పడుతోంది. ఇవి ఉత్తరాంధ్రకు ముఖ్య నీటి మూలాలుగా పనిచేస్తూ సాగునీటి అవసరాలను నింపుతున్నాయి. వీటి ముసుగులో జరిగే అడవి నరుకులు, నిబంధనలకూ విరుద్ధంగా జరుగుతున్న అభివృద్ధి పనులు భవిష్యత్‌లో తీవ్ర ప్రభావాలు చూపే అవకాశం ఉంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పేదల గురించి ఆలోచించండి

వయసులో ఉన్నవారు ఆరోగ్యంగా ఉన్నవారు పనిచేయగల స్థితిలో ఉన్నవారికి డబ్బులివ్వడం తప్పవుతుంది. కానీ వృద్ధులు, రోగాలతో బాధపడుతున్న వారు ఏ పనిచేయలేని నిస్సహాయస్థితిలో ఉన్నవారికి డబ్బులివ్వటం తప్పెలా అవుతుంది. కార్పొరేట్ శక్తులకు సాయం చేయడం ఎమ్‌పిల జీతాలు పెంచటమేకాదు పాలకులు పేదల గురించి ఆలోచించాలి. దేశంలోని అర్హులైన పేదలందరికి పెన్షన్ సౌకర్యం కల్పించాలి.

-కె.రామారావు, హైదరాబాద్

### ఉపాధ్యాయులకు ప్రభుత్వం న్యాయం చేయాలి

వరుసగా రెండుసార్లు రేషనలైజేషన్‌కి గురి అయినటువంటి ఉపాధ్యాయులకు ప్రీవియస్ 8సంవత్సరాల స్టేషన్ పాయింట్లు కేటాయించాలి. రేషనలైజేషన్ గురైన వారందరికి పాత స్టేషన్ పాయింట్లు తోపాటు అదనంగా 5పాయింట్లు ఇవ్వాలి. వరుసగా రెండుసార్లు రేషనలైజేషన్‌కి గురి అయినటువంటి ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఈ బదలీల్లో ప్రస్తుత స్టేషన్ పాయింట్లు తోపాటు అదనంగా ఏడు పాయింట్లు ఇస్తున్నది. గతంలో ఒకసారి రేషనలైజేషన్ గురయ్యారు. 2025లో ఇంకోసారి గురవుతున్నారు. తప్పనిసరిపరిస్థితిలో రేషనలైజేష న్‌గురై, బదలీఅవుతున్న ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతున్నది.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# రైతు సమస్యలకు పరిష్కారం లభిస్తుందా?

***గత ప్రభుత్వం రైతుల వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించి ఉచిత విద్యుత్‌కు మంగళంపాడి రైతుల నుంచి కరెంట్ చార్జీలు వసూలు చేసే కుట్ర చేస్తున్నదని, తాము అధికారంలోకి వస్తేమీటర్లు తొలగిస్తామని చెప్పిన కూటమి, అధికారంలోకి వచ్చిన తర్వాత మీటర్ల తొలగింపు గురించి మాట్లాడటం లేదు. అందుకు కారణం మీటర్ల బిగింపు నిర్ణయం కేంద్ర ప్రభుత్వానిది కావటం. ఏపీలోని ఉత్తరాంధ్రలో ప్రతిమండలంలో పారిశ్రామిక హబ్లపేరుతో చంద్రబాబు ప్రభుత్వం వందలాది ఎకరాలు సేకరిస్తున్నది. ఇంకా రకరకాల పేర్లతో భూసేకరణ జరుగుతున్నది. అమరావతి రాజధాని కోసంగతంలో సేకరించిన 34వేల ఎకరాలుకాక కొత్తగా మరో 44వేలఎకరాల రైతుల భూములసేకరణకు సిద్ధమైయింది. రాష్ట్రప్రభుత్వాలేవీ రైతాంగ సమస్యలు పరిష్కరించే విధానాలు అమలు జరపలేదు. కూటమి ప్రభుత్వం పరిష్కరిస్తుందా? ఈవాస్తవాన్ని రైతాంగం గ్రహించి తాము ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంకోసం ఉద్యమించాలి.***

బొల్లిముంతసాంబశివరావు

ఆంధ్రప్రదేశ్లో ఖరీఫ్ సీజన్ మొదలైంది. సేద్యానికి కావాల్సిన సాగునీరు, నాణ్యమైన విత్తనాలు, పంట రుణాలు, గిట్టుబాటు ధరలు, మార్కెట్ సౌకర్యాలు, ప్రకృతి సృష్టించే పంట నష్టాలు వంటి సమస్యలు ప్రతిసంవత్సరం రైతాంగం ఎదుర్కొంటూ ఉన్నారు. ఈ సమస్యల పరిష్కారం వెడల ఏ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవటమేకాకుండా, రైతాంగ వ్యతిరేక విధానాలు అమల ుజరుపుతూవచ్చాయి. ప్రభుత్వాలు మారినా విధానాలు మారలేదు. తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అధికారంలోకి వచ్చి జూన్ నాటికి ఏడాది అవుతుంది. ఈ కాలమంతా కూటమి ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక విధానాలనే అమలు జరిపింది. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా మారుస్తానని, సంపదలు సృష్టించి పేదరికం తొలగిస్తానని చెప్పిన చంద్రబాబు, సంపద సృష్టి పక్కన పెట్టి పేదరిక నిర్మూలనకు పీ4 పథకాన్ని ముందుకు తెచ్చారు. రైతాంగానికి ప్రధానంగా కావాల్సింది సాగు నీరు. ప్రస్తుత ఏ ఆయకట్టు చివరి భూమివరకు నీరందించే పరిస్థితి లేక రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారు. 100నుంచి 200 కోట్ల ఖర్చుతో పూర్తయ్యే పథకాలున్నాయి. వెలుగొండ, హంద్రీ నీవా, వంశధార, నాగావళి, గుంటూరు ఛానల్ పొడిగింపు ఇంకా చిన్న, మధ్యతరహా నీటి పథకాలను పూర్తి చేయలేదు. హంద్రీనీవా, గాలేరు నగరి వంటి ప్రాజెక్టుల ప్రధాన కాల్వల్లో నీరు ప్రవహిస్తున్నా, పిల్ల కాలువల నిర్మాణం లేక రైతుల పొలాలకు నీరు చేరటం లేదు. అతి తక్కువ ఖర్చుతో వీటిని పూర్తి చేయకుండా 81వేలకోట్లతో గోదావరి బనకచర్ల పథకాన్ని కూటమి ప్రభుత్వం ఎందుకు ప్రతిపాదించింది. 2014 నుంచి2019 వరకు పరిపాలించిన చంద్రబాబు ప్రభుత్వం తక్కువ ఖర్చుతో పూర్తి ప్రాజెక్టులు చేపట్టలేదు. కారణం పంట కాల్వలు తవ్వరాదు అన్నదే ప్రపంచ షరతు. ఆ భూముల్లో ఆరుతడి పంటలు, ఉద్యానవన పంటలు పండిస్తూ, నీటిని విదేశీకంపెనీలకు మళ్లించాలన్నదే ప్రపంచబ్యాంకు ఉద్దేశం. దీనికి అనుగుణంగానే ఆనాటి టిడిపి ప్రభుత్వం 2015ఫిబ్రవరిలో జీవో22 తెచ్చింది. ఈజీవో ద్వారా ప్రపంచబ్యాంకు షరతులను చంద్రబాబు ప్రభుత్వం అమలు జరుపుతున్నతీరును అర్థం చేసుకోవచ్చు. రాష్ట్రంలో వెయ్యి దాకా లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలుఉన్నాయి. వీటినిప్రభుత్వాలు పట్టించుకోకపోవటం వల్లచాలా పథకాలు మూతపడి ఉన్నాయి. 2021వరదల్లో అన్నమయ్య ప్రాజెక్టు ఆన తెగిపోయింది. దాన్ని ఇప్పటికీ తిరిగి నిర్మించలేదు. ఈ ప్రాజెక్ట్ 1981 ప్రారంభమై 2001 పూర్తి అయ్యింది. దీని కరకట్టను మట్టితో నిర్మించారు. కరకట్టను మట్టితో ఏర్పాటు చేయటం ఆనాటి ప్రభుత్వ తప్పిదం. 30 సంవత్సరాల క్రితం శ్రీశైలం ప్రాజెక్టుకు పడిన భారీ గుంతను ఇప్పటికీ పూడ్చలేదు. అప్పటి నుంచి సర్వేలు చేయటం, నివేదికలు ఇవ్వటం తప్ప పూడ్చివేత పనులు చేపట్టలేదు. 2005లో ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రకటించిన జలయజ్ఞంలో వేళ్లమీద లెక్కపెట్ట గల పథకాలు మాత్రమే పూర్తి అయ్యాయి. అందుకు కేటాయించిన నిధుల్లో కాంట్రాక్టర్ల, రాజకీయనాయకుల వద్దకే చేరాయి. పోలవరం ప్రాజెక్టు ప్రారంభించి 20 సంవత్సరాలు గడిచినా ఇంకా పూర్తికాలేదు. ప్రాజెక్టు కింద వేలాది ఎకరాలు కోల్పోయిన ఆదివాసులకు, గిరిజనేతరులకు ఈనాటికి నష్టపరిహారం అందలేదు. రైతులుగా బతికిన వారు కూలీలుగా వలసలు పోతున్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి టిడిపి, వైసీపీ నాయకత్వం లొంగిపోయింది. నేడు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించటానికి అంగీకరించింది. ఫలితంగా అదనపు



సాగునీరు సాధ్యం కాదు. ప్రాజెక్టు వెడల అదనపు ప్రయోజనం ఉండదు. ప్రజల ముఖ్యంగా గిరిజనుల జీవితాలు మాత్రం నాశనమయ్యాయి. సేద్యానికి అవసరమైన విత్తనాల, ఎరువుల, పురుగుమందుల, డీజిల్‌ధరలు పెరగటంతో రైతాంగానికి సేద్యపుఖర్చు నిరంతరం పెరుగుతూ ఉండటంతో, పెట్టుబడి సమకూర్చుకోవటం రైతులకు సమస్యగామారింది. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులకు పంటపెట్టుబడి కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారు. సంస్థాగత రుణాలు 40 శాతం రైతులకు మించి అందటంలేదు. పావలావడ్డీకే పంట రుణాల పథకం చాలాకొద్దిమంది రైతులకే పరిమితం ఉంది. పంట రుణాలు అందించే చర్యలు తెలుసుకోకుండా గత వైసీపీ ప్రభుత్వ పంట ఖర్చుల కోసం ముందస్తు పెట్టుబడిపేరుతో కేంద్రప్రభుత్వం ఇచ్చే దాన్ని కలుపుకుని ప్రతి సంవత్సరం 13,500రూపాయలను మూడువిడతలగా రైతులకు ఇవ్వటం జరిగింది. 2024 ఎన్నికల్లో ప్రచారంలో కూటమి పార్టీలు ప్రతిసంవత్సరం 20 వేలు ఇస్తామని ప్రకటించాయి. అధికారంలోకి వచ్చి సంవత్సరం అయినా రైతు భరోసా పథకం కింద రాష్ట్రప్రభుత్వం ఒక్క రూపాయి రైతుకు ఇవ్వలేదు. అంటే 2024-25 సంవత్సరం రైతు భరోసా పథకం డబ్బులు ఇకరైతులకు అందవు. ఈవిధంగా పథకాన్ని మాటలకే పరిమితం చేస్తున్నది. పంటల బీమా పథకానికి ఇన్సూరెన్స్ కంపెనీలకు చెల్లించాల్సిన వాటాను కూటమి ప్రభుత్వం చెల్లించకపోవటం వలన రైతాంగం పంట నష్టపరిహారం పొందలేని పరిస్థితి ఏర్పడింది. కౌలు రైతులు దశాబ్దాలకాలంగా తీవ్రమైనసమస్యలు ఎదుర్కొంటున్నారు. కౌలు భారాలను భరిస్తూ అధికపెట్టుబడితో పంటలు పండించినా న్యాయమైన మద్దతు ధరలు లభించక నష్టపోతున్నారు. వడ్డీ వ్యాపారుల దోపిడీకి గురౌతున్నారు. కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ, పంటనష్ట పరిహారాలు, పంటల భీమా పరిహారం, సంస్థాగత రుణాలు అందటం లేదు. తాము అధికారంలోకి వస్తే పంటముందస్తు పెట్టుబడి కౌలు రైతులకు కూడా అందిస్తామని కూటమి పార్టీలు ప్రకటించాయి. నేడు చంద్రబాబుప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కౌలురైతులకు వర్తించదని ప్రకటించి, కౌలు రైతులను వంచించింది. ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయం అందక అప్పుల్లో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతుల్లో కౌలు రైతులసంఖ్య గణనీయంగాఉంది. తాము అధికారంలోకి వస్తే పంటలకు గిట్టుబాటుధర కల్పించి ప్రభుత్వ సంస్థలే కొనుగోలు చేస్తామని, అందుకు ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తామని కూటమిపార్టీలు చెప్పాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత ధరల స్థిరీకరణ నిధికి 300 కోట్లు మాత్రమే కూటమి ప్రభుత్వం కేటాయించింది. కోట్లే తక్కువ అనుకుంటే, అంతకన్నా చాలాతక్కువ కూటమి ప్రభుత్వం కేటాయించింది. ఈనిధితో ధరలస్థిరీకరణ ఎలా సాధ్యం. రైతులనుంచి ధాన్యం కొనుగోళ్లు చేసిన 48 గంటల్లో వారిబ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేయటం జరుగుతుందని చెప్పినా ఆచరణలో అమలు జరగలేదు. చాలామంది రైతుల ఖాతాల్లోకి ఇప్పటికీ డబ్బులు రాలేదు. రైతులనుంచి ధాన్యం కొనుగోళ్లు కూడా మొదట కొంతమేర జరిగి నేడు అసలు కొనుగోళ్లే ఆగిపోయాయి. ప్రభుత్వ సంస్థలు, మిల్లు యజమానులు కుమ్మక్కుతో అనేక వంకలు పెట్టి మద్దతు ధర తగ్గించటంలేదా అదనంగా ధాన్యం తీసుకుంటున్నారు. అలాంటి వారిపై ఎలాంటి చర్యలుతీసుకోలేదు. జగన్ నాయకత్వంలోని వైసిపి ప్రభుత్వం రైతుల వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించి ఉచిత విద్యుత్‌కు మంగళంపాడి రైతుల నుంచి కరెంట్ చార్జీలు వసూలు చేసే కుట్ర చేస్తున్నదని, తాము అధికారంలోకి వస్తేమీటర్లు తొలగిస్తామని చెప్పిన కూటమి, అధికారంలోకి వచ్చిన తర్వాత మీటర్ల తొలగింపు గురించి మాట్లాడటంలేదు. అందుకు కారణం మీటర్ల బిగింపు నిర్ణయం మోడీప్రభుత్వానిది కావటం. ఏపీలోని ఉత్తరాంధ్రలో ప్రతిమండలంలో పారిశ్రామిక హబ్లపేరుతో చంద్రబాబు ప్రభుత్వం వందలాది ఎకరాలు సేకరిస్తున్నది. ఇంకా రకరకాల పేర్లతో భూసేకరణ జరుగుతున్నది. అమరావతి రాజధాని కోసంగతంలో సేకరించిన 34వేలఎకరాలుకాక కొత్తగా మరో 44వేలఎకరాల రైతుల భూముల సేకరణకు సిద్ధమైయింది. రాష్ట్రప్రభుత్వాలేవీ రైతాంగ సమస్యలు పరిష్కరించే విధానాలు అమలు జరపలేదు. కూటమి ప్రభుత్వం పరిష్కరిస్తుందా? ఈవాస్తవాన్ని రైతాంగం గ్రహించి తాము ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంకోసం ఉద్యమించాలి. ●

# శరణార్థులకూ మానవ హక్కులు కల్పించాలి


డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

యుద్ధాలు, సంక్షోభాలు, హింసలు, పీడించడం, వాతావరణ ప్రతికూల మార్పులు, జాతి వివక్షలు, మత విద్వేషాలు, జాతీయత, కొన్ని సామాజిక లేదా రాజకీయ సంఘాల్లో సభ్యత్వాల కారణంగా ప్రాణ భయంతో మరో దేశానికి వెళ్లి శరణుకోరి ప్రాణాలు కాపాడుకునే ప్రత్యేక వ్యక్తులులేదా సమూహాలను శరణార్థులుగా నిర్వచిస్తాం. నేరుగా మరో దేశంలో శరణార్థులుగా చేరేవారు, ఆశ్రమం పొందే వారు, అంతర్గతంగా స్థానభ్రంశం పొందినవారు, ఏ దేశానికిచెందని వారు, అనేకఏళ్ల తర్వాత తిరిగి తమ దేశానికి చేరి వారందరూ శరణార్థుల జాబితాలో వస్తారు. శరణార్థులు, వారి పిల్లలు పడుతున్న అమానవీయ వేదనలను గుర్తించి ఐరాస తీసుకున్న నిర్ణయం ప్రకారం ప్రతియేటా 20 జూన్ రోజున ప్రపంచ శరణార్థి దినం (వరల్డ్ రెఫ్యూజీ డే)"ను 2001 నుంచి పాటించడం జరుగుతోంది. మరో దేశం నుంచి ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వచ్చిన శరణార్థులు కూడా సాధారణ మానవులే అని, వారికి కూడా కనీస మానవ హక్కులు వర్తిస్తాయని, వారిలో ధైర్యాన్ని నింపడం, వారి పిల్లలకు విద్య వసతులు విస్తరించాలని, ఆకలి చావుల కోరల్లో చిక్కకుండా చూసుకోవాలని ప్రపంచ దేశాలకు అవగాహన పరచడానికి ఈ వేదికలు ఉపయోగపడుతున్నాయి. 2025 ప్రపంచ శరణార్థి దినం ఇతివృత్తంగా "శరణార్థులకు సంఘీభావం ఉందాం" అనేఅంశాన్ని నిర్ణయించారు. 2025 శరణార్థి వారం ఇతివృత్తంగా సూపర్ పవర్‌గా పౌర సమాజం" అనే అంశాన్ని తీసుకున్నారు. శరణార్థులను కూడా సాధారణ పౌరులుగా చూడాలని, శత్రువులుగా భావించవద్దని ఐరాస సూచిస్తున్నది. శరణార్థుల పట్ల సహానుభూతి చూపడం, కనీస మానవ హక్కులను కల్పించడం, వారికి సంఘీభావంగా ప్రచారాలు నిర్వహించడం, వారిజీవిత కథలను వినడం, వారి అనుభవాలను అర్థం చేసుకోవడం, వారిపట్ల రాజకీయ ఏకీకరణ జరగడం, వారి అభ్యున్నతికి నిధులు కేటాయించడం, వారి మనోభావాలను అర్థం చేసుకోవడం లాంటివి నిత్యం కొనసాగాలి. భారత్‌లోకి శ్రీలంక, మయన్మార్, అఫ్ఘానిస్థాన్, టిబెట్, బంగ్లాదేశ్ లాంటి ఇరుగు పొరుగు దేశాల నుంచి వేలమంది శరణార్థులు భారత భూభాగంలోకి శరణార్థులుగా చేరడం కొనసాగుతున్నది. శ్రీలంకన్ తమిళులు, రోహింగ్యాలు, టిబెటన్లు, చక్మాహజోంగ్‌లు, జూయిష్ వర్గాలు అధిక సంఖ్యలో భారత్‌కు రావడం, శరణార్థులుగా జీవితాలను కొనసాగించుకోవడం జరుగుతూ కొన్నిసార్లు మన దేశంలో శాంతి భద్రతల సమస్యలకు కూడా కారణం అవుతున్నారని కూడా భావించడం జరుగుతోంది. 2022 వివరాల ప్రకారం భారత్‌లో 46,000 మంది, అందులో 22,509 మంది రోహింగ్యాలు కూడా శరణార్థులుగా నమోదు అయినట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. భారత్‌లో చేరిన శరణార్థులు అధిక శాతం పట్టణ ప్రాంతాల్లో స్థిరపడి అసంఘటిత పనుల్లో నిమగ్నం అవుతున్నారు. శరణార్థి కుటుంబాలకు చెందిన పిల్లలు 7శాతం మాత్రమే విద్య కొనసాగిస్తున్నారని, 87శాతం శరణార్థులుఅల్పాదాయ, మధ్యాదాయ దేశాల్లోనే జీవిస్తున్నారని తెలుసుకోవాలి. ప్రపంచ శరణార్థి దినం వేదికగా నిజమైన శరణార్థులను గుర్తించి వారికి కనీస వసతులను కల్పించడం, దురుద్దేశంతో భారత్‌లోకి చేరిన శరణార్థులను ఏరిపారేయడం నిరంతరం జరగాలి. నిస్సహాయ స్థితుల్లో శరణార్థులుగా చేరిన వారి కుటుంబాలకు కనీస అవసరాలు తీర్చడం, సానుభూతితో వారికి గొడుగు పట్టడం, వారి పిల్లలకు చదువుకునే అవకాశాలు కల్పించడం, మానవీయ కోణంలో అక్కున చేర్చుకోవడం, వారికి వైద్య ఆరోగ్య వసతులు కల్పించడం, వారిని మానవులుగా గౌరవించడం, సమానత్వ భావనలను ఆచరించడం, కనీస సహకారాలను అందించడం కొనసాగాలి. ఊహించని సందర్భాల్లో పరాయి దేశంలోకి చేరిన శరణార్థులకు మానవ హక్కుల గొడుగు పడదాం, వారి శ్రేయస్సుకు పాటుపడదాం. ●

# విద్యా విధానంలో సమూల మార్పులు అవసరం

ఎస్. సీతారామయ్య

విద్య సామాజిక, సాంస్కృతిక పరిణామానికి ప్రధాన వాహిక. ప్రతి తల్లీతండ్రి తమ బిడ్డలు విద్యావంతులు కావాలనీ, తమకంటే ఇంకా మెరుగ్గా బతకాలని ఆశిస్తారు. విద్య జీవన వ్యవస్థలను పరిపుష్టం చేస్తుంది. విద్య భారత దేశ, రాష్ట్రాల ఆర్థిక జీవనాన్ని మెరుగుపరుస్తుంది. ప్రపంచ దేశాల్లో విద్యావంతులు అందరూ ఆయా దేశాల అభివృద్ధికి, జీవన వ్యవస్థల పునరుజ్జీవనానికి కృషిచేశారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చే క్రమంలోను, వచ్చాక విద్యాభ్యాసానికి సంబంధించి ఒక సంస్కరణగా, ఒక విప్లవంగా విద్యా విప్లవం నడిచింది. దేశవ్యాప్తంగా విద్యా వ్యాపారం పెరిగింది. విద్యా విధానం జ్ఞానసంబంధమైనది. విద్యలో వ్యాపార ధోరణి వుండకూడదు, కొఠారి కమీషన్ విద్యా సంస్కరణల్లో ఓ ప్రధాన భూమిక పోషించిన విషయం అందరికీ విదితమే, విద్యయే దేశాన్ని శక్తిమంతంగా తీర్చిదిద్దడానికి సాంఘిక, జాతీయ సమైక్యతను పరిగణనలోనికి తీసుకొని అందరికీ నాణ్యమైన విద్యకోసం సరైన బోధనా వాతావరణాన్ని అందించడం అనేది ప్రధాన లక్ష్యంగా పక్కాణించారు. నాణ్యమైన విద్యఅందించడం ద్వారా జీవితాలను తద్వారా సమాజాన్ని ప్రభావితం చేయడమేకాక సమాజంలో నెలకొని ఉన్న అసమానత సామజిక వైషమ్యాలను తొలగించడానికి ఉపకరిస్తుందని వివరించారు. దీనికితోడు విద్య జీవిత సాఫల్యతకుఆదాయం, ఆరోగ్యం ఎన్నో అత్యున్నత అవకాశాలు అందుకోవడానికి చదువు ఒక ప్రధాన భూమిక. యునెస్కో ప్రకారం విద్య మానవహక్కు అని, జీవితకాలం ప్రతిఒక్కరు విద్యా హక్కును వినియోగించుకొనే అవకాశం ఉంటుందని నిర్వచించింది. నూతన విద్యా విధానం 2020 కూడా ఇదే ఒరవడిలో భావితరాలను మంచిప్రయోజకులుగా తీర్చి శాస్త్రీయ విద్య అవశ్యం దిద్దడానికి కొన్ని కీలక సిద్ధాంతాలను పొందుపరిచింది. ఏదైనా విషయం గురించి తార్కికంగా, హేతుబద్ధంగా ఆలోచించడం, నైతిక విలువలను దృష్టిలో ఉంచుకొని సృజనాత్మకతకు యోచించడం వంటి ప్రాధాన్యతా అంశాలను నూతన విద్యావిధానంలో పొందుపరచడం జరిగింది. తద్వారా ప్రయోజనకర పౌరులను తీర్చిదిద్దడానికి సమానమైన, సమ్మిళిత భరిత వాతావరణాన్ని ఏర్పరచి రాజ్యాంగ విలువల పరిరక్షణకూడా ప్రధాన లక్ష్యంగా భావించారు. ఈ లక్ష్యాలు నెరవేరాలంటే దేశంలో నాణ్యమైన విద్యను మరింత బలోపేతం చేయడం తప్పనిసరి. దీనికి కొన్ని ముఖ్యమైన సంస్కరణలు అనివార్యం. పాఠశాల కరికులం, ఉపాధ్యాయ వృత్తి విద్యా నైపుణ్యాల సరళి, తరగతుల నిర్వహణలో శాస్త్రీయ దృక్పథం, ఏదైనా విషయం గురించి తార్కికంగా, హేతుబద్ధంగా, సృజనాత్మకతతో యోచించడం వంటి ప్రాధాన్యత అంశాలపై దృష్టి సారించాలి. యువతకు ఉద్యోగ ఉపాధి రంగాలలో భరోసా, కృత్రిమ మేధస్సు దిశగా దేశం పరుగులు పెడుతున్న తరుణంలో మన విద్యా నైపుణ్యాలను త్వరితగతిన మెరుగుపరచడానికి



మౌలిక వసతులు, యువతకు నూతన నైపుణ్యాల వైపు అవగాహన, కళాశాల విద్యను కొత్త కోర్సులతో మెరుగుపరచడం, ఉన్నత విద్యా స్థాయి మొదలుకొని ఉపాధి ఉద్యోగ మార్కెట్ల డిమాండ్ సంబంధిత సమాచారాన్ని అందుబాటులో ఉంచాలి. కెరీర్ కౌన్సిలింగ్ సౌకర్యాలతో ప్రభుత్వాలు, విద్యాలయాలు గుర్తెరగాలి. లేకపోతే చదువుకు ఉద్యోగ ఉపాధి రంగాలకు అవసరమైన పనితనానికి ఎంతమాత్రం పొంతన ఉండక మనవాభివృద్ధికే పెద్ద విఘాతం ఏర్పడుతుంది. ఇండియా టుడే వారి నివేదిక ప్రకారం 93శాతం 14-21వయసు కల్గిన మంది విద్యార్థులు అందుబాటులో వున్న సుమారు 250 కెరీర్ ఉద్యోగ అవకాశాల ఆప్షన్లలో వారికి కేవలం 7రకాల ఉద్యోగ రంగ సమాచారం మాత్రమే కలిగి ఉన్నట్లు, సుమారు 50 శాతం మందివిద్యార్థులు తప్పు కెరీర్ ఎంపికను చేసుకుంటున్నట్లు వెల్లడైంది. ఈ ఎంపిక పట్ల వారికి అవగాహన లేకపోవడం వారి వైపుణ్యాలకు ఉద్యోగ అర్హతకు ఎంతమాత్రం సొంతన లేకపోవడం, దీనివల్ల ఎక్కువ శాతం మంది సరైన ఉద్యోగాలను పొందలేక, పొందినా సంతృప్తి చెందక, ఉద్యోగబాధ్యతను నిర్వహించలేక నిరాశలో వున్నారని తెలుస్తోంది. అంతేకాక, అవగాహనారాహిత్యం వల్ల ఇంజినీరింగ్, కంప్యూటర్ వివిధ టెక్నికల్ కోర్సులలో బాలికల చేరిక శాతం చాలా తక్కువని తెలుస్తోంది. నిజానికి 30-40శాతం మంది బాలికలు మాత్రమే టెక్నికల్ కోర్సులలో చేరుతున్నారని ఆల్ ఇండియా స్టడీ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ 2021 నివేదిక వెల్లడించింది. ఈ పరిస్థితిలో చదువు, నైపుణ్యాలు ప్రాథమిక స్థాయి నుంచి బహుళ ప్రయోజనాల ప్రాతిపదికన ఉండాలి. పటిష్టమైన కరికులం, డిమాండ్ కలిగిన వృత్తిపరమైనవిద్యా కోర్సుల రూపకల్పన, విద్యార్థులకు ఉత్సుకత సంతరింప చేసే నైపుణ్యాలతో కూడిన అనుభవాత్మక విద్య నుంచి సంభాషణా చాతుర్యం, సహకారం ప్రతిపాదికతో జట్టు కార్యక్రమాలు వంటి అంశాలను జోడించి వినూత్న విద్యావ్యవస్థను ప్రోత్సహించాలి. నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులఅధ్యాపకుల ఎంపికలో మౌలిక వసతుల కల్పనలో, నిధుల కేటాయింపులో ప్రాధాన్యత లేకపోతే పోటీ ప్రపంచంలోయువత నెగ్గుకు రావడం కష్టతరమే. సాంప్రదాయ రీతి బోధనకు స్వస్తిపలికి కృత్యాధార, డిజిటల్ బోధన, పీర్ లెర్నింగ్, లైబ్రరీ వినియోగం, స్టెమ్ ఆధారిత అనుభవాత్మక విద్యను అందుబాటులో ఉంచడం తప్పనిసరి. ఈ ఫలితాలు సాధించటానికి ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాల పెంపుదలలో ప్రభుత్వాలు తగినన్ని నిధులను వెచ్చించి వారికి వినూత్న బోధన విధానాలపై ప్రత్యేక శిక్షణలు, సేవ్ ది చిల్డ్రన్ (బాల్ రక్షా భారత్) వివిధ రాష్ట్రాల్లో ప్రయోగ ఫలితాల ఆధారంగా ఏర్పరచిన ఉత్సాహవంతులైన సబ్జెక్టు ఆధారిత ఉపాధ్యాయుల ఫోరమ్‌లను ఏర్పరచి వారికి తగిన శిక్షణ, అదనపు కోర్సులను నేర్చుకొనే వెసులుబాటు కల్పించాలి. క్షేత్ర స్థాయి అవగాహన ద్వారా తద్వారా ఉపాధ్యాయులకు వృత్తి పరమైన నైపుణ్యాలను అందించి, ఉపాధ్యాయులను సంసిద్ధపరచడం తప్పనిసరి అని ప్రభుత్వాలు గుర్తించాలి. అదనంగా క్షేత్ర స్థాయిలో ఉపాధ్యాయులకు అకడమిక్ సహకారాన్ని అందించడానికి స్థానిక జిల్లా ఉపాధ్యాయ శిక్షణా సంస్థలను బలోపేతం చేయడమే సమస్యలకు సరైన పరిష్కారం. అందుకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు తగిన ప్రణాళికలు రచించి యువత భవితకు భరోసా కల్పించాలి. ●

# యోగా దినోత్సవాన్ని జయప్రదం చేద్దాం

గుంటూరు కల్చరల్,జూన్ 19,ప్రభాతవార్త : మానసిక ఒత్తిడిలేని ఆరోగ్యకరమైన సంతోష పూర్వక జీవన సరళిని యోగాచరణ సాకారం చేస్తుందని ఆహార విహారాల్లో క్రమశిక్షణాయుతమైన జీవన సరళిని అవలంబించటమే...యోగసాధన పరమార్ధమని అవగాహన సంస్థ ఆరోగ్యసభ బృందసభ్యుల సమావేశంలో పాల్గొన్న యోగాశిక్షకులు,యోగాచార్యులు మాట్లాడుతూ అన్నారు.సంస్థ కార్యాలయంలో



జూన్ 21వ తేదిన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్స వాన్ని జయప్రదం చేద్దాం అంటూ సమావేశం నిర్వహిం చారు. సమావేశంలో యోగాచా ర్యులు అచ్యుత ఇందు శేఖర్ మాట్లాడుతూ నిరంతర చైతన్య స్ఫూర్తితో ఎవరిని వారే ఉద్ధరించు కోవాలనే ఆత్మ వివేచనతో మసలుకోవడానికి యోగా మనకు దారిదీపమై నిలుస్తుందన్నారు.కార్య క్రమంలో యోగాసాధకులు గుప్తా,ఏ.వి.రామారావు,యోగా నిపుణులు ఎన్.సదాశివం తదితరులు ప్రసంగించారు.69 జివిటి 19 జేపిఈజి :

## జగన్ రెడ్డికి ...బీహార్ నుంచి వచ్చి అల్లర్లు చేసే ముఠాకి తేడా లేదు

### -ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్

గుంటూరు క్రైమ్,జూన్ 19,ప్రభాతవార్త : జగన్ రెడ్డికి బీహార్ నుంచి వచ్చి అల్లర్లు చేసే ముఠాకి తేడా లేదని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్ ఆరోపించారు.గురువారం అర్బన్ టిడిపి కార్యాలయంలో చైర్మన్ ప్రభాకర్ విలేకరులతో



మాట్లాడారు.కళ్ళు మూసుకొని పాలు తాగే పిల్లి తనను ఎవరూ చూడడం లేదనుకున్నట్లుగా జగన్‌రెడ్డి కూడా అదేవిధమైన భ్రమల్లో మునిగి తేలుతున్నారన్నారు.అడ్డొచ్చిన వారిని రప్పా రప్పా నరుక్కుంటూ పోతాం...అంటూ ప్లకార్డులతో ర్యాలీలు చేపట్టడం జగన్‌రెడ్డి క్రిమినల్ ఐడియాలజీకి నిదర్శనం కాదా? అని ప్రశ్నించారు.వైసీపీ కుట్ర రాజకీయాలను ప్రజలు ఛీకొడుతున్నా జగన్ అండ్ కో లో ఎటువంటి మార్పు రావడం లేదన్నారు.రాజకీయ ప్రయోజనాల కోసం జగన్ రెడ్డి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారన్నారు.సత్తెనపల్లి నియోజకవర్గం రెంటపాళ్ళలో సభ నిర్వహించడానికి అక్కడ ఇరుకు రోడ్ల నేపథ్యంలో పోలీసులు అనుమతి ఇవ్వకున్నా నిబంధనలు ఉల్లంఘించి అక్కడ సభ నిర్వహించి ఇద్దరు ప్రాణాలు పోడానికి జగన్‌రెడ్డి కారకుడయ్యాడన్నారు.సంవత్సరం క్రితం జరిగితే జగన్మోహనరెడ్డి ఇంతకాలం ఏమి చేశాడు? గుడ్డి గుర్రాలకు పళ్ళు తోమాడా? అని ప్రశ్నించారు.బెట్టింగ్ కట్ట ప్రాణాలు తీసుకున్న వ్యక్తి విగ్రహావిష్కరణ చేయడం ప్రపంచంలో ఎక్కడైనా ఉందా అని అన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

గుంటూరు క్రైమ్,జూన్ 19,ప్రభాతవార్త : స్థానిక లాలాపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది.పోలీసుల వివరాల ప్రకారం సుమారు 66సంవత్సరాల వయస్సు కలిగిన వ్యక్తి హాజరువారి వీధిలో అపస్మారక స్థితిలో పడి ఉండడం గమనించిన అక్కడి స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు అతడిని పరిశీలించి అప్పటికే మృతి చెంది ఉన్నాడని గమనించి ఆ మృతదేహాన్ని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని శవాగారంలో భద్రపరిచారు.

## గ్రీవెన్స్ డే సందర్బంగా అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే గల్లా మాధవి

గుంటూరు క్రైమ్,జూన్ 19,ప్రభాతవార్త : స్థానిక పశ్చిమ టిడిపి కార్యాలయంలో ప్రజలు,అధికారుల నుండి ఎమ్మెల్యే గళ్ళా మాధవి గురువారం అర్జీలు స్వీకరించారు.పలుసమస్యలపై సంబంధిత



అధికారులకు చరవాణి ద్వారా ఆదేశించి,సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నామని,ప్రతిరోజూ ప్రజల మధ్య అందుబాటులో ప్రజలకు,పార్టీ శ్రేణులకు కార్యాలయంలో అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని,వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు.ఎన్డీయే కూటమి పాలనలో ప్రజలందరూ ఆనందంగా ఉండాలన్నదే మా ఆకాంక్ష,ఇప్పటికే తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని అలాగే గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలే మా లక్ష్యమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.అయితే గత ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసి,అభివృద్ధి కార్యక్రమాలకు పాతర వేసిందన్నారు.శానిటేషన్,వీధి దీపాలు,కుక్కల బెడద సమస్యలు పరిష్కరించమని ప్రజలు పెద్దఎత్తున అర్జీలు ఇస్తున్నారు.వాటన్నింటిని పరిశీలించి నగర పాలక సంస్థ కమీషనర్,మున్సిపల్ అధికారుల సహకారంతో సాధ్యమైనంత త్వరగా పరిష్కరించానికి కృషి చేస్తానని,ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

## 'సత్యహరిశ్చంద్ర' ఉచిత పౌరాణికి పద్యనాటక ప్రదర్శన

గుంటూరు కల్చరల్,జూన్ 19,ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి విజయవాడ సౌజన్యంతో ఏరువాక పౌర్ణమి సందర్భంగా శ్రీ గజానన కళా నాట్యమండలి సాంస్కృతిక సమాజ సేవా సంస్థ,అధ్యక్షులు ఉప్పలపాడు సైదులు ఆధ్వర్యంలో నల్లచెరువు 15వ లైనులోని సాయిబాబా కళా ప్రాంగణం వేదికగా 2రోజులపాటు నిర్వహిస్తున్న పౌరాణిక పద్యనాటల్లో భాగంగా సత్యహరిశ్చంద్ర పౌరాణిక పద్యనాటకం ప్రదర్శితమైంది.విశ్వామిత్రగా తక్కెళ్ళపాడు మీరావలి, హరిశ్చంద్రులుగా ఆర్.శ్రీనివాసరావు,సనిశెట్టి సాంబశివరావు,సిహెచ్ ఫణికుమార్,తుళ్ళూరు వెంకయ్యస్వామి,నక్షత్రకులుగా బి.వెంకటేశ్వర్లు,పీత వేంకటేశ్వర్లు,సాత్యకీరిగా ఎస్.కె.ఖాశింపీరా, వీరబహుడిగా వెంకటేశ్వర్లు,చంద్రమతిగా ఎం.లక్ష్మీశ్రీ,కాలకౌశికగా దర్శి శ్రీను,మాతంగి జి.పద్మ, కేశవ ఆర్,రత్తయ్య లోహితగా చీరంజీవి తమ పౌరాణిక పద్యాలతో రంగస్థల అభిమానులను,ప్రేక్షకులను అలరించి సత్యహరిశ్చంద్ర నాటకాన్ని రక్తికట్టించారు.వీరికి హార్మోనియం పై బి.సురేష్,క్లారినెట్ పై వెంకట్‌రావు,డోలక్ పై రామాంజనేయులు సంగీతాన్ని సమకూర్చారు.సాంబశివ సౌండ్స్ మైక్,లైటింగ్ సమకూర్చారు.పౌరాణిక కళాకారుల సంఘం అధ్యక్షులు నల్లక శ్రీనివాసరావు,సనిశెట్టి సాంబశివరావు,చెన్నుపాటి కృష్ణారావు,దేవస్థానం చైర్మన్ అమ్మిశెట్టి నాగేశ్వరరావులు కార్యక్రమాలను పర్యవేక్షించి కళాకారులను ఘనంగా సత్కరించారు.

## యోగాతో మానసిక దృఢత్వం: భాష్యం రామకృష్ణ





గుంటూరు విద్య,జూన్ 19,ప్రభాతవార్త : యోగాతో శారీరక ఆరోగ్యంతోపాటు మానసికంగా దృఢత్వం ఏర్పడుతుందని భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ అన్నారు.యోగాంధ్రలో భాగంగా భాష్యం విద్యాసంస్థల ఆధ్వర్యంలో 3రోజులపాటు యోగోత్సవ్ పేరిట



నిర్వహించనున్న యోగా కార్యక్రమాన్ని మొదటి రోజు లాంఛనంగా ఇన్నర్ రింగురోడ్డులోని భాష్యం గరుడ క్యాంపస్‌లో గురువారం చైర్మన్ రామకృష్ణ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలు సైతం యోగాను ఆచరించి అద్భుతమైన ఫలితాలను పొందుతున్నాయన్నారు.యోగా ద్వారా శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ప్రశాంతత అలవడుతుం దన్నారు.విశ్రాంత వ్యాయామ శిక్షణాధి కారి ఆళ్ళ రాజేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు తమ దైనందిన జీవితంలో యోగాను భాగంగా చేస్తే ఏకాగ్రత, లక్ష్యసాధనలో ఉన్నత ఫలితాలను సాధించవచ్చన్నారు.మనస్సును స్థిరంగా ఉంచడానికి యోగా ఎంతో ఉపకరిస్తుందని విద్యార్థులకు సూచించారు.అనంతరం ప్రాణాయామ,యోగాసనాల అవశ్యకతను విద్యార్థులకు వివరించి,విద్యార్థులతో కలసి యోగాసనాలు వేసి యోగా ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు.యోగాంధ్రలో భాగంగా భాష్యం అన్ని బ్రాంచీల్లో యోగా విద్యార్థిని విద్యార్థులతో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల వైస్ చైర్మన్ భాష్యం హనుమంతరావు,మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్‌రామ్‌లు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

గుంటూరు క్రైమ్,జూన్ 19,ప్రభాతవార్త : గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన కొత్తపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.కొత్తపేట సిఐ వీరయ్య వివరాల



మేరకు సుమారు 35సంవత్సరాలు కలిగిన ఊరు పేరు చిరునామా తెలియని వ్యక్తి జూన్ 19వ తేదీ తెల్లవారుజామున సుమారు 5.00గంటల సమయంలో గుంటూరు టౌన్ జిన్నాటవర్ సెంటర్ నుండి నాజ్‌సెంటర్ వెళ్ళే మార్గం కృష్ణమహల్ రోడ్డులోని బృందావన్ లాడ్జి ముందు పార్కింగ్ ప్రదేశంలో చనిపోయి పడి ఉండడాన్ని గమనించిన బృందావన్ లాడ్జి ఓనర్ మాగంటి ప్రసాద్ కొత్తపేట పోలీసులకు సమాచారాన్ని అందించారు.సమాచారం అందుకున్న కొత్తపేట పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్ళి మృతుని యొక్క ఆచూకీ గురించి చుట్టుపక్క విచారించి,మృతుని ఆచూకీ లభించకపోవడంతో మృతదేహాన్ని గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీ లో భద్రపరిచారు.మృతుని ఆచూకీ తెలిసినచో కొత్తపేట పిఎస్ ల్యాండ్‌లైన్

# గుంటూరు వార్త



## 'తూర్పు' నియోజకవర్గంలో రూ.76లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయిన్లు, పైపులైన్ల నిర్మాణానికి శంకుస్థాపన

### --ఎమ్మెల్యే నసీర్ అహ్మద్

గుంటూరు తూర్పు, జూన్ 19 (ప్రభాతవార్త) : నియోజకవర్గంలో ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ అన్నారు. గురువారం తూర్పు నియోజకవర్గంలోని సీసీ రోడ్లు, పైపు లైన్ల నిర్మాణానికి రూ.76లక్షలతో మేయర్ కోవెలమూడి రవీంద్రతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని ప్రాంతాల్లో పర్యటిస్తుంటే ప్రజల నుంచి దగ్గరకు వచ్చి తమ పిల్లలందరికీ తల్లికి వందనం డబ్బులు పడ్డాయని, సీఎం చంద్రబాబునాయుడుకు ధన్యవాదాలని చెబుతున్నారని అన్నారు. తమ బిడ్డల చదువులకు ఇక డోలా లేదని సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. గత ఐదేళ్లలో ఈ ప్రాంతాల్లో అడుగుపెట్టాలంటే ప్రజలు ఇబ్బందులు పడేవారని, చినుకు పడితే చాలు రోడ్లన్నీ మురుగుతో అధ్వానంగా కనిపించేవని



చెప్పారు. కేవలం ఏడాది కాలంలో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధికి సరికొత్త నిర్వచనం చెప్పామని వివరించారు. ఏడాది పాలనలో సూపర్ సిక్స్ గ్రాండ్ సక్సెస్ అయ్యిందని చెప్పిన మాట చెప్పినట్లుగా అమలు చేస్తోన్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మేయర్ కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ గుంటూరు శివారు ప్రాంతాలలో ప్రధానంగా త్రాగునీరు, రోడ్లు, మరియు డ్రైన్లు ఏర్పాటుకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ మేరకు ఇప్పటికే కౌన్సిల్ మరియు స్టాండింగ్ కమిటీ సమావేశాలలో అభివృద్ధి పనుల నిర్వహణకు అనుమతులు మంజూరు చేశామన్నారు. నగరంలో డివిజన్ల వారీగా కార్పోరేటర్ల నుండి వసతులపై ప్రతిపాదనలు తీసుకొని ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపడుతున్నామన్నారు. నిర్వహించే పనులు నిర్ధేశిత గడువులోపు నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని, ఇంజనీరింగ్ అధికారులు పనులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. గుంటూరు నగరాన్ని కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని మరియు స్థానిక శాసన సభ్యులు సమన్వయం చేసుకుంటూ నగరాభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ సజీల, వివిధ డివిజన్ల కార్పోరేటర్లు, ఈఈలు, బిజెపి నాయకులు, టిడిపి, జనసేనత నాయకులు, ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయని ప్రైవేటు విద్యా సంస్థల గుర్తింపు రద్దు చేయాలి: డివైఎఫ్ఐ

గుంటూరు తూర్పు, జూన్ 19 (ప్రభాతవార్త) : విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు విద్యా సంస్థలలో ఫ్రీ అడ్మిషన్ వచ్చిన వారికి ఇంత వరకు జాయిన్ చేసుకొని ప్రైవేటు విద్యా సంస్థల గుర్తింపు రద్దు చేయాలని గురువారం డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ వై.కృష్ణకాంత్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఐఇ చట్టం సెక్షన్ 12(1)(సి)ప్రకారం ఎస్సీ, ఎస్టీ మరియు బలహీన వర్గాల పిల్లలకు వారు నివాసం ఉండే ప్రాంతంలో ప్రైవేటు విద్యా సంస్థలలో ఫ్రీ అడ్మిషన్ వచ్చిన వారికి కొన్ని విద్యా సంస్థలు ఇంత వరకు జాయినింగ్ చేసుకోకపోవడంతో తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్‌పై ఆందోళన చెందుతున్నారన్నారు. కొన్ని ప్రైవేటు విద్యా సంస్థలు ఒక యూనియన్‌గా ఏర్పడి ఈ చట్టాన్ని అమలు చేయకుండా విద్యార్థుల భవిష్యత్‌తో ఆడుకుంటున్నారన్నారు. జూన్ 12న విద్యా సంస్థలు ప్రారంభం కాగానే విద్యార్థులను చేర్చుకోవాల్సి ఉన్నప్పటికీ ఇంత వరకు చేర్చుకోలేదన్నారు. మరో ప్రక్క 2025సంవత్సరానికి మొదటి తరగతి విద్యార్థులకు తల్లికి వందనం పథకం దరఖాస్తు చేసుకోవడానికి 20వ తేది ఆఖరిరోజు ఆర్‌టిఇ చట్టం ప్రకారం అడ్మిషన్ పొందిన విద్యార్థులకు తల్లికి వందనం పథకం ప్రైవేటు విద్యా సంస్థల నిర్లక్ష్యం వల్ల అమలు కాకుండా పోతుదన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖాధికారులు స్పందించి ఆర్‌టిఇ చట్టాన్ని అమలు చేయాలని విద్యా సంస్థలపై చర్యలు తీసుకుని పిల్లల భవిష్యత్‌ను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

## బనకచర్ల ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కు గుదిబండ

### -జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి


గుంటూరు తూర్పు, జూన్ 19, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన పోలవరం-బనకచర్ల భారీ ప్రాజెక్టు రాష్ట్ర ప్రజలకు గుదిబండగా మారుతుందని, మరో కాళేశ్వరం ప్రాజెక్టుగా రూపొందుతుందని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తీవ్రంగా విమర్శించారు. గుంటూరులోని జన చైతన్య వేదిక హాలులో గురువారం ఆయన మాట్లాడుతూ



పోలవరం, బనకచర్ల ప్రాజెక్టు అంచన వ్యయం రూ.81వేల900కోట్లు అని, భవిష్యత్‌లో రెండు లక్షల కోట్ల రూపాయలకు పెరిగినా గత అనుభవాల రీత్య ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదన్నారు. ఇప్పటికే అప్పుల ఊబిలో ఉన్న ఆంధ్రరాష్ట్రాన్ని మరింత అప్పుల పాలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. బనకచర్ల ప్రాజెక్టుకు 50శాతం విదేశాల నుండి 20శాతం కేంద్ర ప్రభుత్వం నుండి, 10శాతం రాష్ట్ర ప్రభుత్వం నుండి మరో 20శాతం కాంట్రాక్టర్ల నుండి పెట్టుబడులు సమకూర్చుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం తెలిపిందన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి 48వేల ఎకరాల భూ సేకరణ అవసరమని అందులో 16వేల ఎకరాల అటవీ భూమిని సేకరించాలని, 38కిలో మీటర్ల ఓపెన్ కెనాల్స్ త్రవ్వాలని, బొల్లాపల్లి, బనకచర్ల వద్ద రిజర్వాయర్లు నిర్మించాలని వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తెలిపారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో నిర్మాణంలో ఉన్న పోలవరం, పెనుగొండ, తెలుగు, గంగ, గాలేరు నగిరి, హంద్రీనీవా అన్నమయ్య, జరికోన పించ ఉత్తరాంధ్ర సుజనా స్రవంతి లాంటి ప్రాజెక్టులు గత 30సంవత్సరాలుగా కొనసాగుతూనే ఉన్నాయని, వాటిని పూర్తి చేయకుండా మరో భారీ ప్రాజెక్టు 82వేల కోట్లతో ప్రతిపాదించడం సరికాదన్నారు. కేవలం కమీషన్ల కోసం తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి వేలాది కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన విధంగా ఆంధ్రప్రదేశ్‌లో బనకచర్ల ప్రాజెక్టును నిర్మించ వద్దని రాష్ట్ర ప్రభుత్వానికి జన చైతన్య వేదిక రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం నీటి కేటాయింపులు లేకుండా సిడబ్ల్యూసి అనుమతులు లేకుండా కృష్ణా రివర్ మేనేజ్మెంట్ అనుమతి ఇచ్చిన లేకుండా అపెక్స్ కౌన్సిల్ అనుమతి లేకుండా అక్రమంగా 90టిఎంసీలతో పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టు 30టిఎంసిలతో దిండి ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణాలను ఆపే విధంగా కృషి చేయాలన్నారు.

## సీఎఫ్ఎంఎస్‌లో మున్సిపల్ స్కూల్ టీచర్స్ కేడర్ స్ట్రెంత్ అప్‌డేట్ చేయడానికి చర్యలు

గుంటూరు విద్య,జూన్ 19,ప్రభాతవార్త : సీఎఫ్ఎంఎస్‌లో మున్సిపల్ స్కూల్ టీచర్స్ కేడర్ స్ట్రేంత్ అప్‌డేట్ చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రోగ్రెసివ్ మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు సోమరౌతు శ్రీనివాసరావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలిమెట్ల సుమంత్‌లు పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌ను కలసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలు అంశాలను




నాయకులు కమీషనర్ దృష్టికి తీసుకెళ్ళారు. ఏపిలో మొట్టమొదటి సారిగా మున్సిపల్ పాఠశాలలకు 2122పోస్టులు రీ అపోర్షన్మెంట్ ద్వారా ఏర్పాటుచేసి,మున్సిపల్ టీచర్స్ సాధారణ బదిలీలు,1415స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్లు మంజూరు చేసినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.దాదాపు 5వేల మందికిపైగా మున్సిపల్ ఉపాధ్యాయులు జిల్లాలోని వివిధ పట్టణ ప్రాంతాలకు బదిలీ పొందడం వల్ల కొందరు కుటుంబాలకు దగ్గర అయినట్లు పేర్కొన్నారు. ప్రాథమిక విద్యను బలోపేతం చేయడంలో భాగంగా 117రద్దు మరియు 3,4,5తరగతులను ప్రాథమిక పాఠశాల్లో విలీనం చేయడంతోపాటు నూతనంగా మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్స్ ఏర్పాటుతో పాటు 104మున్సిపల్ అప్పర్‌ప్రైమరీ స్కూల్స్‌ను హైస్కూల్స్‌గా అప్‌గ్రేడ్ చేసిన కారణంగా పెద్దఎత్తున అనగా 104మున్సిపల్ హెచ్ఎం పోస్టులు,2016స్కూల్ అసిస్టెంట్ పోస్టులు,2 ఎస్‌జిటి పోస్టులు వెరసి మొత్తం 2122పోస్టులు సద్దుబాటు కూడా జరిగిందని వెల్లడించారు.కనుక మున్సిపల్ ఉపాధ్యాయుల జీతాలు జూన్ నెల క్లెయిమ్ చేయడానికి గాను డిడిఓ వారీగా పోస్టుల పొజిషన్ ఐడి సర్దుబాటు సిఎఫ్ఎంఎస్‌లో కూడా జరగాల్సి ఉందని కమీషనర్ దృష్టికి తీసుకొచ్చారు. 2023లో జిల్లా పరిషత్తు మరియు ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీలు జరిగినప్పుడు గతంలో పొజిషన్ ఐడి క్రియేట్ చేయడానికి సుమారు 3నెలల కాలం పట్టినందున ఉపాధ్యాయుల జీత,భత్యాలు చెల్లించడవంలో తీవ్ర జాప్యం జరిగినట్లు పేర్కొన్నారు.ఈ సమయంలో మున్సిపల్ టీచర్స్ బ్యాంకులకు కట్టాల్సిన నెలవారీ కంతులు ఆగితే వారి సిబిల్ స్కోర్‌పై ప్రతికూలంగా ప్రభావం ఉంటుంది,కనుక ఈ సంగతి తమ దృష్టికి తీసుకువస్తున్నట్లు కమీషనర్‌కు విన్నవించారు.చిత్తూరు కార్పొరేషన్ ఉపాధ్యాయ సోదరి డి.జ్యోతి,మార్కాపురం ఉపాధ్యాయులు ఎం.రాజశేఖర్, ఎం.విజయశేఖర్, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## వివిధ సమస్యలపై తరలివచ్చిన అర్జీదారులు

గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, జూన్ 19: ఆస్తుల గొడవ కోర్టులో ఉండగా.. దేవేంద్ర, మరో వ్యక్తి తనను బలవంతంగా కారులో తీసుకెళ్లి వృద్ధుడనని కూడా చూడకుండా తీవ్రంగా కొట్టారని.. దానికి సంబంధించిన ఫోటోలు వీడియోలతో పోలీస్ స్టేషన్ కు వెళితే.. పోలీసులు కూడా దోషులకు అనుకూలంగా మారి తనపై దాడి చేశారని.. దయ చేసి తన ఆస్తుల విషయంలో పోలీసుల జోక్యం లేకుండా కోర్టులో తాము



తేల్చుకునేలా సాయం చేయాలని తనపై దాడిచేసిన వారిమీద చర్యలు తీసుకోవాలని నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలు మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు, ఏలూరు అర్బన్ డవలప్ మెంట్ అథారిటీ చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్ లకు నెల్లూరు జిల్లా అల్లూరు బీసీకాలనికి చెందిన పరిశినేటి వెంకటేశ్వర్లు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు. మంగళగిరి 11వ వార్డు రత్నాల చెరువులో తాము కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్లాట్ ను 22తిలో పెట్టారని.. దయ చేసి తమ స్థలాన్ని 22ఏ నుండి తొలగించి సమస్యను పరిష్కరించాలని కుదరవల్లి వీర వెంకటప్రసాద్ గ్రీవెన్స్ అర్జీ ఇచ్చి విజ్ఞప్తి

**-అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు, ఏలూరు అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్**

చేశాడు. మంగళగిరి 11వ వార్డు రత్నాల చెరువులో తాము కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్లాట్ ను 22తిలో పెట్టారని.. దయ చేసి తమ స్థలాన్ని 22ఏ నుండి తొలగించి సమస్యను పరిష్కరించాలని కుదరవల్లి వీర వెంకటప్రసాద్ గ్రీవెన్స్ అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశాడు. తమ పొలాన్ని సర్వే చేసి హద్దులు చూపాలని చలానా కట్టి 18 నెలలు దాటినా సర్వే చేయలేదని.. దయ చేసి తమ భూమిని సర్వే చేసి తమ సమస్యను పరిష్కరించాలని శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలానికి చెందిన కె. పీరాంబి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు. తూర్పు గోదావరి జిల్లా ఖండవల్లి గ్రామానికి చెందిన మహాలక్ష్మి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. కూలి పనులు చేసుకుంటూ.. ఎప్పటి నుండో తాము ఉంటున్న స్థలంలో ఇల్లు కట్టుకోవడానికి లోన్ కోసం ప్రయత్నించగా.. సెక్రటరీ వచ్చి తమను రూ.30 వేలు లంచం అడిగాడని.. తాము కూలి పనులు చేసుకునేవాళ్లమని.. తాము డబ్బులు ఇచ్చుకోలేమని చెప్పడంతో.. మీరు ఇల్లు ఎలా కడతారో చూస్తానని.. తమను కులం పేరుతో దూషించి ఇల్లు కడితే కూలుస్తానని బెదిరించి వెళ్లాడని అతనిపై చర్యలు తీసుకొని తమకు ఇల్లు కట్టుకునేందుకు పర్మిషన్ ఇప్పించి సాయం చేయాలని అభ్యర్థించారు. తిరుపతి జిల్లా బిఎన్ కండ్రిగ మండలం తలారివెట్టు గ్రామస్తులు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో ఉన్న పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించకుండా.. పక్క మండలానికి చెందిన ఇళ్లున్న వారికే గత ప్రభుత్వంలో ఇళ్ల స్థలాలు కేటాయించారని.. దీనిపై విచారణ జరిపి తమ పంచాయతీలోని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

## సజావుగా బి.ఫార్మశీ పరీక్షలు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్19, ప్రభాతవార్త: వర్సిటీ పరిధిలో గురువారం నుంచి బి.ఫార్మశీ 4-4 ఏడు, ఎనిమిదవ సెమిస్టర్‌ల రెగ్యులర్, సప్లమెంటరీ పరీక్షలు సజావుగా ప్రారంభమయ్యాయని పీజీ అండ్ ప్రొఫెషనల్ కోర్సుల తాత్కాలిక కోఆర్డినేటర్ ఆచార్య యం.సుబ్బారావు తెలిపారు. ఈ పరీక్షలకు గుంటూరు జిల్లాలో16, ప్రకాశం జిల్లాలో3 కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు వివరించారు. పరీక్షల నిర్వహణకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామన్నారు. అబ్జర్వర్‌లు, స్క్వాడ్ బృందాలు పరీక్షల తీరును నిరంతరం పర్యవేక్షిస్తున్నారని వివరించారు.

## ఏఎన్‌యు ఇంజనీరింగ్ కళాశాలకు కొత్త ప్రిన్సిపాల్..!

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్19, ప్రభాతవార్త: వర్సిటీలోని ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలకు నూతన ప్రిన్సిపాల్‌ను నియమించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటి వరకు ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్న ఆచార్య పి.సిద్దయ్యకు ఉద్యోగ విరమణ వయస్సుకు చేరుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 60సం॥ దాటిన కాంట్రాక్ట్ అధ్యాపకులు ఉద్యోగ విరమణ చేయాలని ఆదేశించింది. ఆ ఆదేశాల ప్రకారం సిద్దయ్య ఉద్యోగ విరమణ చేయాల్సి ఉంది. అయితే కొద్ది నెలల క్రితం వర్సిటీలో కాంట్రాక్ట్ విధానంలో అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్న వారికి కూడా ఇదే విధానం అమలుచేయాలని నిర్ణయించారు. ఉద్యోగ విరమణపై వారు న్యాయస్థానాన్ని ఆశ్రయించి స్టే తెచ్చుకున్నారు. దాని ప్రకారం సెప్టెంబరు నెల వరకు వారు విధులు నిర్వహించనున్నారు. తాజాగా ఆచార్య సిద్దయ్య కూడా ఉద్యోగ విరమణకు సిద్దమైనట్లు సమాచారం. దీనిపై అధికారుల ఆలోచన మాత్రం భిన్నంగా ఉందని తెలుస్తుంది. ప్రిన్సిపాల్‌గా సిద్దయ్యనే కొనసాగించాలని భావిస్తున్నట్లు వినికిడి. ఆయన ప్రిన్సిపాల్‌గా ఉన్న సమయంలో కళాశాలకు ప్రత్యేక గుర్తింపు వచ్చింది. కొత్త కోర్సులు సైతం ఆయన హయాంలోనే వచ్చాయి. విధులు నిర్వహణ, పని ఒత్తిడి భారంగా ఉండటంతో ఆయనకు సహాయకులుగా ఇద్దరిని అసిస్టెంట్ ప్రిన్సిపాల్స్‌గా నియమించారు. ప్రస్తుతం వర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలకు రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు వచ్చింది. సిద్దయ్యను కాదని మరొకరికి ప్రిన్సిపాల్ హోదా ఇవ్వాలని వర్సిటీ భావిస్తే జాక్‌పాట్ కొట్టేందుకు చాలా పెద్ద క్యూ కనిపిస్తుంది. వీరిలో ప్రస్తుతం అసిస్టెంట్ ప్రిన్సిపాల్స్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ యం.గోపీకృష్ణ, డాక్టర్ డి.చంద్రమౌళిలతో పాటు సీనియర్ అధ్యాపకులు పోటీ పడుతున్నారు. ఇదిలా ఉంటే గుంటూరు, తాడేపల్లి పరిధిలో ఉన్న పలు ప్రవేట్ యూనివర్సిటీలు, కళాశాలల నుంచి అనుభవం ఉన్న ప్రొఫెసర్‌లు సిపార్సులు చేసేందుకు సిద్దమౌతున్నారు.

## తెనాలిలో వృద్ధ మహిళల జంటహత్యల సంఘటన ప్రదేశాన్ని పరిశీలించిన ఎస్పీ సతీష్ కుమార్

గుంటూరు క్రైమ్,జూన్ 19,ప్రభాతవార్త : గురువారం తెనాలి 3వ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పరిమి డొంక ఏరియాలో జరిగిన వృద్ధ మహిళల జంట హత్యల సంఘటన ప్రదేశాన్ని





పరిశీలించి,పోలీసు అధికారుల నుండి వివరాలను గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ ఘటనలో వృద్ధ మహిళలు దాసరి రాజేశ్వరీ,పెట్ట అంజమ్మ,అను ఇద్దరు ఒంటరి మహిళలు హత్యకు గురవడం జరిగింది.భర్తలు చనిపోవడం వలన వీరు ఇద్దరూ ఒంటరిగా ఉంటున్నారన్నారు.వృద్ధ మహిళల వద్ద ఉన్న బంగారం కోసం ఈ హత్యలకు పాల్పడి ఉంటారని మా పోలీసు వారు ప్రాథమికంగా అంచనాకు రావడం జరిగింది.ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు పాల్గొని ఉంటారని కూడా సమాచారం ఉంది.లోతైన దర్యాప్తు జరిపి నిజానిజాలను నిర్ధారించడం జరుగుతుందన్నారు.మా క్లూస్ టీమ్ ఘటనా ప్రదేశానికి వచ్చి ఆధారాలు సేకరించడం జరిగింది.సమగ్ర దర్యాప్తు జరిపిన తర్వాత తదుపరి వివరాలను వెల్లడించడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్,తెనాలి డిఎస్పీ జనార్దన్‌రావు,తెనాలి త్రీటౌన్ సిఐ రమేష్ ఉన్నారు.


ప్రభాత వార్త

## న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పల్నాడు, గుంటూరు జిల్లాల్లో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తి గలవారికి స్టాఫ్‌రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- ఇంటర్ లేదా డిగ్రీ
- స్థానికంగా నివాసం
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**న్యూస్ కంట్రిబ్యూటర్లు కావాల్సిన కేంద్రాలు**

గుంటూరు కలెక్టరేట్, గుంటూరు క్రైమ్, రేపల్లె, చుండూరు, చేబ్రోలు, పెదకాకాని, క్రోసూరు, అచ్చంపేట, బెల్లంకొండ, తాడికొండ, దుర్గి

ఆసక్తిగల అభ్యర్థులు 'జూన్ 21, 2025 శనివారం) తమ బయోడేటాతో సంప్రదించగలరు

'వార్త' యూనిట్ కార్యాలయము

NH-5, చిలకలూరిపేట రోడ్, అంకిరెడ్డిపాలెం, గుంటూరు

బ్రాంచి మేనేజర్ ఫోన్: 89786 45936

## పెదనందిపాడు, ప్రత్తిపాడు, గుంటూరుల్లో పొగాకు కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలి. రైతు సంఘం డిమాండ్.

పెదనందిపాడు జూన్ 19 ప్రభాతవార్త: పెదనందిపాడు, ప్రత్తిపాడు, గుంటూరు లలో మార్క్ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం కాకుమాను మండల కేంద్రంలోని విష్ణాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో అజయ్ మాట్లాడారు. గురువారం పర్చూరు మార్కెట్ యార్డ్ లో మార్క్ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చంనాయుడు ప్రారంభించడం హర్షణీయమని పేర్కొన్నారు. అయితే వ్యవసాయ మంత్రి చెప్పినట్లు రైతుల వద్ద ఉన్న చివరి కాడ వరకు మొత్తం పొగాకును కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో, ఆ మాటను నిలబెట్టుకోవడానికి నిత్యం కొనుగోళ్లను



పర్యవేక్షి ంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. కిందిస్థాయి అధికారులు సక్రమంగా కొనుగోలు చేస్తున్నారా లేదా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారా అని తెలుసుకొని సరి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని కోరారు. ఆ పద్ధతి ప్రకారం కాకుండా పొగాకు రైతులను ఇబ్బంది పెట్టినట్లయితే రైతు సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టవలసి వస్తుందని తెలిపారు. తేమశాతం, ఆకు నాణ్యత బాగోలేదని ఆంక్షలుతో కొనుగోలు చేయకుండా తిరిగి పంపించకుండా చూడాలన్నారు. ఎకరాకు లక్ష రూపాయలకు పైగా పెట్టుబడి అదనంగా, కౌలు కలిపి లక్ష యాభైవేల వరకు ఖర్చు అవుతుంది కాబట్టి క్వింటాలుకు 12 వేల రూపాయలకు తగ్గకుండా కొనుగోలు చేయాలని అన్నారు. పంట వచ్చి నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ కంపెనీలు కొనుగోలు చేయకపోవడం, ప్రభుత్వం మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రం పెట్టకపోవడం వలన పొగాకు పాడవుతుందని, నాణ్యత తగ్గిపోతుందని తెలిపారు. దీనికి రైతులు బాధ్యత కాదని, రైతుల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని నష్టమైన ప్రైవేటు కంపెనీలతోపాటు, మార్క్ ఫెడ్ కూడా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ ఈ పొగాకు మిర్చి పండించిన రైతులు గిట్టుబాటు ధరలు లేక ఎనిమిది మంది ఆత్మహత్యలకు పాల్పడటం జరిగిందని తెలిపారు. సంక్షోభాలతో దెబ్బతిన్న రైతాంగాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నల్లమోతు రాజేంద్ర, కొల్లా ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ట్రై సైకిల్స్, మహిళలకు కుట్టుమిషన్లను అందించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

నరసరావుపేట, జూన్ 19 ప్రభాతవార్త : శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు గురువారం దివ్యాంగులకు ట్రై సైకిల్స్, మహిళలకు కుట్టుమిషన్‌లను అందజేశారు. సత్తెనపల్లిరోడ్డులోని సాయిబాబా దేవాలయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ఎమ్మెల్యే అరవింద్‌బాబుకు ఘనంగా స్వాగతం పలికారు. ఎస్.ఎస్.ఎన్.కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తా, ప్రముఖులు పొన్నపాటి ఈశ్వరరెడ్డి, కోట్ల బలరామిరెడ్డి - అనురాధ, అభిరామ్‌రెడ్డి ఈ కార్యక్రమానికి సహకారం అందించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు



ఈ సందర్భంగా మాట్లాడుతూ విదేశాలలో ఉండి పేదలకు సేవ చేయాలనే సంకల్పంతో కార్యక్రమం నిర్వహించిన అభిరామ్‌రెడ్డి తల్లిదండ్రులైన బలరామిరెడ్డి - అనురాధ దంపతులు ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషమన్నారు. సేవా కార్యక్రమాలకు తమ సహకారం ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.

## మహంకాళి అమ్మవారి దేవస్థాన నిర్మాణ పనులు పరిశీలన

నరసరావుపేట, జూన్ 19 ప్రభాతవార్త : మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానం నిర్మాణ పనులను గురువారం దేవాదాయ ధర్మాదాయశాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులు, ఆలయ కార్య నిర్వహణ అధికారి నలబోతు మాధవిదేవి, స్తపతి శ్రీనివాస్, ఏఈ జయప్రకాష్ లు పరిశీలించారు. ఆలయ నిర్మాణానికి సంబంధించి వివరాలను తెలుసుకున్నారు. దాతల సహకారంతో జరుగుతున్న రాతి నిర్మాణ పనులు వేగంగా ముందుకు తీసుకెళ్తున్నట్లు ఈవో మాధవిదేవి తెలిపారు. అదే విధంగా ఎంతో మహిమ కలిగిన అమ్మవారి ఆలయ నిర్మాణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను స్తపతి ఈ సందర్భంగా సూచించారు. ఈ



కార్యక్రమంలో ఆలయ అర్చకులు, గ్రామ పెద్దలు ఉన్నారు.

## రెవిన్యూ పరమైన సమస్యలను వెంటనే పరిష్కరించండి : జేసి సూరజ్‌గనోరే

రొంపిచర్ల, జూన్ 19 ప్రభాతవార్త : రెవిన్యూ పరమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ సూరజ్‌గనోరే తహశీల్దార్ నిర్మల, ఆర్.ఐ. కోటేశ్వరరావు, విఆర్‌ఓలకు ఆదేశాలిచ్చారు. గురువారం రొంపిచర్ల తహశీల్దార్ కార్యాలయాన్ని జేసి ఆకస్మికంగా సందర్శించారు. కార్యాలయంలో అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా పిజిఆర్‌ఎస్ ఫిర్యాదులపై నేరుగా ఆయన తహశీల్దార్ కార్యాలయం పరిధిలో ఉన్నవారితో మాట్లాడారు. ఇప్పటివరకు వచ్చిన ఫిర్యాదుల గురించి ఆరా తీశారు. అర్జీదారులకు సంతృప్తికరమైన మార్గాన్ని చూపాలని జాయింట్ కలెక్టర్ సూరజ్‌గనోరే సూచించారు.

## బార్లి, టుబాకో రైతులతో అధికారుల సమీక్ష



నరసరావుపేట, జూన్ 19 ప్రభాతవార్త : ఆర్డీవో మధులత అధ్యక్షతన గురువారం బార్లి, టుబాకో పండించిన రైతులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా వ్యవసాయశాఖ అధికారి మురళీ, జిల్లా వనరుల కేంద్ర అధికారి ఎం.శివకుమారి, ఏడిఏ మస్తానమ్మ, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ నరసింహారెడ్డి, హరగోపాల్, డివిజన్‌లోని వివిధ మండలాల తహశీల్దార్లు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 2522 మంది రైతులు తమ పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. సిఎం యాప్ నందు రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లయితే పొగాకును ప్రభుత్వమే మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందన్నారు. యడ్లపాడులో పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తామన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు వివరాలు తెలియజేస్తూ మొబైల్స్‌కు సమాచారం వస్తుందన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కులను అందించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ


నరసరావుపేట, జూన్ 19 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు స్థానిక తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో 15 మందికి రూ.17 లక్షల విలువైన చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. కుల,మత,



రాజకీయాలకు అతీతంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. ఏడాది కాలంలో ఎన్నో పేద కుటుంబాలకు తమవంతుగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి చేయూతను అందించి వారి కుటుంబాలకు అండగా నిలిచామన్నారు. కార్యక్రమంలో లబ్దిదారులు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబుకు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడులకు చెక్కులను అందజేశారు.

## వైకాపా కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి పరామర్శ

నరసరావుపేట టౌన్, జూన్ 19 ప్రభాతవార్త : వైఎస్సార్‌సీపీ కుటుంబసభ్యులు వెన్నా కబిరెడ్డి కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గురువారం పరామర్శించారు.



మండలంలోని అలవాల గ్రామంలో కబిరెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కబిరెడ్డి మృతి బాధాకరమన్నారు. వారి మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదే విధంగా భగవంతుడు వారి కుటుంబసభ్యులకు మనో ధైర్యాన్ని ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అలవాల ఎంపిపి గడ్డం వెంకట్రావు, రమణ, నారాయణరెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారానికి సహకరించండి : న్యాయమూర్తి విజయ్‌కుమార్‌రెడ్డి

సత్తెనపల్లి, జూన్ 19 ప్రభాతవార్త : లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉన్న కేసులకు న్యాయవాదులు సహకరించాలని న్యాయమూర్తి విజయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం బార్ అసోసియేషన్ హాల్లో అధ్యక్షులు అజయ్‌కుమార్ అధ్యక్షతన లోక్ అదాలత్‌పై సమావేశం నిర్వహించారు. జూలై 5న జరిగే లోక్ అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో కేసులను పరిష్కరించు కోవాలన్నారు. సమావేశంలో న్యాయమూర్తులు తౌషిద్ హుస్సేన్, ప్రియదర్శిని,



## వై.ఎస్.జగన్ పల్నాడుపై యుద్ధం ప్రకటించినట్లుగా పర్యటన చేశారు : ఎమ్మెల్యే కన్నా

సత్తెనపల్లి, జూన్ 19 ప్రభాతవార్త : మాజీ సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పల్నాడుపై యుద్ధం ప్రకటించినట్లుగా నాగమల్లేశ్వరరావు కుటుంబానికి పరామర్శ యాత్ర చేశారని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గజమాలలు, సన్మానాలు ఒక వైపు, చంపుతాం, నరుతాం అంటూ ప్ల కార్డుల ప్రదర్శన మరో వైపు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. పోలీసుల అనుమతి లేకున్నా నిబంధనలను ఉల్లంఘించారని తెలిపారు. నాగమల్లేశ్వరరావు ఆత్మహత్యకు పోలీసుల వేధింపులు అనేది అసత్యం అన్నారు. జగన్ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం దెయ్యాలు



వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. ఏడాది క్రితం చనిపోయిన వారిని ఇప్పుడు పరామర్శిస్తున్నారని తెలిపారు. అమరావతిని సర్వనాశనం చేశారన్నారు. వారి అబద్దపు మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు. సమావేశంలో టిడిపి నాయకులు భీమినేని వందనాదేవి తదితరులు పాల్గొన్నారు.

## పాపసాని జయవర్ధన్‌రెడ్డి అంతిమయాత్రలో పాల్గొన్న డాక్టర్ గజ్జల

సత్తెనపల్లి, జూన్ 19 ప్రభాతవార్త : పాపసాని జయవర్ధన్‌రెడ్డి అంతిమయాత్రలో గురువారం వైకాపా సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి పాల్గొన్నారు. 16వ వార్డుకు చెందిన జయవర్ధన్‌రెడ్డి రెండు రోజుల క్రితం గుండెపోటుతో మృతిచెందారు. ఈ సందర్భంగా డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి జయవర్ధన్‌రెడ్డి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు, జయవర్ధన్‌రెడ్డి కుటుంబసభ్యులు, బంధువులు, వైకాపా శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విధులకు హాజరు కాని వారిపై జిల్లా వైద్యాధికారికి ఫిర్యాదు

అమరావతి, జూన్ 19 ప్రభాతవార్త : అమరావతి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో విధులకు గైర్హాజరైన డాక్టర్లపై పల్నాడు జిల్లా వైద్యాధికారికి అమరావతి ఎంపిపి మేకల హనుమంతరావు గురువారం ఫిర్యాదు చేశారు. ఎంపిపి హనుమంతరావు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను సందర్శించగా హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రవికుమార్, డాక్టర్ సరస్వతీ, డాక్టర్ దీప్తి విధులలో లేరు. ఉదయం 9 గంటలకు ప్రారంభించాల్సిన ఓపిని 10.30 గంటలకు కూడా ప్రారంభించలేదు. పారిశుద్ధ్యం సక్రమంగా లేదు. రోగులకు ఆహార పదార్థాలను అందించడం లేదు. రెండు నెలలుగా టిఫెన్ కూడా ఇవ్వడం లేదని రోగులు ఫిర్యాదు చేశారు. హాస్పటల్ సిబ్బంది ప్రైవేట్ ల్యాబ్స్ వారితో ఒప్పందం చేసుకొని టెస్ట్‌లు బయటకు రాస్తున్నారని ఫిర్యాదులో ఎంపిపి మేకల హనుమంతరావు తెలియజేశారు.

## హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం




అమరావతి, జూన్ 19 ప్రభాతవార్త : మండలంలోని లగడపాడు గ్రామ పంచాయితీ ఆవరణలో గురువారం హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. మాతృభూమి పరిరక్షణకై ఒక మొక్క నాటుదాం అనే నినాదంతో కార్యక్రమం జరుగుతుందని పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసరావు తెలిపారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు. పర్యావరణ సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో హెల్ప్ ఫౌండేషన్ అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు, ఫౌండేషన్ సభ్యులు శ్రీలత, పంచాయితీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు : మద్దిరాల గంగాధర్



పెదకూరపాడు, జూన్ 19 ప్రభాతవార్త : ప్రజలను భయభ్రాంతులకు వైకాపా నాయకులు గురి చేస్తున్నారని నాయి బ్రాహ్మణ ఏపి కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిరాల గంగాధర్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ రెంటపాళ్ళ గ్రామంలో నాగమల్లేశ్వరరావు చనిపోయి ఏడాది తర్వాత విగ్రహావిష్కరణ చేయడం వింతగా ఉందన్నారు. ప్రజల ప్రాణాలు అంటే వైకాపాకు లెక్క లేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాదిలో అద్భుతమైన పాలనను అందించిందన్నారు. బెట్టింగ్‌లలో నష్టపోయి ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావును పరామర్శించడం హాస్యాస్పదం అన్నారు. ప్రజలు 11 సీట్లు ఇచ్చినా వైకాపా తీరు మారలేదని మద్దిరాల గంగాధర్ విమర్శించారు.

## నందిగామ గ్రామంలో పరస్పర దాడులు



సత్తెనపల్లి, జూన్ 19 ప్రభాతవార్త : మండలంలోని నందిగామ గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన దాయాదుల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో గురువారం ఒకే కుటుంబానికి చెందిన బావ బావమరుదులు గాయపడ్డారు. ముగ్గురు వ్యక్తులు బీరు సీసాలతో దాడి చేయడంతో క్షతగాత్రులకు గాయాలయ్యాయి. సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాలలో బాధితులు చికిత్స పొందుతున్నారు.

## కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో రాహుల్ జన్మదిన వేడుకలు

సత్తెనపల్లి, జూన్ 19 ప్రభాతవార్త : కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో గురువారం రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమన్వయకర్త చుక్కా చంద్రపాల్ కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. ప్రజల నాయకుడు రాహుల్‌గాంధీ అన్నారు. రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ప్రజల సంక్షేమం, దేశ, రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే ఖచ్చితంగా కాంగ్రెస్‌పార్టీ పాలన రావాలని ఈ సందర్భంగా చుక్కా చంద్రపాల్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్‌బాషా, మాదంశెట్టి వేదాద్రి, షేక్.అజీమ్, లక్ష్మయ్య, శేఖర్, శంకర్, ఆంథోని, షేక్.ఆరీఫ్, కోట ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశం అంటే అధికారులకు నిర్లక్ష్యంగా మారింది : ఎంపిపి

పెదకూరపాడు, జూన్ 19 ప్రభాతవార్త : సర్వసభ్య సమావేశం అంటే అధికారులకు నిర్లక్ష్యంగా మారిందని ఎంపిపి బెల్లంకొండ మీరయ్య అన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి చేపట్టిన కార్యక్రమాల గురించి చర్చించుకోవడం కోసమే సర్వసభ్య సమావేశం అన్నారు. సమావేశానికి



అధికారులు రావడం లేదన్నారు. ప్రజా సమస్యలు వారికి పట్టవా అని ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగులై ఉండి ఇంత నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తే చర్యలు ఉంటాయన్నారు. నోటీసులు జారీ చేయాలన్నారు. రాబోయే సర్వసభ్య సమావేశానికి ప్రతి ఒక్క అధికారి తప్పక హాజరు కావాలన్నారు.

## ఎన్ఇసిలో అధ్యాపకులకు శిక్షణ

నరసరావుపేట టౌన్, జూన్ 19 ప్రభాతవార్త : ఎన్ఇసి కళాశాలలో అధ్యాపకులకు శిక్షణా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, మిషన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్ వంటి విభాగాలలో వస్తున్నటువంటి నూతన మార్పులపై అవగాహన కల్పించారు. మొత్తం ఆరు రోజుల పాటు డెవలప్‌మెంట్ ప్రో గ్రాంను విజయవంతంగా నిర్వహించినట్లు కోఆర్డినేటర్ శ్రీనివాసరావు తెలిపారు. ప్రతి వేసవిలో అధ్యాపకుల కొరకు శిక్షణా కార్యక్రమాలు జరుగుతాయని ప్రిన్సిపాల్ ఎస్.వెంకటేశ్వర్లు తెలిపారు. శిక్షణా కార్యక్రమానికి హ్యూమనిటీస్, కోర్ ఇంజనీరింగ్ శాఖలకు చెందిన అధ్యాపకుల కొరకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించామన్నారు. అధ్యాపకులు టి.వి.రావు ఆధునిక సాంకేతిక అంశాలను వివరించారు. శిక్షణ ముగింపు కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ మిట్టపలపల్లి చక్రవర్తి, కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 3వ వార్డులో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

నరసరావుపేట టౌన్, జూన్ 19 ప్రభాతవార్త : శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆదేశాల మేరకు పట్టణంలోని 3వ వార్డు పరిధిలో గురువారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించారు. తెలుగుయువత అధ్యక్షులు వెలిశెట్టి నరసింహారావు, నాయుడుసాయి షణ్ముఖ, షేక్.కరిముల్లా కార్యక్రమంలో పాల్గొన్నారు. వార్డులోని పలు వీధుల్లో చెత్త పేరుకుపోవడంతో స్థానికుల ఇబ్బందులను ఎమ్మెల్యే అరవింద్‌బాబు దృష్టికి తీసుకెళ్ళామన్నారు. పురపాలక సంఘ సిబ్బందికి తక్షణమే వారు ఆదేశాలు ఇచ్చారని తెలియజేశారు. చెత్త సేకరణ వాహనం ప్రతి రోజూ వచ్చే విధంగా చూడటంతో పాటు నివాసితులు తమ ఇంటి వ్యర్థాలను తప్పనిసరిగా పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని కోరారు.

## పాఠశాలకు సౌండ్ సిస్టమ్ బహూకరించిన రోటరీక్లబ్

మాచర్ల, జూన్ 19 ప్రభాతవార్త: మాచర్ల రోటరీక్లబ్ ప్రెసిడెంట్ కొండవీటి కృష్ణకుమారి రూ.20 వేలు విలువ చేసే సౌండ్ సిస్టమ్‌ను వెల్దుర్తి మండలం శిరిగిరిపాడు ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాలకు బహూకరించారు. ఈ సందర్భంగా రోటరీక్లబ్ డిప్యూటీ గవర్నర్ కొండవీటి రామకోటయ్య మాట్లాడుతూ పాఠశాలలో జరిగే సామాజిక, జాతీయ పండుగలు, ఉత్సవాలు, వార్షికోత్సవాలు, మోటివేషన్ క్లాసులకు సౌండ్‌సిస్టమ్ ఉపయోగపడుతుందన్నారు. రోటరీక్లబ్ సెక్రటరీ నిమ్మగడ్డ సురేఖ మాట్లాడుతూ పాఠశాలకు అవసరమైన విద్యుత్తు, ఫ్యాన్ల మరమ్మతుల కోసం



అవసరమైన సహాయాన్ని అందిస్తామన్నారు. పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో రోటరీక్లబ్ ఆఫ్ మాచర్ల వారు చేసిన సహాయాన్ని పాఠశాల హెచ్‌ఎం పద్మావతి కొనియాడారు. పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ ప్రెసిడెంట్ ఎలెక్ట్ తుమ్మల సత్యప్రసాద్, సెక్రటరీ ఎలెక్ట్ ఆలేటి కోటేశ్వరరావు, పఠాన్ నాగూర్‌వలి, శివపార్వతి, పాఠశాల డెవలప్‌మెంట్ ఛైర్మన్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా రాహుల్ జన్మదిన వేడుకలు

మాచర్ల, జూన్ 19 ప్రభాతవార్త: మాచర్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి యరమల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేకు కట్ చేసి పేదలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ కేంద్రం కులగణనపై చట్టానికి అంగీకరించడానికి




రాహుల్‌గాంధీ మూడు సంవత్సరాలుగా చేసిన అలుపెరుగని పోరాటమే కారణమన్నారు. దేశంలోని అణగారిన వర్గాల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఏకైక నాయకుడు రాహుల్‌గాంధీ. 2029లో రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని దానికి రాహుల్‌గాంధీ పోరాటమే కారణమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల, వెల్దుర్తి, రెంటచింతల, కారంపూడి మండల పార్టీ అధ్యక్షులు కొమ్ము కోటేశ్వరరావు, గాదె పుల్లారెడ్డి, వంగపాటి నాగరాజు, దొడ్డా శ్రీనివాసరావు, గాలం పెద్దఅంజి తదితరులు పాల్గొన్నారు.

## సింగయ్య మృతికి కారణమైన వారిపై కేసు నమోదు చేయాలి

మాచర్ల, జూన్ 19 ప్రభాతవార్త: జగన్ పల్నాడు పర్యటనలో దళిత వ్యక్తి సింగయ్య మృతికి కారణమైన వారిపై కేసులు నమోదు చేయాలని ఎస్సీ సెల్ అధ్యక్షులు, ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ సాతులూరి కుమార్ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ కాన్వాయ్‌లోని కారు ఢీకొని దళిత వ్యక్తి సింగయ్య చనిపోయాడు. కారు ఢీకొన్న తర్వాత కనీసం ఆయన్ని పట్టించుకోకుండా పక్కన ముళ్లపొదల్లో విసిరేసి వెళ్లిపోయారు. సింగయ్య చనిపోయాడని తెలిసినా కూడా కనీసం పరామర్శించడానికి కూడా రాకపోవడం సిగ్గుచేటు. రెంటపాళ్లకి చెందిన వైకాపా నేత నాగమల్లేశ్వరరావు కేవలం బెట్టింగులు పెట్టి చనిపోయాడు. బెట్టింగులు, గంజాయి మరణాలు గతంలో



జగన్మోహనరెడ్డి 175 ఎమ్మెల్యే సీట్లకు 175 వస్తాయని రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేయడం వల్ల అందరూ బెట్టింగులకు పాల్పడి, అప్పులతో వారి ప్రాణాలు పోగొట్టుకున్నారని అన్నారు. రాష్ట్రంలోని బెట్టింగ్ మరణాలకు కారణమైన జగన్‌రెడ్డిపై రాష్ట్ర వ్యాప్తంగా కేసులు నమోదు చేయాలని పోలీసులను కోరారు. అనుమతులు లేకుండా కార్యక్రమం నిర్వహించి దళిత వ్యక్తి చావుకు కారణమైన జగన్‌రెడ్డిని, మాజీ మంత్రి అంబటి రాంబాబు, వైసీపీ నేతలపై వెంటనే హత్య, ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మొండితోక రామారావు, టీడీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జీపీ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి చీతిరాల బాబు, జిల్లా కార్యదర్శి శ్యాంబాబు, నరసరావుపేట పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు సునీల్‌కుమార్, గురజాల నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు యేసుపోగు రాంబాబు, రాజు తదితర ఎస్సీ నాయకులు పాల్గొన్నారు.

## నేడు మాచర్లలో రెవెన్యూ దినోత్సవం



మాచర్ల, జూన్ 19 ప్రభాతవార్త: జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు ప్రతి మండలంలో రెవెన్యూ డే సందర్భంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తహశీల్దారు డి.కిరణ్‌కుమార్ తెలిపారు. రెవెన్యూ శాఖ ద్వారా జరుగుతున్న కార్యక్రమాలు, అందుతున్న సేవలు, ఇతర రెవెన్యూ విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. మాచర్ల తహశీల్దారు కార్యాలయంలో జరిగే రెవెన్యూడే కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## జగన్ శవరాజకీయాలు మానుకో లేదంటే ప్రజలే తరిమికొడతారు: జీ.వీ

వినుకొండ,జూన్19,ప్రభాతవార్త: శవరాజకీయాలు చేస్తున్న మాజీ సీఎం జగన్‌రెడ్డి తీరు మార్చుకోకపోతే ప్రజలే తరిమికొడతారని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు హెచ్చరించారు. యోగాంధ్ర కార్యక్రమం ఏర్పాట్లపై భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమీక్ష,సమావేశంలో జీ.వీ



గురువారం పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీ.వీ మాట్లాడుతూ జగన్ హయాంలో రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం నడిచిందని ఎక్కడా చూసిన ధౌర్జన్యం, రౌడీయిజం చేశారని విమర్శించారు. జగన్ తన సా ్వర్ధం కోసం కులాలు,మతాలు మధ్య విధ్వేషాలు రెచ్చగొట్టి రాక్షస ఆనందం పొందే నీఛ స్వభావం గల వ్యక్తి అన్నారు. జగన్ నాటకాలను రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జీడీసీసీబి ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బర్లీ పొగాకు చివరి ఆకు వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది
### -మంత్రి కింజారపు అచ్చెంనాయుడు భరోసా

బాపట్ల, జూన్19,ప్రభాతవార్త: నల్ల బర్లీ పొగాకు చివరి ఆకు వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి కింజారపు అచ్చెంనాయుడు భరోసా ఇచ్చారు.పర్చూరు మండలం పర్చూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన నల్ల బర్లీ



పొగాకు కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెంనాయుడు గురువారం ప్రారంభించారు.ముందుగా పర్చూరు ప్రధాన కూడలి నుంచి మార్కెట్ యార్డ్ వరకు రైతులు నిర్వహించిన ర్యాలీలో మంత్రి పాల్గొన్నారు.పుష్పాలతో ఆయనకు ఘనంగా ఆహ్వానం పలికారు. మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రం గోదామును ఆయన పరిశీలించారు.హెచ్ డి ఆర్, హెచ్ డి ఎం రకం బ్లాక్ బర్లీ పొగాకు ఒక క్వింటా ధర రూ. 12వేలు, హెచ్ డి ఎక్స్ రకం పొగాకు ఒక క్వింటా రూ.ఆరు వేలు ధరతో మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు.నల్ల బర్లీ పొగాకును రాష్ట్ర ప్రభుత్వం మొట్టమొదటిసారిగా కొనుగోలు చేస్తుందని ఆయన తెలిపారు.రైతులు రాజుగా ఉండాలి, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు గడించేలా అన్ని వనరులను రాష్ట్ర ప్రభుత్వం సమకూరుస్తోందన్నారు. రైతుల కష్టాలన్నీ తీరుస్తున్నామని, రహదారులు, నీటి ప్రాజెక్టులు అభివృద్ధి చేస్తూ రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయ రంగానికి ప్రథమ ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. 90శాతం రాయితీపై స్ప్రింక్లర్లు, బిందు సేద్యానికి సంబంధించిన యంత్రాలను పంపిణీ చేశామన్నారు.



గత ధాన్యం కొనుగోలు బకాయిలు రూ.1,650 కోట్లను చెల్లించామన్నారు. గడిచిన ఖరీఫ్, రబీ సీజన్లో రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిగా ప్రభుత్వమే కొనుగోలు చేసిందన్నారు. రైతులకు 24 గంటల్లోనే డబ్బులు చెల్లించిన ఘనత ఉందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిర్చి, మామిడి, కొబ్బరి, బ్లాక్ బర్లీ పొగాకు పంటలకు తీవ్ర సమస్య వచ్చిందన్నారు. మిర్చి ధర తగ్గకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రణాళిక బద్ధంగా మద్దతు ధరతో కొనుగోలు చేశారన్నారు. మామిడి పంటకు మద్దతు ధరను ప్రభుత్వం కల్పించిందన్నారు.వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి రాజశేఖర్ మాట్లాడుతూ రైతుల కళ్ళల్లో కన్నీరు చూడరాదనే ఉద్దేశంతో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని 20 మిలియన్ కేజీల బ్లాక్ బర్లీ పొగాకును ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. దీనికోసం నిధులను రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించాలని ఆయన సూచించారు. అధికారులంతా రైతులకు సేవ చేయాలనే దృక్పథంతో విధులు నిర్వహించాలని, రైతులు ఎదుర్కొంటున్న సంక్షోభంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రెండు రోజులకోసారి సమీక్షిస్తున్నారన్నారు.మార్క్ ఫెడ్ ఎండి మంజీర్ జిలాని సమాన్ మాట్లాడుతూ రైతులకు మేలు జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్నారు. రైతులు ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు.జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మాట్లాడుతూ రైతులు అప్పుల ఊబిలో చిక్కుకోకుండా ఆదుకోవటానికే ప్రభుత్వం ముందుకు వచ్చి బ్లాక్ బర్లీ పొగాకును కొనుగోలు చేస్తుందని దేశ చరిత్రలో రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్నారు. పొగాకు అమ్మకాలలో ఇబ్బందులు తొలగించడానికే రెండు గ్రేడ్ లుగా విభజించిందన్నారు. ప్రతి రైతు పండించిన పొగాకు ఉత్పత్తిని గ్రామస్థాయి వ్యవసాయ అధికారులు సీఎం యాప్ లో నమోదు చేస్తారు. ఆన్ లైన్ లో నమోదు చేసుకున్న రైతులు గోదాము దగ్గరకు పొగాకును ఎప్పుడు తీసుకుని రావాలి, ఎంత ఉత్పత్తి తీసుకురావాలి, ఏ సమయంలో రావాలో రైతు ఫోన్ నెంబర్ కు మెసేజ్ వస్తుందన్నారు. మెసేజ్ వచ్చినప్పుడు మాత్రమే రైతులు పంటను తెచ్చుకోవాలన్నారు. సమాచారం లేకుండా గోదాముల వద్దకు పొగాకు పంటను తీసుకువెళ్లరాదన్నారు. అనుమతి లేకుండా హెచ్ డి ఎం బ్లాక్ బర్లీ పొగాకును రైతులు సాగు చేయరాదన్నారు. కంపెనీల నోటి మాటలు నమ్మి మోసపోవద్దు, లిఖితపూర్వక ఒప్పందాలు ఉంటేనే పొగాకు పంటను సాగు చేయాలన్నారు. ప్రత్యామ్నాయ పంటలవైపు రైతులు మొగ్గు చూపాలన్నారు. పంటల సాగు విషయంలో వ్యవసాయశాఖ సిబ్బంది సూచనలు పాటించి సహకరించాలన్నారు. పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ రైతుల పరిరక్షణ ధ్యేయంగా కూటమి ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయం తీసుకుందన్నారు. చివరి రైతుకు న్యాయం జరిగేలా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పుడు కొనుగోలు సాధ్యం కాదని రైతులు అపోహ పడ్డారని, అసాధ్యాన్ని హస్త ప్రభుత్వం సుసాధ్యం చేసిందన్నారు. విదేశీ మరకద్రవ్యం అధికంగా వచ్చే బ్లాక్ బర్లీ పొగాకు పంటను ప్రభుత్వం ఆదుకుంటుందని స్పష్టం చేశారు. పొగాకు పంట అత్యధికంగా పర్చూరు నియోజకవర్గంలోని రైతులు సాగు చేశారని, వారికి ప్రభుత్వం కొండంత అండగా నిలిచిందన్నారు. తదుపరి ఏ పంట వేసుకోవాలో ప్రభుత్వ నిర్ణయం మేరకు పంటలు సాగు చేయాలన్నారు. ప్రభుత్వ ప్రణాళికతో ముందుకు సాగాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీ రావు, వేర్ హౌసింగ్ డైరెక్టర్ సురేష్ కుమార్, లేట్ క్యాప్ చైర్మన్ ఎలిక్షన్ బాబు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, మార్క్ ఫెడ్ ఏడి కరుణశ్రీ, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి రమేష్ బాబు, జిల్లా సహకార శాఖ అధికారి శ్యాంసన్, బుడ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, జిల్లా అధికారులు తదితర శాఖల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## యోగా వలన ఆరోగ్యం, మానసిక స్థితి, శరీర దారుఢ్యం

బాపట్ల,జూన్19,ప్రభాతవార్త:

యోగా వలన ఆరోగ్యం, మానసిక స్థితి, శరీర దారుఢ్యం మెరుగుపడుతుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. గురువారం, చీరాల మండలం చీరాల వాడరేవు రోడ్ లోని నగరవనంలో యోగా ఆంధ్రా కార్యక్రమమును నిర్వహించారు. యోగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, చీరాల శాసనసభ్యులు ఎం మాలకొండయ్య పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం గా ప్రపంచం అంతా జరుపుకుంటుందని అన్నారు.యోగా అత్యంత ప్రాచీనమైన భారతదేశంలో రూపొందించిన ప్రక్రియ




అని ఆయన తెలిపారు. యోగాను ఎన్నో సంవత్సరాల కిందట ఋషులు, పూర్వీకులు రూపకల్పన చేశారని ఆయన అన్నారు. దయనందిన జీవితంలో మానవులందరూ యోగాను సాధన చేస్తే వారి శరీర ఆరోగ్యం,మానసిక స్థితి సమతుల్యతతో ఉల్లాసభరితంగా ఉంటుందని అన్నారు. ఇటువంటి యోగా ప్రక్రియను భారతదేశానికే పరిమితం కాకుండా ప్రపంచానికి పరిచయం చేస్తే బాగుంటుందని,ప్రపంచమంతా యోగ పట్ల ఆకర్షితులు అవ్వటానికి అంతర్జాతీయ యోగా దినోత్సవం పనికి వస్తుందని భారత ప్రధాని నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితి కి ప్రతిపాదించారని ఆయన తెలిపారు. అందుకు ఐక్యరాజ్యసమితి ఆమోదించి జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం గా ప్రకటించిందని ఆయన తెలిపారు. జిల్లాలో యోగా కార్యక్రమాలను మే 21 నుండి జూన్ 21 వరకు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. జూన్ 21న ఆంధ్రప్రదేశ్ లో 2 కోట్ల మందితో ప్రతి జిల్లాలో, మండలంలో, గ్రామాలలో 11 అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో రామాపురం బీచ్ మరియు సూర్యలంక బీచ్ లో పెద్ద ఎత్తున 10 వేల మందితో యోగా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.చీరాల శాసనసభ్యులు ఎం. మాలకొండయ్య మాట్లాడుతూ యోగాను అలవాటు చేయడానికి ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన తెలిపారు. యోగా వలన మేలు జరుగుతుందని, ఆరోగ్యపరంగా వచ్చే సమస్యలను కొంతవరకు తగ్గించుకోవచ్చని ఆయన అన్నారు. ఈ యోగ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులపై మరియు అధికారులపై ఉందని అన్నారు. జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో భారీ ఎత్తున 5 లక్షల మందితో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో 11 అంతర్జాతీయ యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, డి ఆర్ డి ఎ పి డి శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ బి.శ్రీనివాసరావు, చీరాల రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్, జిల్లా అధికారులు, ఎన్ సి సి విద్యార్థిని విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి
### -ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్

పొన్నూరు, జూన్ 19,ప్రభాతవార్త: అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ వైద్యం చేయించుకోలేని పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఓ వరమని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి సహాయనిధికి పెద్ద ఎత్తున నిధులను సమకూర్చి ఖర్చు చేస్తుందన్నారు. ఎలాంటి ఆదరవు లేని వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో దోహదపడుతుందన్నారు.



పట్టణంలోని 25వ వార్డుకు చెందిన షేక్ ఆసిఫాకు రూ.36,327, 31వ వార్డుకు చెందిన వేమూరి నీ తా రా వం య్ య్ క్ం రూ.59,995, 9వ వార్డుకు చెందిన వడ్డాది మణికి రూ23,920, మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామానికి చెందిన ఇక్కుర్తి సామ్రాజ్యంకు రూ.18,087, కొత్తూరు శ్రీనివాసరావుకు రూ.50,524, దార్ల లక్ష్మీ స్వరాణి రూ.25,350, కొసనా శిరీషకు రూ.23,920, వడ్డిముక్కల గ్రామానికి చెందిన వద్రాణం చలపతిరావుకు రూ.23,500లు, చింతలపూడి గ్రామానికి చెందిన తుమ్మల యుగేంద్రకు రూ.20వేలు, ఉప్పరపాలెం గ్రామానికి చెందిన నక్కల జ్ఞానేశ్వరికి రూ.56,852,ముద్రబోయిన లక్ష్మమ్మకు రూ.40వేలు, దండమూడి గ్రామానికి చెందిన దామరచర్ల హనుమంతరావుకు రూ.76,800లు, బ్రాహ్మణకోడూరు గ్రామానికి చెందిన సిద్దంశెట్టి ఆదిశేషయ్యకు రూ.95,837, వెల్లలూరు గ్రామానికి చెందిన బండి కాళిదాసుకు రూ.18,819, చిన ఇటికంపాడు గ్రామానికి చెందిన దొరపల్లి సాయికిరణ్‌కు రూ.30వేలు, మాతురాజు మధుసూదనరావుకు రూ.40వేలు, వల్లభరావుపాలెం గ్రామానికి చెందిన తలశిల వెంకటేశ్వరరావుకు రూ.64,415, మునిపల్లె గ్రామానికి చెందిన తమనం మరియమ్మకు రూ.35,787అందజేశారు. మొత్తం రూ.7,40,133విలువ గల చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వచ్చే నెల 5న జరిగే లోక్ అదాలత్‌ను జయప్రదం చేయండి

పొన్నూరు, జూన్ 19,ప్రభాతవార్త: వచ్చే నెల ఐదో తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేసేందుకు బార్ అసోసియేషన్ సభ్యులు, ప్యానల్ న్యాయవాదులు, బ్యాంకు అధికారులతో సహకరించాలని స్థానిక ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి జి.రుక్మిణి కోరారు.



ఈ సందర్భంగా లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించే విధంగా కక్షిదారులను చైతన్య పరచాలని కోరారు. న్యాయవాదులు చొరవ తీసుకొని కక్షిదారులకు రాజీ మార్గంలో పరిష్కరించుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాజిసాహెబ్, ప్యానల్ న్యాయవాది మగ్బుల్‌బేగ్, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది పొందుగల జయరాజు, న్యాయవాద గుమాస్తాలు రామారావు, హేమంత్, మస్తాన్, శ్రీను, మల్లి, బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

## ఈ నెలాఖరుకు వరి విత్తనాలు సిద్ధం

పొన్నూరు, జూన్ 19,ప్రభాతవార్త: ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఈ నెలాఖరుకు అన్ని గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలలో వరి విత్తనాలు సిద్ధంగా ఉంటాయని మండల వ్యవసాయాధికారి ఆర్.వెంకటేశ్వరరావు తెలిపారు. మండల పరిధిలోని నండూరు, పెదపాలెం గ్రామాల్లో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం త్వరలో విడుదల చేసే అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి రైతులు ఈకెవైసి పూర్తి చేయించుకోవాలన్నారు. అన్ని రైతు సేవా కేంద్రాలలో బిపిటి-5204, ఎంటియు-1224 రకము విత్తనాలను కిలోకు రూ.5 రాయితీపై ఇవ్వగలమన్నారు. కౌలు రైతులు తప్పని సరిగా సీసీఆర్సీ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. భూమి యజమాని యొక్క పాసు పుస్తకము, ఫోన్ నెంబరు. కౌలు చేసే రైతు యొక్క ఆధార్‌కార్డు ఫోటో, ఫోన్ నెంబర్‌తో విఆర్వోను సంప్రదించాలన్నారు. నూరుశాతం సబ్సిడీపై జింక్ స్ప్రే చేసుకోవడానికి ప్రభుత్వం సరఫరా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్, గ్రామ వ్యవసాయ సహాయకులు బి.లక్ష్మి తులసి, బి.ప్రీతి, ఎస్.సురేష్‌బాబు తదితరులున్నారు.




## పొదుపు సంఘాలను సక్రమంగా నిర్వహించాలి

పొన్నూరు, జూన్ 19,ప్రభాతవార్త: పొదుపు సంఘాలను సక్రమంగా నిర్వహించే విధంగా ఆర్పీలు శ్రద్ధ చూపాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో ఆర్పీలకు ట్యాబ్‌లను బహూకరించారు. ఈ సందర్భంగా పొదుపు సంఘాలకు రుణాలు ఇప్పించడంలోనూ, వాటిని తిరిగి చెల్లించడంలోనూ ఆర్పీలు ప్రధాన భూమిక పోషించాలన్నారు. పొదుపు సంఘాలు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తే మరికొంత మందికి రుణాలు ఇచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. రుణాలు పొందిన పొదుపు సంఘాల మహిళలు తీసుకున్న రుణాన్ని సద్వినియోగం అయ్యే విధంగా చూడాలన్నారు. మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించాలన్నదే ప్రభుత్వం యొక్క ఉద్దేశమన్నారు. పొదుపు సంఘాలను ఏర్పాటు చేసిన ఘనత టిడిపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. పొదుపు సంఘాల ఏర్పాటులో ఆర్పీలు నిబంధనలు పాటించాలన్నారు. అవకతవకలకు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆర్పీలకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు,సిటీ మిషన్ మేనేజర్ హనుమానాయక్, లక్ష్మీనారాయణచౌదరి తదితరులున్నారు.




## షాపింగ్ కాంప్లెక్సు నిర్మాణానికి దాతలు ముందు రండి

పొన్నూరు, జూన్ 19,ప్రభాతవార్త: అంజుమన్ కమిటి ఆధ్వర్యంలో నిర్మించబోయే అంజుమన్ షాపింగ్ కాంప్లెక్సు నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని అంజుమన్ కమిటి అధ్యక్షుడు మగ్బుల్‌బేగ్ కోరారు. స్థానిక కూరగాయల వ్యాపారవేత్త షేక్ నజీర్ తన తండ్రి గౌస్ సాహెబ్ జ్ఞాపకార్థం ఒక షాపు నిర్మాణానికి ముందుకు వచ్చారు. అడ్వాన్స్‌గా రూ.లక్ష అంజుమన్ కమిటి సభ్యులకు అందజేశారు. షాపింగ్ నిర్మాణం పెద్దలందరి సహకారంతో పూర్తి అయితే పేద ముస్లీంల సంక్షేమానికి, అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటి సభ్యులు షేక్ బాజ్జి, మహమ్మద్‌గౌస్, షేక్ మౌలాలి, అబ్దుల్ మజీద్ తదితరులున్నారు.



## 27న కౌలు వేలం పాటలు



పొన్నూరు, జూన్ 19,ప్రభాతవార్త: బాపట్ల జిల్లా చుండూరు మండల పరిధిలోని చినపరిమి గ్రామంలో వేంచేసియున్న శ్రీ రాలింగేశ్వరస్వామి, బసవేశ్వరస్వామి వారి దేవాలయాలకు సంబంధించిన భూములకు ఈ నెల 27న కౌలు వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వహణాధికారి ఈమని అశోక్‌రెడ్డి తెలిపారు. చినపరిమి గ్రామంలో వివిధ సర్వే నెంబర్లలో ఉన్న భూమికి మూడు సంవత్సరాలకు సంబంధించి కౌలు వేలం పాటు నిర్వహిస్తామన్నారు. దేవాలయ కార్యాలయంలో జరిగే వేలం పాటలకు ఔత్సాహికులు పాల్గొని భూములను దక్కించుకోవాలన్నారు. పూర్తి వివరాలకు దేవాలయం కార్యాలయంలో సంప్రదించవచ్చన్నారు. పాట షరతులకు లోబడి రైతులు పాటలో పాల్గొనాలని కోరారు.

## జెండా చెట్టు ఏర్పాటును వ్యతిరేకిస్తూ స్థానికుల నిరసన
### ---మద్దతు తెల్పిన ఆర్ఎస్ఎస్, బిజెపి నాయకులు

తెనాలి, జూన్ 19 (ప్రభాతవార్త) : పట్టణంలోని బుర్రిపాలెం రోడ్డులో మధ్యలో ఉన్న జెండా చెట్టు వివాదం గత 15ఏళ్ళుఆ నలుగుతూనే ఉంది. సరిగ్గా రోడ్డు మధ్యలో ఉన్న జెండా చెట్టును తీయడానికి అధికారులు చాలా శ్రమ పడుతున్నారు. ఆ చెట్టుకు కట్టిన ముస్లిం పీర్లు లేదా జెండాలను కట్టుకోవడానికి వేరే స్థలం ఇస్తామని, ఈ చెట్టు తొలగించకపోతే చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని కొన్నాళ్ళుగా ముస్లిం సంఘాల నాయకులను, అధికారులు నాయకులు బ్రతిమిలాడుతున్నారు. ఈ సమీపంలోనే ఆచార్య నరేంద్రదేవ్ కాలనీ పేరిట నందుల పేట సమీపంలో ఎస్టీ సోదరులు ఏకలవ్య కాలనీ ఉంది. ఈ కాలనీలో ఏకలయ్య, రెల్లి సోదరులు ఎక్కువగా నివశిస్తారు. అక్కడ సమీపంలో ముస్లింలు ఎవరూ లేకపోయినా, కాలనీలో ఎలిమెంటరీ స్కూల్ పక్కనే ఉర్దూ స్కూల్ పెట్టారు. సమీపంలో మసీద్ కట్టారు. ఇప్పుడు అదే స్థలంలో అంటే ఏకలవ్య సోదరులు ఉండే ఇళ్ళ మధ్యలో మేం జెండా చెట్టు పెట్టుకుంటాం అని ముస్లింలు కొందరు దౌర్జన్యంగా అక్కడికి చేరుకున్నారు. మున్సిపల్ సిబ్బంది కూడా అక్కడ జెండా కట్టుకోవడానికి వేదిక నిర్మాణం మొదలు పెట్టారు. దీనిని వ్యతిరేకిస్తూ హిందూ చైతన్య వేదిక కార్యకర్తలు కూడా అక్కడికి చేరుకున్నారు. మా ఇళ్ళ మధ్యలో ఇలా జెండాలు పీర్లు పెడితే రేపు మేము మా మతపరమైన వినాయకచవితి, దసరా అమ్మవారి ఉత్సవాలు చేసుకుంటే వీళ్ళు అడ్డం చెప్తారని, వాళ్ళకి ఇంకెక్కడైనా స్థలం ఇవ్వండి అని స్థానిక హిందూ ఏకలవ్య యువత మహిళలు ధర్నాకు కూర్చున్నారు. ముస్లిమ్స్ ఎక్కువ ఉన్న ప్రాంతంలో పెట్టుకోవాల్సిందిగా మరియు జెండా చెట్టును వారి యొక్క మసీద్ దగ్గరలో పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ ప్రచార ప్రముఖ అవ్వారు శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర నాయకులు గాజుల వెంకయ్యానాయుడు, అడపా సంపత్‌రాయుడు, సమాజ సేవకుడు తస్నీరు శివశంకర్, జిల్లా సహ సంయోజక్ రమాదేవి, విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి రామాంజనేయులు, మరియు విహెచ్‌పి, హిందూ చైతన్య వేదిక, శివశక్తి కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్‌కు ఎంపికైన విద్యార్థులు అభినందించిన అధికారులు

కర్లపాలెం,జూన్19,ప్రభాతవార్త: ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ ఎంపికైన కర్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వినూత్న శంషాధి సుభాన సుశీలను ఎంపీడీవో శ్రీనివాసరావు ఎంఈఓలు మనోరంజని విజయ శ్రీలు అభినందించారు.అంతర్జాతీయ యోగా డే సన్నాహ కార్యక్రమాల్లో భాగంగా కర్లపాలెం జడ్పీ హైస్కూల్ గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయశ్రీ,ఉపాధ్యాయులు కాగిత ఫ్రాన్సిస్ ఉదయ్ కుమార్,నక్క సంతోష్,శ్రీనివాసరావు,సుబ్బారెడ్డి,వీర జ్యోతి,భవానీ దేవి తదితరులు పాల్గొన్నారు.



## యానిమేటర్ పై మరొక యానిమేటర్ భౌతిక దాడి

కర్లపాలెం,జూన్19,ప్రభాతవార్త: కర్లపాలెం మండలంలోని డ్వాక్రా కార్యాలయంలో గురువారం జరిగిన సంఘటన మండల ప్రజలను విస్మయానికి గురిచేసింది. అత్యంత విశ్వాసనీయ సమాచారం మేరకు పెదపులుగువారిపాలెం గ్రామానికి చెందిన యానిమేటర్ అనూష పై చింతాయపాలెం యానిమేటర్ వరలక్ష్మి విచక్షణారహితంగా దాడి చేసింది. జరిగిన విషయంపై ఆరా తీయగా గత కొంతకాలంగా పెదపులుగు వారిపాలెం గ్రామానికి వరలక్ష్మిని సిసి శివప్రభ ఇంచార్జి యానిమేటగా నియమించారు. అయితే వరలక్ష్మి కూడా గత కొన్ని నెలల క్రితమే యానిమేటగా నియమించబడ్డారు. ఆమె కూడా అసలు యానిమేటర్ పని ఎలా చేయాలో తెలియదని సహచర యానిమేట్ రులు ఆరోపిస్తున్నారు. ఇటీవల పిడి శ్రీనివాస్ కర్లపాలెం యానిమేటర్ల సమావేశం నిర్వహించినప్పుడు తన పంచాయతీ పరిధిలో జరిగిన అవకతవకలపై పెదపులుగు వారిపాలెం యానిమేటర్ అనూష పిడి శ్రీనివాస్ కు ఫిర్యాదు చేసింది.సీసీ సోమేశ్వరి గురువారం కర్లపాలెం కార్యాలయానికి విచ్చేసిన యానిమేటర అనూషపై తనకు అత్యంత సన్నిహితురాలుగా ఉంటున్న వరలక్ష్మితో దాడి చేయించింది. దీంతో అనూష గురువారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై మండల వ్యాప్తంగా చర్చ జరుగుతుంది. గతంలో ఎప్పుడు లేని విధంగా కేవలం కర్లపాలెం మండలానికి సీసీగా శివ ప్రభావ వచ్చిన తర్వాత ఇలాంటి అనైతిక సంఘటనలు జరుగుతున్నాయని పలువురి యానిమేటర్లు ఆరోపిస్తున్నారు. దీనిపై ఉన్నత అధికారులు దృష్టి సారించి వెంటనే సీసీ పై అలాగే దాడి చేసిన వరలక్ష్మి పై చర్యలు తీసుకోవాలని పలువురు లు విజ్ఞప్తి చేస్తున్నారు.

## 21న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ఎంటిఎంసీ సన్నద్ధం

మంగళగిరి,జూన్ 19,ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర 2025 కార్యక్రమంలో కీలకఘట్టమైన జూన్ 21వ తేదిన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ సన్నద్ధమైంది.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జూన్21న విశాఖపట్నంలో రికార్డు స్థాయిలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రధానమంతి నరేంద్రమోడీ పాల్గొంటున్న నేపధ్యంలో లక్షకు పైగా వేదికల్లో ఒకేసారి యోగాసాధన చేసి గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం



పొందేందుకు ఆదేశాలు జారీ చేశారు.ఈ క్రమంలో ఎంటిఎంసీ పరిధిలోని 65సచివాలయాల్లో 265వేదికల్లో ఈ నెల 21వ తేది ఉదయం 6నుంచి 8గంటల వరకు ఏకకాలంలో ఆయా సచివాలయాల పరిధిలోని స్థానిక ప్రజలను మమేకం చేస్తు పెద్దఎత్తున యోగా సాధన చేయాలని కమీషనర్ ఎస్.అలీంబాషా ఆదేశించారు.ఈ మేరకు గురువారం సాయంత్రం నగరపాలక సంస్థ సమావేశమందిరంలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.సమావేశంలో అడిషనల్ కమీషనర్ కె.శకుంతల,డిప్యూటీ కమీషనర్ బి.శ్రీకాంత్,ఎస్ఈ బి.శ్రీనివాసరావు,హార్టకల్చర్ ఏడి రామారావు,డీఈలు రమేష్,రాము,ఏఈలు,నోడల్ అధికారులు,మెప్మా సీఎంఎంలు,సీవోలు,నగరపాలక సంస్థ సిబ్బంది,సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్బంగా కమీషనర్ ఆలీంబాషా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమం త్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు స్థానిక ఎమ్మెల్యే,రాష్ట్ర విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు యోగాంధ్ర-2025లో భాగంగానే మే 21నుంచి జూన్ 21వరకు యోగా మాసంగా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందేనన్నారు.ఈ క్రమంలో చారిత్రక,వారసత్వ ప్రదేశాలైన ఉండవల్లి గుహలు,శ్రీపానకాల లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ ప్రాంగణం,ఎకో పార్కులో సమిష్టి కృషితో యోగా ప్రత్యేక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించామని కమీషనర్ పేర్కొన్నారు.ఇదే స్ఫూర్తితో ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్బంగా ఆరోజు ఉదయం 6నుంచి 8గంటలకు నిర్ధేశిత 265వేదికల్లో యోగా సాధనలో నగరప్రజలు విశేషంగా పాలుపంచుకునేలా అందరూ కృషి చేయాలని,ప్రత్యేకించి ఆయా నోడల్ అధికారులు పక్కా ప్రణాళికతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

యోగా రాష్ట్రస్థాయి పోటీల్లో ఎంటిఎంసి నుంచి పాల్గొన్నవారిలో వడ్డేశ్వరం గ్రామానికి చెందిన కె.జయలక్ష్మి సీనియర్ సిటిజన్ విభాగంలో యోగా వ్యాసరచనలో ప్రథమస్థానం, 10-18సంవత్సరాల వయస్సు గ్రూపులో తాడేపల్లికి చెందిన ధీరజ్ శ్రీకృష్ణ యోగాసనాల్లో ప్రథమస్థానం,19-35సంవత్సరాల వయసు విభాగంలో మంగళగిరికి చెందిన జె.కిరణ్‌కుమార్ యోగా ఫోటోగ్రఫీ విభాగంలో తృతీయస్థానం సాధించడం మన నగరపాలక సంస్థకు గర్వకారణమన్నారు.ఇదే స్ఫూర్తితో ఎంటిఎంసి పరిధిలో 21న నిర్వహించే యోగా సాధన కార్యక్రమంలో ఆయా సచివాలయాల పరిధిలో నగరప్రజలు,ప్రజాప్రతినిధులు, అధికారులందరూపాల్గొనేలా నోడల్ అధికారులు కృషిచేయాలని కమీషనర్ అలీంభాషా కోరారు.

## మాగాణీ భూములలో వ్యవసాయపనులు ప్రారంభించిన రైతులు

కొల్లిపర,జూన్ 19 ప్రభాతవార్త: వాతావరణం అనుకూలంగా ఉండటంతో మండల గ్రామాలలో ముమ్మరంగా వ్యవసాయపనులు ప్రారంభమయ్యాయి.ముందుగా కౌలురైతులు భూముల కౌలు ధరలు కాయపరచుకుని సాగు సిద్దం అవుతున్నారు.రైతులు పొలాలలో మొక్కజొన్న మోడు ఏరివేయటం,సేంద్రియ ఎరువులైన పశువుల ఎరువులు చిమ్మించటం,దుక్కులు చేయించటం వంటి పనులతో రైతులు బిజీబిజీగా ఉన్నారు.నాణ్యమైన వరి విత్తనాలు ఎంపిక చేసుకుంటున్నారు.ముందుగా



ఈ ప్రాంతంలో భూములకు సూటు అయ్యే మంచి దిగుబడులు సాధించి పెట్టే విత్తనాలను ఎంపిక చేసుకుని కొనుగోలు చేస్తున్నారు.కొందరు రైతులు దూర ప్రాంతాల నుంచి కొత్త వెరైటీలను తెచ్చుకుంటున్నారు.మండలంలోని అత్తోట,కుంచవరం, దంతలూరు, మున్నంగి, వల్లభాపురం, అత్తలూరువారిపాలెం, పిడపర్రు,కొల్లిపర,తూములూరు,దావులూరు,జెముడుబాడు గ్రామాల పరిధిలో రైతులు ఎక్కువుగా వరిసాగు చేస్తుంటారు.రైతులు కాలవల ద్వారా వచ్చే నీరు కోసం ఎదురు





చూస్తున్నారు.ఇదేవిధంగా కొల్లూరు మండలంలోని ఎక్కువ గ్రామాలలో మెట్టపంటలు సాగుబడిలో ఉన్నప్పటికీ చిలుమూరు. ఈపూరు, దోనేపూడి,క్రాప,రావికంపాడు,ముసలిపాడు,అనంతవరం గ్రామాలలోని మాగాణీ భూములలో వెదసాగు చేసేందుకు రైతులు సిద్ధమయ్యారు.

## పరిపాలనాదక్షత కల్గిన నేత రాహుల్ గాంధీ

తెనాలి, జూన్ 19 (ప్రభాతవార్త) : పరిపాలనా దక్షత, నిజాయితీ, నిబద్ధత కలిగిన నాయకుడు రాహుల్‌గాంధీ అని తెనాలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ చందు సాంబశివుడు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్‌గాంధీ పుట్టినరోజు సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు డాక్టర్ చందు సాంబశివుడు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి పళ్ళు పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ చందు సాంబశివుడు మాట్లాడుతూ రాహుల్‌గాంధీ ప్రశ్నలకు బీజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పలేని పరిస్థితిలో ఉందని, ముఖ్యంగా ఆపరేషన్ సింధూర్ విషయంలో



రాహుల్‌గాంధీ ప్రభుత్వ నిర్ణయానికి మద్దతు పలికారని, దేశభద్రత, రక్షణకు ప్రభుత్వానికి పలు సూచనలు చేశారని, కానీ విదేశాంగ విధానంలో బిజెపి ప్రభుత్వం విఫలమైందని, డాక్టర్ సాంబశివుడు విమర్శించారు. అంతే కాకుండా కేంద్ర ప్రభుత్వం అసత్యాలు పలికిందన్నారు. దేశరక్షణ విషయంలో కాంగ్రెస్ పార్టీ రష్యాని నమ్ముకుంటే నేటి కేంద్ర ప్రభుత్వం అమెరికాని నమ్ముకుందని, ఐనా అమెరికా పాకిస్తాన్‌కు మద్దతు తెలిపిందని, దీనిని బట్టిచూస్తే బిజెపి యొక్క విదేశాంగ విధానాన్ని రాహుల్‌గాంధీ ఎండగట్టారని సాంబశివుడు పేర్కొన్నారు. ఈ దేశాన్ని రక్షించేది కాంగ్రెస్ పార్టీ అని రాహుల్‌గాంధీ నాయకత్వంలో కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని డాక్టర్ సాంబశివుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గుర్రపు ద్వారకా శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు కర్లపూడి బుల్లియ్య, పెనుగొండ శివకుమార్, భీమా రమేష్, కోటేశ్వరరావు, శివ, సత్యనారాయణ, కార్తీక్, వీరస్వామి, వెంకటేశ్వర్లు, శ్రీను, మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీకి తరలిన మాజీ ప్రధానుల విగ్రహాలు

తెనాలి, జూన్ 19 (ప్రభాతవార్త) : భారత మాజీ ప్రధాన మంత్రులు దివంగత అటల్ బీహారీ వాజ్‌పాయ్, పీవి నరసింహారావుల కాంస్య విగ్రహాలు, పట్టణంలోని ప్రముఖ శిల్పశాల సూర్యశిల్పశాల నుంచి గురువారం దేశ రాజధాని ఢిల్లీకి తరలివెళ్ళాయి. పీవీ నరసింహారావు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పేరు మీద ప్రతి సంవత్సరం ఒక ప్రముఖ వ్యక్తికి అవార్డును బహుకరిస్తున్నారు. అలాగే ఈ సంవత్సరం అవార్డును జూన్ 28వ తేదిన భారతరత్న అటల్ బీహారీ వాజ్‌పాయ్‌కి ఇవ్వనున్నారు. కానీ అటల్ బీహారీ వాజయ్‌పాయ్ లేనందు వలన ఆయన తరపున ఈ అవార్డును



భారతీయ జనతా పార్టీ నాయకులు పద్మభూషణ్ అవార్డు గ్రహీత మరియు భారతీయ జనతా పార్టీ, మాజీ జాతీయ అధ్యక్షులు మురళి మనోహర్‌జోషి అందుకోనున్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొననున్న ఈ కార్యక్రమంలో ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ భవన్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆడిటోరియంలో నిర్వహించనున్నారని సూర్య శిల్పశాల అధినేత ప్రముఖ శిల్పి, కళారత్న కాటూరి వెంకటేశ్వరరావు ఆయన కుమారుడు కాటూరి రవిచంద్రలు తెలిపారు. ఈ కార్యక్రమానికి వేదికకు ఇరువైపులా పెట్టేందుకు మాజీ ప్రధానుల విగ్రహాలను తమకు ఆర్డర్ ఇవ్వడం జరిగిందని, అలాగే ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులకు ఇచ్చేందుకు పీవి నరసింహారావు మీనియేచర్ విగ్రహాల మెమొంటోలను కాటూరి శ్రీహర్ష త్రీడి టెక్నాలజీతో తయారు చేశారని, ఢిల్లీలో జరిగే భారీ కార్యక్రమానికి తాము తయారు చేసిన విగ్రహాలను తీసుకెళ్ళడం పట్ల కాటూరి శిల్పశాల అధినేత కాటూరి వెంకటేశ్వరరావు ఆయన కుమారులు, యువ శిల్పులు, రవిచంద్ర, శ్రీహర్ష తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు.

## కలకలం రేపిన జంట వృద్ధుల హత్యలు

తెనాలి, జూన్ 19 (ప్రభాతవార్త) : పట్టణంలో జంట వృద్ధుల హత్యలు కలకలం రేపుతోంది. మూడవ పట్టణ పరిధిలోని చినపరిమిరోడ్డు ద్వారాకా నగర్‌లో నివాసముంటున్న వియ్యపురాళ్ళు దాసరి రాజేశ్వరి (65) పెట్ట అంజమ్మ (75)గురువారం దారుణ హత్యకు గురయ్యారు. మృతురాళ్ళు తలపై తీవ్ర గాయాలతో ఇంట్లో పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మృతురాళ్ళ ఒంటిపై నగలు అపహరణకు గురైనట్లు పోలీసులు గుర్తించారు. మధ్యాహ్నం 11.30గంటల సమయంలో గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ఓ మహిళ ఆటోలో వచ్చి వెళ్ళినట్లు స్థానికులు తెలిపారు. కేసు నమోదుచేసుకున్న త్రీటౌన్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. దగ్గర్లో ఉన్న సీసీ ఫుటేజీ ఆధారంగా నిందితుల ఆచూకీ కనిపెడతామని సిఐ రమేష్‌బాబు తెలిపారు.





## వెస్ట్ సైడ్ కాల్వలో కొనసాగుతున్న పూడిక తీత పనులు


తెనాలి, జూన్ 19 (ప్రభాతవార్త) : ఖరీఫ్ సాగు కాలం మొదలుకానున్నది. ఈ తరుణంలో సాగుకు కాల్వలను అధికారులు శుద్ధి చేయించి కాల్వల మరమ్మత్తులు చేస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో అమృతలూరు, తెనాలి, దుండూరు, పెదపూడిపాలెం, పొన్నూరు మండలంలోని కొన్ని గ్రామాలకు, భట్టిప్రోలు వేల ఎకరాలకు అందించేందుకు ప్రధానంగా ఉన్న వెస్ట్ సైడ్ కాల్వ ఖుభిత, పూడికతీత పనులను మంత్రి నాదెండ్ల మనోహర్, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ సూచనలతో అధికారులు శ్రీకారం చుట్టారు. గత 7 రోజుల క్రితం నుండి కాల్వ ఖుభిత, పూడిక తీత పనులు దుగ్గిరాల వద్ద ప్రారంభించారు. ఈ పనులను కూచిపూడి సాగునీటి సంఘ కమిటీ ప్రెసిడెంట్ కొరటాల లీలాసాయి చేయిస్తున్నారు. గురువారం ఆ కాల్వ పూడికతీత పనులను తెనాలి పట్టణ ప్రాంతంలో ఆలపాటి రాజేంద్రప్రసాద్ వారధి వద్ద నుండి ప్రారంభించి యడ్ల లింగయ్య స్టేట్ బ్యాంక్ ప్రాంతం నుండి కాల్వ దిగువకు కొనసాగించారు. రెండు ప్రొక్లయినర్లతో పూడికతీత పనులను కొరటాల లీలాసాయి చేయిస్తుండగా సంబంధిత అధికారులు పనులు పర్యవేక్షిస్తున్నారు. ఈ మేరకు గురువారం కొరటాల లీలాసాయి వివరాలు తెలియజేస్తూ కాల్వ ద్వారా మహారుపు ఐదు మండలాలలోని వేల ఏకరాలకు సాగు నీరు అందుతుండటంతో పాటు కొన్ని గ్రామాలలో త్రాగునీరే అవసరాలను సైతం ఈ కాల్వ నీరు ఆధారంగా ఉందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ కాలంలో ఈ కాల్వలో కనీసం తూటి ఆకును సైతం తొలగించలేదని తెలిపారు. వైసీపీ చేసిన నిర్లక్ష్యం కారణంగా ఈ కాల్వ నీటిని సాగుకు వినియోగించుకునే అమృతలూరు మండలం గ్రామాల రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని తెలిపారు. పూడిక ఎక్కువగా ఉన్నందున పనులు నిదానంగా జరుగుతున్నాయని తెలిపారు. పట్టణ ప్రాంతంలో కాల్వకు రెండు వైపులా ఆక్రమణలు ఉండటంతో కాల్వలో తీసిన పూడిక మట్టిని కాల్వ అంచులపై వేసేందుకు అవకాశం లేకుండా పోయిందని, పూడిక మట్టిని మరో ప్రాంతానికి తీసుకువచ్చి కాల్వ అంచులపై వేయాల్సి వస్తుందని చెప్పారు. ఈ కాల్వ పనులు నిర్వహించేందుకు అనుమతులు ఇచ్చిన మంత్రి మనోహర్ వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌లకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. కాల్వ పూడికతీతపై రైతులు సైతం సంతోషంగా ఉన్నారని వెల్లడించారు.



## రోడ్డు నిర్మాణంపై కూటమి నేతలు అవాస్తవాలు

### ---మాజీ ఎమ్మెల్యే శివకుమార్

తెనాలి, జూన్ 19 (ప్రభాతవార్త) : తెనాలి-విజయవాడ రోడ్డు నిర్మాణంపై కూటమి నేతలు అవాస్తవాలు మాట్లాడుతున్నారని మాజీ శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ ధ్వజమెత్తారు. గురువారం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెనాలి నుండి విజయవాడ రహదారికి తన హయాంలో రెండు లక్షల అరవైనాలుగు వేల రూపాయలు మంజూరు అయ్యాయని, కానీ అనివార్య కారణాల వల్ల రోడ్డు నిర్మాణం చేయలేకపోయామని శివకుమార్ పేర్కొన్నారు. నేను శాసన సభ్యుడిగా ఉన్న మొదటి సంవత్సరంలోనే అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వద్ద ఈ రోడ్డు నిర్మాణం గురించి ప్రస్తావించాను. నా హయాంలో రోడ్డు వేయలేకపోయాను దానిని అంగీకరిస్తున్నాను, నేను నిజాలే మాట్లాడతాను, అబద్దాలు ఆడ్డాడను, ఉన్నది ఉన్నట్లే మాట్లాడతా ఎందుకంటే నేను ఇక్కడి వాడిని ఇక్కడే ఉంటా అయారం, గయారం లాంటి వాడిని కాదు, కానీ నేడే కూటమి నేతలు తెనాలి-విజయవాడ రోడ్డు తామే పూర్తి చేస్తామని బీరాలు పలుకుతున్నారని, వాస్తవానికి ఆ రోడ్డు తెనాలి నియోజకవర్గ కూచిపూడి నుండి చింతలపూడి నుండి రాష్ట్ర మంత్రి లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరి నియోజకవర్గ పరిధిలోదని, తెనాలి శాసన సభ్యుడు రాష్ట్ర మంత్రి మనోహర్ వేయించిన రోడ్డు కాదని, దానికి తెనాలి నియోజకవర్గ కూటమి నేతలు తమ నేత నాదెండ్ల మనోహర్ చొరవతో రోడ్డు నిర్మించినట్టు గొప్పలు చెప్పుకుంటున్నారని ఆయన దుయ్యబట్టారు. వాస్తవానికి చింతలపూడి నుండి పట్టణంలోని వివేకా కాలేజీ వరకు రోడ్డు అధ్వానంగానే ఉందని, ఈ విషయం ప్రతిరోజు విజయవాడ-తెనాలి మధ్య తిరిగే మనోహర్ కి తెలియదా ఈ విషయంపై చర్చకు సిద్ధమా అని అన్నారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి జగన్ అంటే నమ్మకం చంద్రబాబు అంటే మోసం అనే పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని, తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కోట్లాది రూపాయల సంక్షేమ పథకాలు ప్రజలకు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## జాయింట్ ఎల్‌పిఎమ్ సమస్య పరిష్కారానికి జూన్ 30 గుడువు ముగింపు

యడ్లపాడు, జూన్ 19, ప్రభాతవార్త : జాయింట్ ఎల్‌పిఎమ్ నెంబర్లపై మండల, సచివాలయ సర్వేయర్ సిబ్బందికి గురువారం అవగాహన కార్యక్రమాన్ని డివిజనల్ సర్వేయర్ శ్రీనివాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పధకాలకు సంబంధించి అర్హత సాధించ లేకపోతున్న వారిని గుర్తించి వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని, జాయింట్ ఎల్‌పిఎమ్ ద్వారా అధిక విస్తీర్ణాలు కలిగి ఉండటంతో వారు పధకాల లబ్ది పొందలేక పోతున్నారన్న ఉద్దేశంతో ప్రభుత్వం జూన్ 30వ తేది లోపు జాయింట్ ఎల్‌పిఎమ్ సమస్యలను రైతుల నుండి నామినల్ చార్జీ 50రూపాయలు కట్టించుకొని పరిష్కరించాలని అదేశించటం జరిగిందన్నారు. ఇందులో భాగంగా సిబ్బందికి అవగాహన నిర్వహించుతున్నామని, డివిజనల్ స్థాయిలో జాయింట్ ఎల్‌పిఎమ్ నెంటర్లు కలిగిన వారు 6416మంది ఉన్నారని, ఇందులో యడ్లపాడు మండలంలోనే అధికంగా 1872మంది ఉన్నారని, వీరందరిచేత సచివాలయాలలో అర్జీలు అందజేయించి వీరి సమస్యను శాశ్వతంగా పరిష్కరించటం జరుగుతుందన్నారు. ఇవి ఎక్కువగా రీ సర్వే జరిగిన మండలాలలోనే అధికంగా ఉండటం జరిగిందన్నారు. కావున రైతులు గమనించి వెంటనే మీ స్థానిక సచివాలయాలలో అర్జీలను అందజేయాలని కోరుతున్నామన్నారు.



## పెండింగ్ సమస్యల పై అధికారులు దృష్టిసారించాలి : తహాశీల్దార్

యడ్లపాడు, జూన్ 19, ప్రభాతవార్త : మండలంలోని వివిధ గ్రామాలలో పెండింగ్ ఉన్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని తహశీల్దార్ విజయశ్రీ పేర్కొన్నారు. తహాశీల్దార్ కార్యాలయంలో గురువారం అధికారులతో అమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అమె వివరిస్తూ రైస్ కార్డుల జారీ, పిజిఅర్ఎస్, సిసిఅర్సి కార్డులు జారీ, నీటి తీరువా వసూలు, ప్రస్తుతం ప్రభుత్వం కల్పించిన వెసులుబాటు మేరుకు అన్ని గ్రామాలలో జాయింట్ ఎల్‌పిఎమ్ నెంబర్ల సబ్‌డివిజన్‌లు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటి తహాశీల్దార్ అనురాధ, అర్ఐ సుబ్బారావు, సర్వేయర్ సురేంద్రనాద్, విఅర్‌వోలు, సర్వేయర్‌లు పాల్గొన్నారు.



## పుట్టకోట మాజీ సర్పంచ్ అంకారావు మృతి

యడ్లపాడు, జూన్ 19, ప్రభాతవార్త : మండల పరిధిలోని కొత్తపాలెం మాజీ సర్పంచ్ కాకర్లపూడి అంకారావు గురువారం ఉదయం తుది శ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకొని వారి స్వగృహం వద్ద ఉన్న అంకారావు పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్. అయన కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు. మృతికి గల కారణాలను అడిగి తెల్సుకున్నారు. అంకారావు మృతికి పలువురు తమ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు. మర్రితోపాటు గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ మానం సాంబయ్య, పి గురవయ్య, పోతురాజు పెద్ద అంజయ్య, యంద్రపల్లి వెంకటరావు, కాకర్లపూడి మాధవరావు, భద్రయ్య, దుర్గారావు, శివరామకృష్ణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





..అంకారావు మృతికి నివాళులు అర్పించిన విడదల రజని : మండల పరిధిలోని కొత్తపాలెం గ్రామ మాజీ సర్పంచ్ కాకర్లపూడి అంకారావు మృతి చెందిన విషయం తెల్సుకున్న వైయస్‌అర్ పార్టీ నాయకురాలు మాజీ మంత్రి విడదల రజని గురువారం అయన గృహానికి వెళ్ళి అంకారావు పార్థీవ దేహానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు. అమెతోపాటు మండల వైకాపా పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## ఎస్టీ కాలనీలో నూతన బోరు ఏర్పాటు

యడ్లపాడు, జూన్ 19, ప్రభాతవార్త : యడ్లపాడు గ్రామంలోని ఎస్టీ కాలనీలో నూతన బోరు ఏర్పాటుకు గురువారం అంకురార్పణ గావించారు. ఇందులో భాగంగా బోరు వేసేప్రాంతాన్ని గుర్తించి అక్కడ కొబ్బరికాయలు కొట్టారు. కాలనీలో నీటి ఎద్దడి నివారణలో భాగంగా నూతన బోరును చిలకలూరిపేటకు చెందిన స్వచ్ఛంద సంస్థ అసిస్ట్ మరియు గ్రామ పెదనందిపాడు మేజర్ కాల్వ నీటి సంఘం అధ్యక్షుడు పోపూరి రాఘవ సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడివో వి హేమలతాదేవి, అసిస్ట్ డైరెక్టర్ జాష్టి రంగారావు. కృష్ణహరీష్, తెదెప నేతలు పోపూరి రాఘవయ్య, వెంటక రత్తయ్య, గోనుగుంట్ల శ్రీనివాసరావు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



## నేడు పొగాకు కొనుగోలు కేంద్రం ప్రారంభం..

యడ్లపాడు, జూన్ 19, ప్రభాతవార్త : మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామ సమీపంలో ఉన్న స్పైసెస్ పార్కులో శుక్రవారం నుంచి జిల్లా స్థాయిలో పొగాకు కొనుగోళ్ల ప్రారంభిస్తున్నట్లు జిల్లా మార్క్‌ఫెడ్ డీఎం నరసింహారెడ్డి తెలిపారు. స్పైసెస్ పార్కులోని స్టేట్ వేర్ హౌసింగ్ కార్పోరేషన్ గోడౌన్‌లను గురువారం అయన సందర్శించారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ రైతు సేవా కేంద్రాల్లో సీఎం యాప్‌లో రైతులు నమోదు చేసుకున్న రైతుల పొగాకు వారికిచ్చి షెడ్యూల్ ప్రకారం కొనుగోలు చేస్తామన్నారు. దిగుబడి తేమ 20శాతం లోపు, బేల్ బరువు 25కిలోల నుండి 150కిలోల లోపు ఉండేలా చూసుకోవాలన్నారు. రవాణా ఖర్చులు రైతులే భరించాలన్నారు. నాణ్యమైన పొగాకు ధర కేజీ 120, తక్కువ నాణ్యత పొగాకు ధర 60రూపాయలుగా నిర్ణయించినట్లు చెప్పారు. దిగుబడిని తప్పనిసరిగా గ్రేడింగ్ చేసుకుని తీసుకురావాలని, లేకుంటే తక్కువ ధరలను వేస్తామన్నారు. చవుడు భూముల్లో పండించిన పొగాకులో నికోటిన్ లేనందున కొనుగోలు చేయమన్నారు. ముందుగా తిమ్మాపురంలోని జీపీఐ కంపెనీ ఫ్లాట్ ఫారంను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా పొగాకు కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జీ బి మురళీకిషోర్, జిల్లా వ్యవసాయ అధికారి ఐ మురళి, జిల్లా వనరుల కేంద్రం డీడీఏ శివకుమారి, ఏడీఏ మస్తానమ్మ, ఏవో హరిప్రసాద్ పాల్గొన్నారు.



## నేడు మెటల్ క్వారీల పరిశీలన చేయనున్న రెవెన్యూ, మైనింగ్ అధికారులు

యడ్లపాడు, జూన్ 19, ప్రభాతవార్త : మండల పరిధిలోని వంకాయలపాడు, యడ్లపాడు గ్రామాల పరిధిలో ఉన్న మెటల్ మైనింగ్ కార్వీలను పరిశీలన నిమిత్తం డివిజనల్ అర్‌డివో మధులత, మైనింగ్ ఎడి నాగిణి, పంచాయితీ రాజ్ అధికారులు రావటం జరుగుతుందని తహశీల్దార్ జె విజయశ్రీ తెలిపారు. మెటల్ క్వారీలపై ఉప్పరపాలెం గ్రామస్థుల ఫిర్యాదు చేయటం జరిగిందని, వారి ఫిర్యాదు అధారంగా పరిశీలన చేయటం జరుగుతుందన్నారు.

### లాసెట్‌లో భవ్యశ్రీ ప్రతిభ



అమరావతి, జూన్ 19, ప్రభాతవార్త: ఎపి లాసెట్, ఎపి పిజీఎల్‌సెట్ -2025లో జగ్గయ్యపేటకు చెందిన సంకా భవ్యశ్రీ విశేష ప్రతిభ కనబర్చింది. ఈ పరీక్షలో ఆమె 98 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 22వ ర్యాంకు కైవసం చేసుకుంది. జగ్గయ్యపేటకు చెందిన సంకా శ్రీనివాసరావు కుమార్తె అయిన భవ్యశ్రీ ఇంటర్ విద్యను మహర్షి ఒకేషనల్ కాలేజీ, కంచికచర్లలో పూర్తి చేసుకుంది. తాజాగా జరిగిన పోటీ పరీక్ష ఎపి లాసెట్‌లో 22వ ర్యాంకును సాధించింది. ఈసందర్భంగా భవ్యశ్రీ మాట్లాడుతూ, న్యాయవాద వృత్తిలో ప్రజలకు తన వంతు న్యాయం చేయాలనేది తన ఉద్ధేశ్యమని తెలిపింది.

## లోతట్టు,కొండవాలు ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న ఆఫీసర్లకు డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ శిక్షణనివ్వాలి

విజయవాడ కార్పొరేషన్,జూన్ 19,ప్రభాతవార్త: ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీషా ఆదేశాల మేరకు లోతట్టు ప్రాంతాలు,కొండవాలు ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న ఆఫీసర్లకు డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ ట్రైనింగ్‌ను నిర్వహించాలని ఇన్‌ఛార్జి కమీషనర్ చంద్రశేఖర్ ఆదేశించారు.2024 ఆగస్టు,సెప్టెంబరు నెలల్లో భారీ వర్షాలు సంభవించి,వరదలు వచ్చినందున,ఈ సంవత్సరం ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ప్రజలకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉద్యోగులకు ఈ శిక్షణను ఇవ్వాలన్నారు. అందులో భాగంగా ఫస్ట్ ఎయిడ్ సెర్చ్ అండ్ రెస్క్యూ,ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్,ఎమర్జెన్సీ ఫీడింగ్ అండ్ వెల్ఫేర్,కమ్యూనికేషన్ అండ్ డామేజ్ అసిస్టెంట్ తదితర అంశాలతో కూడిన ట్రైనింగ్ ప్రతి వార్డు అధికారికి ఇవ్వాలని ఆదేశించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న గ్రామ,వార్డు సచివాలయ సిబ్బందికి ఈ శిక్షణనందించాలన్నారు. నగరపాలక సంస్థలోని 23 లోతట్టు ప్రాంతాలు,వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను అప్రమత్తం చేయాలని, జోనల్ కమీషనర్లు,తమ తమ పరిధిలో గల లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వారి సిబ్బందితో మాక్ డ్రిల్ కార్యక్రమాలు నిర్వహించి,వరదలు,భారీ వర్షం కురిసినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు ముందుగానే నిర్ధారించుకోవాలన్నారు. ఇందిరా కాలనీ,రామకృష్ణాపురం,ఉడా కాలనీ,రాజరాజేశ్వరీపేట,ఆంధ్రప్రభ కాలనీ, మధ్యకట్ట,ఎల్బీఎస్‌నగర్,లూనా సెంటర్,నందమూరి నగర్,అజిత్ సింగ్‌నగర్,సుబ్బరాజునగర్, దేవినగర్,పటేల్ నగర్,జ్యోతినగర్,ఊర్మిళానగర్,పాత రాజరాజేశ్వరీపేట,మిల్క్ ప్రాజెక్ట్ ఏరియా, రాజరాజేశ్వరినగర్,మహానాడు రోడ్డు,బ్యాంక్ కాలనీ,ఏపీఐఐసీ కాలనీ,కృష్ణలంక,రామలింగేశ్వరనగర్ ప్రాంతాలు,లోతట్టు ప్రాంతాలుగా గుర్తించారు. అక్కడున్న ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## రాష్ట్ర జనాభాలో 25శాతమైనా నిత్యం యోగా చేయాలన్నదే యోగాంధ్ర లక్ష్యం : మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట,జూన్19,ప్రభాతవార్త: రాష్ట్ర జనాభాలో 25శాతమైనా నిత్యం యోగా చేయాలన్నదే యోగాంధ్ర లక్ష్యమని, ఈనెల 21వతేదిన విశాఖపట్నం ఆర్‌కె బీచ్ వద్ద కనీవినీ ఎరుగని విధంగా జరిగే యోగాంధ్ర వేడుకలు గిన్నీస్ రికార్డ్‌లోకి ఎక్కడం ఖాయమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఆర్‌కె బీచ్‌లో జరుగుతున్న యోగాంధ్ర నిర్వహణ ఏర్పాట్లు, ప్రధాన వేదిక నిర్మాణ పనులను గురువారం ప్రత్తిపాటి పరిశీలించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిర్ధేశకత్వం, ముఖ్యమంత్రి



చంద్రబాబు సారథ్యంలో జరుగుతున్న యోగాంధ్ర కార్యక్రమం చరిత్రలో నిలిచిపోతుందని ప్రత్తిపాటి తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమానికి సంబందించిన అన్ని ఏర్పాట్లు పూర్తిఅయ్యాయని, అధికారులతో కలసి ఆర్‌కె బిచ్‌నుంచి భీమిలి బీచ్‌వరకు జరుగుతున్న పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రధాని మోదీ హాజరవుతున్నందున అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసిందని, యోగాంధ్ర వేడుకలలో పాల్గొనటానికి రిజిస్ట్రేషన్ చేయించుకున్న ప్రతి ఒక్కరికి క్యూఆర్‌కోడ్ కేటాయించిందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రతి ఒక్కరూ అధికారుల సూచనలు పాటించాలన్నారు. నిత్యం యోగా చేస్తే ఒత్తిడి, ఆందోళనలు లేని ప్రశాంతమైన జీవితం గడపవచ్చునని ప్రత్తిపాటి చెప్పారు. 75ఏళ్ల వయసులో చంద్రబాబుయువకుడిలా, ఉత్సాహంగా పనిచేయడానికి కారణం యోగానే అని ప్రత్తిపాటి వివరించారు. మనస్సును, బుద్ధిని, శరీరాన్ని నియంత్రించే ఆద్భుత పురాతన ప్రక్రియ యోగా అని, భారతీయ సంప్రదాయంలో యోగా ఒక భాగమని ఆయన తెలిపారు. ఉరుకుల, పరుగుల జీవితంలో తాము ఏం కోల్పోతున్నామో చాలా మందికి తెలియటంలేదని, యోగా, ధ్యానం వంటిద్వారా వెలకట్టలేని ఆరోగ్యాన్ని పొందవచ్చునన్న నిజాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు. రోజు యోగా చేసేవారు ఒకరోజు చేయకపోయినా ఏదో కోల్పోయినట్లుగా భావిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటి వెంట విజయభాస్కర్, డాక్టర్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్రతో ప్రపంచ రికార్డు



చిలకలూరిపేట,జూన్19,ప్రభాతవార్త: యోగాతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని, సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కోకన్వీనర్ పెంటేల బాలాజీ అన్నారు. గురువారం ఆయన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని వివరించారు. ఇందులో బాగంగానే ఈనెల 21వ తేదిన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విశాఖపట్నం కేంద్రంగా, రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమం ద్వారా పలు ప్రపంచ రికార్డులు సాధించడంతో పాటు ఎపిని దేశంలో మొదటిస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్రమోడీ పాల్గొనడం విశేషమని అన్నారు. జీవితంలో ఎదురయ్యే ఒత్తిడులను ఎదుర్కొనేందుకు యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని బాలాజీ తెలిపారు.

## టెల్సా(యుఎస్ఎ)కి చెందిన సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

చిలకలూరిపేట,జూన్19,ప్రభాతవార్త: తెలుగు సొసైటీ ఆఫ్ అమెరికా (క్యాలిఫోర్నియా) వారి ఆధ్వర్యంలో మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్ధిని, విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమం గురువారం మండల విద్యావనరుల కేంద్రం నందు నిర్వహించారు. వీటిని టెల్సా అధ్యక్షులు మల్లిక్ కేశవరాజు, మాజీ అధ్యక్షులు మురళీ చందూరి, ఎగ్జిక్యూటివ్ కమిటి సభ్యులు పాపారావు రాళ్లబండి మూర్తి దాతృత్వంతో పంపిణీ చేస్తున్నట్లు చిలకలూరిపేట మండల విద్యాశాఖ అధికారి ఎ శ్రీనివాసరావు, యంఈఓ2 వివిఎస్ రత్నకళలు తెలిపారు. వీటిని మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు యంఈఓలు అందచేశారు. ప్రతినిధులు మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలలలో చదివే విద్యార్థులకు కూడా త్వరలో నోట్‌బుక్స్ అందచేస్తామని తెలియచేశారు. ఈ సందర్భంగా యంఈఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ జన్మనిచ్చిన తెలుగు గడ్డపై పేద విద్యార్థులకు సహాయం చేసేటువంటి మంచి మనసున్న టెల్సా కంపెనీ సభ్యులందరికి హృదయపూర్వక అభినందనలు తెలియచేశారు. మండలంలో ప్రభుత్వ పాఠశాలల విద్యాభివృద్ధికి వారి కృషిని అభినందించారు. ఈ కార్యక్రమ ప్రోత్సాహకులు ఘంటసాల కరిముల్లా కృషివల్ల ఈ నోట్‌బుక్స్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు ఇలాంటి స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి సామాజిక భాధ్యతగా పనిచేస్తున్నాయని యంఈఓ శ్రీనివాసరావు వివరించారు.




## దేశ ప్రజల రక్షకుడు - రాజ్యాంగ పరిరక్షకుడు రాహుల్

చిలకలూరిపేట,జూన్19,ప్రభాతవార్త: భిన్నత్వంలో ఏకత్వం వంటి విశిష్ట సిద్ధాంతానికి పుట్టినిల్లు అయిన భారతదేశం ప్రేమ, అభిమానం, ఆప్యాయత, అనురాగం అనే నాలుగు స్థంభాలమీద నిర్మించబడిన ఐక్యత చిహ్నమని భారత జోడో యాత్రద్వారా స్వయంగా తెలుసుకొని దేశ ప్రజలను, దేశాన్ని నడిపించే దిక్సుచి అయిన రాజ్యాంగాన్ని కాపాడాలని కంకణం కట్టుకున్న నిజరక్షకుడు రాహుల్‌గాంధి అని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ సమన్వయకర్త యం రాధాకృష్ణ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో రాహుల్‌గాంధి పుట్టినరోజు సందర్భంగా పార్టీ నాయకుల కేక్ కట్‌చేసి నాయకులకు, కార్యకర్తలకు అందచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్‌బాజీ, అద్దంకి అనిల్‌కుమార్, చుక్కా విన్సెంట్‌పాల్, షేక్ నసిరుద్దిన్, జాష్టి నాగాంజనేయులు, సాగి మల్లిఖార్జునరావు, ఆర్ నర్సిరెడ్డి, సాగి నరసింహారావు, ఇంటూరి భవాని వెంకటేష్, కారుచోల స్వప్నకుమార్, షేక్ నాజ్‌సిరాజ్, షేక్ లాలూ, అంజిరెడ్డి, ఉప్పాలబాబు, మిరియాల వెంకటరత్నం, దాసరి శ్యాంబాబు, పి వెంకటేశ్వర్లు, ఎ సుబ్బారావు, యం శ్రీనివాసరావు, యం ప్రసాద్, షేక్ దాదాసాహెబ్, షేక్ మస్తాన్‌వలి, వి ఆంజనేయులు, ఎన్ గోపి తదితరులు పాల్గొన్నారు.



## ఎస్‌బిఐ ప్రధాన కార్యాలయంలో రక్తదాన శిబిరం

చిలకలూరిపేటటౌన్,జూన్19,ప్రభాతవార్త: పట్టణంలోని ఎస్‌బిఐ ప్రధాన కార్యాలయంలో గురువారం రెడ్‌క్రాస్ వారి సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎస్‌బిఐ ఛీప్ మేనేజర్ ఎస్‌టిపివి రంగరాజన్ ప్రారంభించారు. ఈ శిబిరంలో కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది, అధికారులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఛీఫ్ మేనేజర్ రంగరాజన్ మాట్లాడుతూ ఎస్‌బిఐ బ్యాంక్ స్థాపించి జులై1కి 70 సంవత్సరాలు పూర్తవుతుందని, ఈ నేపద్యంలో దేశవ్యాప్తంగా రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు అన్ని దానాలలోకెల్లా రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణం నిలబెట్టడానికి ఈ రక్తం ఎంతో ఉపయోగపడుతుందని రంగరాజన్ వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.



## అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడటం చాలా బాధాకరం

నాదెండ్ల,జూన్19,ప్రభాతవార్త: మండలంలోని నాదెండ్ల గ్రామానికి చెందిన నశ్యం ఆదినారాయణ, తూబాడు గ్రామానికి చెందిన సిరిబోయిన గోపాలరావులు మిర్చి, పత్తి పంటలు వేసి నష్టపోవడం కారణంగా ఆత్మహత్యలకు పాల్పడటం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి గుంటూరుజిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్, మండల పార్టీ నాయకులతో కలసి గురువారం ఆత్మహత్యలు చేసుకున్న రైతుల నివాసాలకు వెళ్లి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. కూటమి ప్రభుత్వం తరుపున ఆ కుటుంబాలకు అండగా నిలుస్తామని తెలియచేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడటం చాలా బాదకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సుభాని, మునీర్‌హసన్, డి శరత్, రామారావు, పత్తిసాంబ, హర్షవర్ధన్, జగదీష్, రమణయ్య, యోబు, అచ్చుకోల వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ వ్యర్థాలు నదీ పరివాహక ప్రాంతంలో డంపింగ్ చేస్తే కఠిన చర్యలు : స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి

విజయవాడ కార్పొరేషన్,జూన్ 19,ప్రభాతవార్త: భవన నిర్మాణ వ్యర్థాలను నగరంలో ఎవరైనా నదీ పరివాహక ప్రాంతంలో డంపింగ్ చేస్తే కఠిన చర్యలతో పాటు హెవీ పెనాల్టీలు విధిస్తామని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరాం హెచ్చరించారు. గురువారం ఆయన రామలింగేశ్వరనగర్ లోని స్మశానానికి దిగువ ఉన్న రిటైనింగ్‌వాల్ పక్కన నదీ గర్భంలో భవన నిర్మాణ వ్యర్థాలు డంపింగ్ చేస్తున్న ప్రదేశాన్ని మున్సిపల్ అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ పరిస్థితులు చూస్తుంటే గత కొన్ని రోజులుగా యథేచ్ఛగా భవన నిర్మాణ వ్యర్థాలు అక్రమంగా డంపింగ్ చేస్తున్నారని అర్థమవుతోందన్నారు. దీని వలన రాబోయే వర్షాకాలంలో వచ్చే నదీ ప్రవాళహానికి ఆటంకం కల్గడమే కాకుండా స్వచ్ఛమైన నీరు కలుషితం అయి పర్యావరణానికి కూడ నష్టం ఏర్పడుతుందని తెలిపారు. డంపింగ్ జరుగుతున్న విధానాన్ని అడ్డుకోకుండా అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భవిష్యత్‌లో ఇటువంటివి జరుగకుండా ఉండేందుకు గాను ఈ నెల 23వ తేదీన నగరంలో ఉన్న బిల్డర్ అసోసియేషన్ తో సమావేశం ఏరా ్పటు చేసి ఈ విధమైన అక్రమ డంపింగ్‌ను మానుకోవాలని సూచిస్తామన్నారు. 2014-19 మధ్యలో సిఎం చంద్రబాబు సిఎంగా ఉన్నప్పుడు విజయవాడ నగరంలో నిర్మాణ,డిమాలిషన్ వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్ ప్రారంభిస్తే గత ప్రభుత్వం నిర్లక్ష్యపూరిత ధోరణి వలన అది అలాగే ఆగిపోయిందని త్వరలోనే దానిని ప్రారంభించి భవన నిర్మాణ వ్యర్థాలను ఈ ప్రాసెసింగ్ ప్లాంట్‌కు తరలిస్తామన్నారు.

20-06Pg5exHMNWJQERT.qxd:20-06Pg5exHMNWJQERT.qxd 01/01/01 7:32 AM Page 1





## గుంతకల్లులో రైల్వే విద్యుత్ లోకో షెడ్లులో అభివృద్ధి పనులను ప్రారంభించిన జీఎం జైన్

**గుంతకల్లు రైల్వే, జూన్ 19,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ బుధవారం గుంతకల్లు డివిజన్లో పర్యటించారు. ముందుగా నిర్ణీత కార్యక్రమంలో భాగంగా తిరుపతి నుంచి ప్రత్యేక రైలులో గుంతకల్లుకు విచ్చేసిన ఆయన స్థానిక రైల్వే విద్యుత్ లోకో షెడ్లలో రూ.65లక్షల వ్యయంతో నిర్మించిన అనుబంధ (అన్నెక్సి) భవనాన్ని, సిఎంటి ల్యాబ్స్ ను, 51కెవి సోలార్ప్లాంట్లను ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో డివిజన్ పరిస్థితిపై సమీక్షించి నిర్దేశిత లక్ష్యసాధనకు తీసుకోవలసిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమాల్లో డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, అదనపు డిఆర్ఎం సుధాకర్,సిఎంఎస్ డాక్టర్ వేణుగోపాల్రెడ్డి,ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు మంగాచార్యులు, అనిల్ కుమార్,యల్లయ్య, వీరయ్య,సుదర్శన్ రెడ్డి,ఆర్ నాగేశ్వరరావు, జిబిఎస్ శ్రీనివాస్,హెచ్ ఎల్ఎన్ ప్రసాద్,సందీప్, అధికారులు, నందగోపాల్, సబార్డినేట్లు పాల్గొన్నారు.

## త్వరలో రైల్వే పారామెడికల్ ఖాళీల భర్తీకి నోటిఫికేషన్

**గుంతకల్లు రైల్వే, జూన్ 19,ప్రభాతవార్త** రాబోయే రోజుల్లో భారతీయ రైల్వేలోని వివిధ జోన్లు, ఉత్పత్తి కర్మాగారాల్లో ఖాళీగా ఉన్న 403పారా మెడికల్ పోస్టుల భర్తీకి సెంట్రలైజ్డ్ ఎంప్లాయిస్ నోటిఫికేషన్(సిఇఎన్) విడుదల చేయనున్నట్లు రైల్వే బోర్డు అధికార వర్గాలు తెలిపాయి. గత ఏడాది ఆఖరు నాటికి దేశవ్యాప్తంగా రైల్వే ఆసుపత్రులలో మొత్తం 403ఖాళీలున్నట్లు రైల్వే బోర్డు గుర్తించింది. ఈ మేరకు రైల్వే బోర్డు మ్యాన్ పవర్ ప్లానింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శత్రుఘ్న బెహరా ఆయా రైల్వే జోన్ల ఉత్పత్తి కర్మాగారాల జనరల్ మేనేజర్లకు తెలియజేశారు. వీటిలో డయాలసిస్ట్ టెక్నీషి యన్-4, ఇసిజి టెక్నీషియన్-4,ల్యాప్ అసిస్టెంట్ గ్రూప్-12,నర్సింగ్ సూపరిం టెండెంట్-246, ఫార్మాసిస్ట్-100,రేడియోగ్రాఫర్/ఎక్స్ రే టెక్నీషియన్-4, హెల్త్, మలేరియా ఇన్స్పెక్టర్-33 రైల్వే జోన్లు,ఉత్పత్తి కర్మాగారాల్లో కలిపి ఏడు పారా మెడికల్ కేటగిరిలలో 403ఖాళీలను భర్తీ చేసేందుకు సంబంధిత అధికారులు తమ ఆమోదం తెలిపారన్నారు.

## గోకులాలకు మరో రూ.200 కోట్లు

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:**ఉపాధి హామీ పథకంలో గత ఏడాది పెద్ద ఎత్తున చేపట్టిన గోకులాలకు సంబంధించి రూ.200 కోట్ల పెండింగ్ బిల్లులు మరో వారం నుంచి పది రోజుల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ కానున్నాయి. పశువులకు నీడ,వాటి సంరక్షణ కోసం రైతుల అధ్వర్యంలో గోకులాల నిర్మాణాలు చేపట్టారు. రోడ్లు,ఇతరాలకు మరో రూ.980 కోట్లు మెటీరియల్ కాంపొనెంట్ నిధులతో గ్రామాల్లో చేపట్టిన రోడ్లు,కాలువలు, ఇతరత్రా పనులకు సంబంధించిన మరో రూ.980 కోట్ల పెండింగ్ బిల్లులను చెల్లించనున్నారు. పది రోజుల్లో పనులు చేసిన వెండర్ల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమవుతాయని అధికారులు చెబుతున్నారు.



## దేశసమగ్రత సమైక్యత కాంగ్రెస్‌తోనే సాధ్యం

### - రాహుల్‌గాంధీ జన్మదినవేడుకల్లో కాంగ్రెస్ నేతలు

**తిరుపతి,జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశ సమగ్రత, సమైక్యతతోబాటు సంక్షేమం అభివృద్ధి ఫలాలు కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యమని తిరుపతి జిల్లా కాంగ్రెస్ నగర అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు తెలిపారు. జీవితంలో ఊహించని ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని మేరుశిఖరంలా నిలబడిన యువనేత రాహుల్ గాంధీ అన్నారు. దేశంలో బడుగు, బలహీన వర్గాలకు సంపూర్ణ సంక్షేమఫలాలు,పథకాలు అందాలంటే రాహుల్ గాంధీతోనే సాధ్యమవ ుతుందని ఉద్ఘాటించారు. రాహుల్‌గాంధీ 54వ జన్మదినం సందర్భంగా తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు ఆధ్వర్యంలో గురువారం ఉదయం పాత ముని ్సపల్ కార్యాలయం కూడలిలోని రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద కేక్‌కట్‌చేసి జరుపు కున్నారు. శ్రీవేంకటేశ్వం స్వామి ఆశీస్సులతో నిండు నూరేళ్ళు దేశ అభ్యున్నతికి,ప్రగతికి దోహదపడే శక్తిసా మర్థ్యాలు కలిగి ఉండాలని ఆకాంక్షించారు. రాహుల్ గాంధీ నాయకత్వానికి మేధావులు, యువత, విద్యార్థులు, కాంగ్రెస్‌పార్టీ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. 2024 భారత సార్వత్రిక ఎన్నికలకు ముందు భారత్ జోడోయాత్ర,భారత్ జోడో న్యాయయాత్రలను నిర్వహించిన దేశప్రజలను ఒకతాటిపైకి తీసుకువచ్చారన్నారు.

# రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడం జగన్ లక్ష్యం

### మంత్రి పయ్యావుల కేశవ్

**సచివాలయం,జూన్ 19 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రౌడీ 'లంతా నా వెనుక నడవండి... మీకు నేను నాయకత్వం వహిస్తాను' జగన్ అన్నట్టుందని జగన్ పరిపాలన కాదని రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు.గురువారం సచివాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి అడ్డుకోవడం ఆయన లక్ష్యంగా ఆయన తీరు ఉందన్నారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో ఐదేళ్లు ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారు.జగన్‌కు అధికారం పోయినా ప్రజలను అధికారులను భయ పెట్టడాన్ని ఆపలేదు. రాష్ట్రంలోని రౌడీ బ్లేడ్‌బ్యాచ్,బెట్టింగ్ బ్యాచ్‌లను జగన్ సమీకరణ చేస్తున్నారు.తన తాత రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేసిన జగన్ డైరెక్టర్ ఫ్లెక్సీలు పెట్టుకుంటున్నారు.రప్పా రప్పా నరుకుతామని ఫ్లెక్సీలు పెట్టి చెబుతున్నారు. ఇది సినిమాకాదు.. ప్రజాస్వామ్యం...ఇలా చేయడాన్ని తప్పు పట్టకపోగా.. ..జగన్ సమర్థించడం దారుణం. ఎన్నికల్లో ప్రజలు బుద్ది చెప్పినా...ఓటమి నుంచి కూడా జగన్ పాఠాలు నేర్చుకోలేదు. రాష్ట్రంలోరౌడీలందర్నీ సమీకరించి రాష్ట్రాన్ని నడపాలని అనుకుంటున్నాడు.ఇక్కడ సీఎంగా ఉంది... నక్సలైట్లను,సంఘ విద్రోహశక్తులను ధైర్యంగా ఎదుర్కొన్న చంద్రబాబు అనేది గుర్తుంచుకోవాలి.జగన్ చేసే అరాచకాలను సహించేది లేదు.ఈ తరహా మాటలను సమర్థించి సమాజానికి జగన్ ఎం చెప్పాలనుకుంటున్నారు.ఎవర్ని నరుకుతారు. .ప్రజలనా ప్రజాస్వామ్యాన్నా, గంజాయి బ్యాచ్‌లో ఉన్నవారిని పరామర్శకు వెళ్తారా.తన పర్యటనలో ఇద్దరు చనిపోయినా ప ట్టించు కోకుండా వెళ్లి పోయారు. ప్రమాదం చేసి రోడ్డు పక్కన వదిలేసి పోతే ప్రభుత్వం కాపాడింది. బెట్టింగ్‌లలో డబ్బులు కోల్పోయి ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని ఏడాది తర్వాత పరామర్శకు వెళ్లారు. జగన్ తన బాబాయి విగ్రహాన్ని ఏర్పాటు చేయవచ్చుకదా. సొంత బాబాయి కుటుంబాన్ని జగన్ ఎందుకు పరామర్శించలేదు. తప్పులు చేసి అరెస్టైన వారిని నేరుగా వెళ్లి పరామర్శిస్తారా... జగన్ వెనకేసుకొస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఎక్కడా పరిధి దాటి వ్యవహరించడం లేదు.

## ప్రజలకు కృతజ్ఞతలు, యేడాది పాలనలో ఎన్నో సాధించాం: డిసిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రం గత ఐదేళ్ల కాలంలో నియంతృత్వ పాలకుల పాలనలో నలిగిపోయిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి ఏడాదిగా చిత్తశుద్ధితో పని చేస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై పవన్ కల్యాణ్ ప్రగతి నివేదిక విడుదల చేశారు.కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో విజయం చేసిందన్నారు. ఎన్డీయే కూటమి విజయానికి అండగా నిలబడిన ప్రతిఒక్కరికీ, అలానే రాష్ట్రాన్ని బానిస సంకెళ్ల నుంచి విముక్తి చేసిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలను పవన్ తెలిపారు. సమగ్ర అభివృద్ధి నివేదిక 2024- 2025 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా; పర్యావరణ, అటవీ, సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రిగా ప్రజలకు తనకు అందిస్తున్న సహకారం మరవలేన్నారు.రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చేవారిలో విశ్వాసం నింపామని అలానే కేంద్ర ప్రభుత్వం కూడా అభివృద్ధి కార్యక్రమాలకు అండగా నిలుస్తోందని పవన్ వెల్లడించారు. సీఎం చంద్రబాబు అనుభవం, దూరదృష్టి నాయకుని పాలనలో రాష్ట్రం ముందుకెళ్తోందని అన్నారు. రాబోయే నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధికి చిరునామాగా మారుస్తామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ హత్యకు గురయ్యారనేందుకు ఆధారాలున్నాయా?

### - మాజీ ఎంపి హర్షకుమార్‌ను ప్రశ్నించిన హైకోర్టు - రూ.5 లక్షలు జమ చేయాలని ఆదేశం

**విజయవాడ,జూన్ 19,ప్రభాతవార్త ప్రతినిధి:**పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్యకు గరయ్యారనేందుకు మీ దగ్గర ఆధారాలున్నాయా? అని మాజీ ఎంపి హర్షకుమార్‌ను హైకోర్టు సూటిగా ప్రశ్నించింది. మద్యం దుకాణం వద్ద ప్రవీణ్ ఉన్నట్లు ఫొటోలు,ఆ తర్వాత వాహనం నడిపినట్లు ఆధారాలున్నాయని, ఆ రెండు చర్యలూ ప్రమాదకర కలయిక(డేంజరస్ కాంబినేషన్) అని వ్యాఖ్యానించింది. పిల్ వేయడానికి మీరేమీ ప్రవీణ్ కుటుంబ సభ్యులు కాదు కదా?అని ప్రశ్నించింది. ఇప్పటికే ఈ వ్యవహారంపై రెండు పిల్స్ దాఖలయ్యాయని,మరో పిల్ వేయాల్సిన అవసరం ఏముందని వ్యాఖ్యానించింది. హైకోర్టు రిజిస్ట్రీ వద్ద రెండు వారాల్లో రూ.5 లక్షలు జమ చేయాలని హర్షకుమార్‌ను ఆదేశించింది. సొమ్ము జమచేశాక పిల్‌పై విచారణ జరుపుతామని స్పష్టం చేసింది. గతంలో దాఖలైన వ్యాజ్యాలతో దీన్ని జతచేయాలని రిజిస్ట్రీని ఆదేశించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి .జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్,జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. ఫాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై హైకోర్టు జడ్జితో విచారణ జరిపించేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలంటూ మాజీ ఎంపీ హర్షకుమార్ పిల్ దాఖలు చేశారు. న్యాయవాది బి.బాల వాదనలు వినిపిస్తూ,వాస్తవాలు వెలుగులోకి రావాలంటే మృతదేహానికి రీ పోస్టుమార్టం నిర్వహించేలా ఆదేశించాలన్నారు.

## మదన్‌రెడ్డిని చిత్రహింసలకు గురిచేశారన్న ఆరోపణల్లో వాస్తవం లేదు

### సిట్ తరపున హైకోర్టుకు నివేదించిన ఎజి

విజయవాడ,జూన్ 19,ప్రభాతవార్త ప్రతినిధి:వైకాపా నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి గన్‌మెన్‌గా పనిచేసిన ఏఆర్ కానిస్టేబుల్ మదన్‌రెడ్డిని విచారణలో చిత్రహింసలకు గురిచేశారనే ఆరోపణలలో వాస్తవం లేదని సిట్ తరపున ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ హైకోర్టులో వాదనలు వినిపించారు. ఆయనను విచారించిన సమయంలో వీడియో రికార్డులున్నాయని వెల్లడించారు. పూర్తి వివరాలతో కౌంటర్ వేస్తామన్నారు. విచారణ సమయంలో న్యాయవాదిని అనుమతించేందుకు అభ్యంతరం లేదన్నారు. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్...మదన్‌రెడ్డిని విచారించే సమయంలో న్యాయవాదిని అనుమతించాలని సిట్‌ను ఆదేశించారు. విచారణ జులై 17కు వాయిదా వేశారు. మద్యం కుంభకోణం కేసులో సాక్షిగా విచారణకు హాజరైన తనను సిట్ అధికారులు మానసికంగా శారీరకంగా హింసించారనే ఆరోపణలతో వైకాపా నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి గన్‌మెన్‌గా పనిచేసిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ఎన్.మదన్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సిట్ విచారణ సమయంలో తనతో పాటు న్యాయవాదిని అనుమతించాలని కోరారు.

## యుపిఎస్ పథకంలో చేరిన రైల్వే సిబ్బందికి పెన్షన్‌గా సగం జీతం

**గుంతకల్లు రైల్వే, జూన్ 19,ప్రభాతవార్త** రైల్వేలో పనిచేస్తున్న సిబ్బంది ఏకీకృత పెన్షన్ పథకం (యుపిఎస్)లో చేరితే వారు పొందే వేతనంలో యాభై శాతం పెన్షన్‌గా పొందవచ్చని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డిపిఓ కో-ఆర్డినేషన్ హెచ్‌ఎల్ఎన్ ప్రసాద్, ఏపిఓ రాజశేఖర్ నాయక్‌లు తెలిపారు. స్థానిక డిఆర్ఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సెమినార్‌లో వారు మాట్లాడుతూ రైల్వేలో పాతికేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగికి అతని సర్వీసులో చివరి ఏడాదికి ముందు ఉన్న సగటు మౌలిక వేతనంతో లెక్కకట్టి ఇందులో సగభాగం యాభైశాతం కేంద్రప్రభుత్వ సిబ్బందికి పెన్షన్‌గా నిర్ధారించనున్నట్లు వారు తెలిపారు. యూపిఎస్ పథకంలో చేరిన వారికి 2025ఏప్రిల్ 1 నుంచి కొత్తగా అమలులోకి వచ్చిన యూపిఎస్ ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. పదేళ్ల సర్వీస్ పూర్తి చేసిన సిబ్బందికి కనీస పెన్షన్‌గా రూ.10వేలు పెన్షన్ లభిస్తుందన్నారు. సర్వీసులో ఉండి మృతిచెందిన ఉద్యోగి భార్యకు 60శాతం ఫ్యామిలీ పెన్షన్ చెల్లించడం జరుగుతుందన్నారు.



ఏకీకృత పెన్షన్ స్కీంపై నిర్వహించిన సెమినార్‌లో పాల్గొన్న రైల్వే సిబ్బంది

## సర్పంచ్ చంద్రశేఖర్‌ను అవమానించిన ఘటనపై చర్య తీసుకోవాలి: సిపిఎం

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి,** కర్నూలు జిల్లా ఆదోనిలో ఈనెల 16న స్థానికంగా అధికారికంగా జరిగిన ఒక కార్యక్రమంలో ఎస్సి సర్పంచ్ చంద్రశేఖర్ ను వేదికపైకి పిలవకుండా అవమానించిన ఘటనపై చర్య తీసుకోవాలని సిపిఐ(యం) రాష్ట్ర విస్తృత సమావేశం డిమాండ్ చేసింది. ఈరోజు మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని ఆమోదించింది. ఈ మేరకు పత్రికా ప్రకటనను విడుదల చేసింది. సర్పంచ్ ను వేదికపైకి పిలవాలని మొదట ప్రతిపాదించిన ఎంఎల్‌ఏ పార్థసారథి ఆ తరువాత అతను ఎస్సీ అని తెలియగానే ఆగిపోవడం దుర్మార్గమని పేర్కొంది. కులవివక్షను ఒక ప్రజా ప్రతినిధి ఇంత నిస్సిగ్గుగా పాటించడం రాజ్యాంగ వ్యతిరేకమే కాదు అనాగరికం కూడా అని తెలిపింది.




సమావేశంలో మాట్లాడుతున్న జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మంజుదార్

# మహిళా సమస్యలపై ఎప్పుడైనా ఫిర్యాదు చేయవచ్చు

### జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మంజుదార్

**తిరుపతి కలెక్టరేట్, జూన్ 19 ప్రభాతవార్త :** మహిళా రక్షణ వారి హక్కుల పరిరక్షణ కోసం మహిళా కమిషన్ కృషి చేస్తుందని, మహిళల రక్షణ కోసం 24 గంటలు హెల్ప్‌లైన్, మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మంజుదార్ తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం నందు ఏర్పాటు చేసిన రాష్ట్రీయ మహిళా ఆయోగ్ ఆప్కే ద్వార్, మహిళా జన్ సున్వై అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మంజుదార్‌తో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, ఎస్పీ పి. హర్షవర్ధన్ రాజు పాల్గొన్నారు. జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు మాట్లాడుతూ మహిళలు వారి హక్కుల పరిరక్షణ కోసం మహిళా కమిషన్ కృషి చేస్తుందన్నారు. మహిళ రక్షణ కోసం 24 గంటలు మహిళా కమిషన్ అందుబాటులో ఉంటుందన్నారు. బాధితులు ఏ సమయం లోనైనా తమకు ఫిర్యాదు చేయవచ్చునని తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించే దిశగా ఈ రోజు మహిళా కమిషన్ జిల్లాకు రావడం జరిగిందని తెలిపారు. 8 జిల్లాలకు గ్రీవెన్స్‌కు సంబంధించిన మహిళా జన్ సున్వై ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వచ్చిన ప్రతి సమస్యలను మహిళా కమిషన్ వారి సమస్యలను విని అక్కడికక్కడే విని ప్రతి కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకుని న్యాయం జరిగేలా చూస్తారని తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ మహిళకు సంబంధించిన ప్రతి సమస్యను పర్సనల్‌గా తీసుకుని పరిష్కారం చూపేలా మహిళా కమిషన్ కృషి చేస్తుందని తెలిపారు. అర్జీదారులకు సమస్య తీరేవరకు కమిషన్‌కు పోలీస్ శాఖ సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమానికి తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం, కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప జిల్లా పోలీస్ శాఖ సిబ్బంది, రోఖాయ బేగం మెంబరు, అడ్వకేట్లు కంచి శ్యామల, కోమలాదేవి, శారద, నేశమ చౌదరి, చంద్రశేఖర్, జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి వసంతబాయి, అర్జీదారులు, పాల్గొన్నారు.

## జగన్ పాలనలో తప్పు చేసిన వారంతా శిక్ష అనుభవిస్తారు :మంత్రి నారా లోకేష్



**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** జగన్ పాలనలో తప్పు చేసిన వారంతా శిక్ష అనుభవిస్తారని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. తప్పు చేసిన వారిని ఎవరిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు. మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఉన్న కేసుల విచారణ కొనసాగుతోందని తెలిపారు. ప్రజలు అధికారం తమకు ఇచ్చింది జగన్, ప్రతిపక్ష నేతలపైన కక్ష సాధింపు చర్యలకు పాల్పడటానికి కాదని స్పష్టం చేశారు. చట్టప్రకారం అందరికీ శిక్షపడేలా చేస్తామని హెచ్చరించారు. తమ ప్రభుత్వంలో ఎవరిపైనా కక్షసాధింపులు ఉండవని స్పష్టం చేశారు. ఇవాళ(గురువారం) ఢిల్లీలో మీడియాతో నారా లోకేష్ ఇష్టాగోష్టిలో పాల్గొన్నారు.రాష్ట్రంలో సుపరిపాలన కోసం ప్రజలు తమకు అధికారం ఇచ్చారని.. వ్యక్తిగత కక్షసాధింపుల కోసం కాదని మంత్రి నారా లోకేష్ అన్నారు. తప్పు చేసిన వారి పేర్లన్నీ రెడ్‌బుక్‌లో ఉన్నాయని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీని కుటుంబసభ్యులతో కలవడం మరిచిపోలేనిదని చెప్పారు. క్రమశిక్షణతో ఉండాలని, ప్రకృతిని ప్రేమించాలని దేవాన్ష్‌కి ప్రధాని మోదీ చెప్పారని గుర్తుచేశారు. రెండు రోజులపాటు పలువురు కేంద్రమంత్రులను ఢిల్లీలో కలిశానని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌కి మంచి చేయాలన్న తపన వాళ్లందరిలో కనిపించిందని మంత్రి నారా లోకేష్ చెప్పారు. రాజకీయాల్లో ఎలా ఎదగాలి, కార్యకర్తలతో ఎలా మెలగాలన్న విషయాలు మోదీ చాలా చక్కగా వివరించారని మంత్రి నారా లోకేష్ తెలిపారు. ప్రధాని మోదీ సలహాలు, సూచనలను ఎప్పుడూ పాటిస్తానని చెప్పారు. ప్రధానితో దాదాపు రెండు గంటలకుపైగా జరిగిన సమావేశం తన జీవితంలో మర్చిపోలేనిదని అన్నారు. ప్రధానితో జరిగిన సమావేశం తనకు మంచి ప్రేరణ కలిగించిందని తెలిపారు. ప్రతి మనిషి జీవితంలో కొన్ని పొరపాట్లు జరుగుతూ ఉంటాయన్నారు.

## జగన్ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది: వ్యవసాయమంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరాచకానికి, విధ్వంసానికి మరో రూపం అంటూ ఉంటే అది పులివెందుల శాసనసభ్యుడు జగన్ రెడ్డి అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. అధికారం కోల్పోయారని జగన్ రెడ్డి బాగా బాధపడుతున్నారని, అతని మానసిక పరిస్థితి సరిగా లేదన్న అనుమానం వ్యక్తం అవుతోందని ఎద్దేవా చేశారు. ఈ మేరకు ఆయన కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేసారు.ఇటీవల గంజాయి బ్యాచ్, ఉన్మాదులు, బెట్టింగులకు పాల్పడే నేరగాళ్లతో జగన్ రెడ్డి సమావేశమవుతుండటం ఇందుకు నిదర్శమన్నారు. ఏడాది క్రితం చనిపోయిన వారిని ఇప్పుడు పరామర్శించడం వంటి పనులు చేస్తున్నారని, నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నారని విమర్శించారు. జగన్ చేష్టల వల్ల కార్యకర్తలు ఇబ్బంది పడి మరణిస్తున్నా తనకేం సంబంధం లేదన్నట్లు పట్టించుకోకుండా వెళ్లిపోతున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ పర్యటన ఓదార్పులా కాకుండా పల్నాడుపై యుద్ధం ప్రకటించినట్లుగా ఉందని వ్యాఖ్యానించారు. నాగమల్లేశ్వరరావు మృతికి నూటికి నూరు శాతం జగనే కారణమని మంత్రి అచ్చెన్నాయుడు ఆరోపించారు. జగన్ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని ఎద్దేవా చేశారు. "చంపేస్తాం, నరికేస్తాం" అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న వైసీపీలోని కొందరు సైకోల చేష్టలను వ్యతిరేకించాల్సింది పోయి, చిరునవ్వుతో స్వాగతిస్తున్నారని ఆరోపించారు.

## గ్రూప్-1 ఇంటర్వ్యూల అనంతరం మార్కుల వెల్లడి.. సింగిల్ బోర్డు ద్వారా ఇంటర్వ్యూలు

**విజయవాడ,జూన్ 19,ప్రభాతవార్త ప్రతినిధి:**గ్రూపు-1 అభ్యర్థుల ఇంటర్వ్యూలు సింగిల్ బోర్డు దారా జరుగనున్నాయి. ప్రతి అభ్యర్థినీ 25 నిముషాలు తక్కువ కాకుండా 30 నిముషాలకు మించకుండా ఇంటర్వ్యూ చేయనున్నారు. ఈ నెల 23 నుంచి వచ్చే నెల 15వ తేదీ వరకు ప్రతి రోజు 10 లేదా 11 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. ఈ ఇంటర్వ్యూల్లో అభ్యర్థులకు వచ్చిన మార్కులను బహిర్గతం చేయాలని ఏపీపీఎస్సీ సూత్రప్రాయంగా ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఇది కార్యరూపం దాల్చితే ప్రధాన పరీక్ష,మౌఖిక పరీక్షల్లో వచ్చిన మార్కులను అభ్యర్థులు తెలుసుకోవచ్చు. వైకాపా ప్రభుత్వం మార్కులు వెల్లడించడాన్ని నిలిపివేసింది. యూపీఎస్సీలో మాదిరిగా మార్కులను ప్రకటించకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఈ నేపథ్యంలో మార్కుల వెల్లడికి ఏపీపీఎస్సీ సిద్ధమవుతోంది. మరోవైపు కొందరు అభ్యర్థులు ఇబ్బందులు పడుతూ ఇంటర్వ్యూలకు సూటు,బూటు ధరించి వస్తున్నారు. ఇది అవసరం లేదని ఏపీపీఎస్సీ అభ్యర్థులకు సూచించింది.

## వైఎస్సార్సీహయాంలో రూ.100 కోట్ల ఉపాధి బిల్లుల చెల్లింపు

**విజయవాడ,జూన్ 19,ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కక్ష పూరితంగా ఉపాధి హామీ పథకంలో నిలిపివేసినరూ.100 కోట్ల పెండింగ్ బిల్లులను కూటమి ప్రభుత్వం చెల్లిస్తోంది. పనులు చేసిన వెండర్ల బ్యాంకు ఖాతాలకు వారం రోజుల్లో నిధులు జమకానున్నాయి. మూడు రోజుల క్రితమే అందుకు సంబంధించిన ప్రక్రియను అధికారులు ప్రారంభించారు. 2014-19 మధ్య అప్పటి టిడిపి ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ కాంపొనెంట్ నిధులతో చేపట్టిన పనుల్లో కొన్నింటికి బిల్లుల చెల్లింపులను వైకాపా ప్రభుత్వం నిలిపివేసింది. దీంతో పనులు చేయించిన వారిలో కొందరు అప్పులపాలై ఆర్థికంగా దివాళా తీసారు. ఆత్మహత్యకు పాల్పడిన వారు కూడ లేకపోలేదు.

### యుపిఎస్ పెన్షన్‌దారులకు గ్రాట్యుటీ - పెన్షన్‌దారుల సంక్షేమ శాఖ స్పష్టీకరణ

**గుంతకల్లు రైల్వే, జూన్ 19,ప్రభాతవార్త** ఏకీకృత పెన్షన్ పథకం(యూపిఎస్)లో చేరేందుకు ఆప్షన్ ఇచ్చిన కేంద్రప్రభుత్వ సిబ్బందికి గ్రాట్యుటీ ప్రయోజనం పొందేందుకు అర్హులని కేంద్రప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కేంద్రప్రభుత్వ పెన్షన్, పెన్షనర్ల సంక్షేమ శాఖ సంయుక్త కార్యదర్శి ధరుభాజ్ జ్యోతి సెన్ గుప్తా ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. కేంద్రప్రభుత్వ సిబ్బంది పదవి విరమణ, సర్వీసులో ఉండగా మృతిచెందిన వారికి/నామినీకి డెత్ కమ్ గ్రాట్యుటీ (డిసిఆర్‌జి) చెల్లించాలని పేర్కొంటూ ఏకీకృత పెన్షన్ పథకం(యూపిఎస్)లో రిటైర్మెంట్ గ్రాట్యుటీ,డెత్ కమ్ రిటైర్మెంట్ గ్రాట్యుటీ ప్రయోజనాలను అమలు చేస్తుందన్నారు.

## బాలల హక్కుల కమిషన్ చైర్‌పర్సన్, సభ్యుల నియామకాలు

**విజయవాడ జూన్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ సభ్యుల నియామకాల కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ తేదీ జూన్ 26 వరకూ పొడిగించడమైనదని మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎమ్.వేణుగోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 5వ తేదీన జారీ చేసిన నోటిఫికేషన్ లో విద్యార్హతలను పోస్ట్ గ్రాడ్యుయేషన్ గా సూచించామని దానిని గ్రాడ్యుయేషన్ కు సడలిస్తున్నామని రంగాలలో మొదలైన వాటిలో 10 సంవత్సరాలు అనుభవం ఉన్న గుర్తింపు పొందిన విశ్వ విద్యాలయం నుండి గ్రాడ్యుయేషన్ పొందిన ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను పంపించాలని ఆయన తెలిపారు.

## 22న మదురైలో మురుగన్ భక్తుల మహాసమ్మేళనం

### అతిథులుగా యోగి ఆదిత్యనాథ్, పవన్ కల్యాణ్, డా.గజల్ శ్రీనివాస్

**విజయవాడ.జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ మున్నని సంస్థ ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకం గా మధురైలో ఈ నెల 22 వ తారీఖున మధ్యాహ్నం 3 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు 'మురుగన్ భక్తుల మహా సమ్మేళనాన్ని ' అమ్మ తిడల్, పాండి కొవిల్ సమీపంలో ఏర్పాటు చేశామని, సుమారు 3 లక్షలమందికి పైగా భక్తులు కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ నుండి హాజరు కానున్నారని హిందూ మున్నని అధ్యక్షులు కాడేశ్వర సుబ్రహ్మణ్యయన్ , సంస్థ ప్రతినిధి ఎలంగోవన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ అదిత్య నాథ్, ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, సేవ్ టెంపుల్స్ భారత్ జాతీయ అధ్యక్షుడు , ముమ్మారులు గిన్నిస్ ప్రపంచ రికార్డుల గాయకులు డా.గజల్ శ్రీనివాస్‌లు ఆత్మీయ అతిథులుగా పాల్గొననున్నారని తెలిపారు. సనాతన ధర్మ హిందూ బంధువులు పెద్ద యెత్తున పాల్గొనాలని నిర్వాహకులు పిలుపు నిచ్చారు.. వివిధ రాష్ట్రాల నుండి కళాకారులు ప్రత్యేక సాంస్కృతిక, భక్తి కార్యక్రమాలు వుంటాయని నిర్వాహకులు తెలిపారు.

## సోషల్ మీడియా పోస్టులపై పోలీసులు మరొక ఎఫ్ఐఆర్ దాఖలు చేయడంపై హైకోర్టులో వ్యాజ్యం

**విజయవాడ,జూన్ 19,ప్రభాతవార్తప్రతినిధి:** సోషల్ మీడియా పోస్టులపై పోలీసులు ఒక దాని తర్వాత మరొక ఎఫ్ఐఆర్ దాఖలు చేయడంపై హైకోర్టులో వ్యాజ్యం దాఖలైంది. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోందని, సుప్రీంకోర్టు ఉత్తర్వులను కూడా రాష్ట్రంలో అమలు చేయడం లేదంటూ కర్నూలు జిల్లా, మహానందికి చెందిన పండరబోయిన తిరుమల కృష్ణ అలియాస్ జగన్ కృష్ణ పిటిషన్ వేశారు. వికలాంగుడైన తనపై రాష్ట్రంలో పలుచోట్ల డజను కేసులు పెట్టి వేధిస్తున్నారని పిటిషన్లో వివరించారు. కర్నూలు వన్‌టౌన్ పోలీసులు నమోదు చేసిన తొలి కేసును దర్యాప్తునకు పరిగణించి, మిగిలిన కేసులన్నింటినీ వాంగ్మూలాలుగా పరిగణించేలా ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.

## పిచ్చాటూరులో మహిళ గొంతుకోసి హత్య చేసిన దుండగులు!

**నారాయణవనంప్రిచ్చాటూరు, జూన్ 19 ప్రభాతవార్త :** తిరుపతి జిల్లా, సత్యవేడు నియోజకవర్గం పిచ్చాటూరు మండలం అడవికొడిబేడు అరుందతివాడలో బుధవారం రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న మహిళలను గుర్తు తెలియని వ్యక్తులు గొంతుకోసి హత్య చేసిన తర్వాత ఆమె మెడలోని బంగారు చైను, కమ్మల్లు, కాలి గొలుసులను చోరి చేసికెళ్లారు. ఈ ఘటనకు సంబందించి పూర్తి వివరాలు ఇలా వున్నాయి. పిచ్చాటూరు మండలం అడవి కొడిబేడు అరుందతివాడకు చెందిన కల్పన(40) బుధవారం రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో ఆమె గొంతుకోసి హత్య చేశారు. కల్పన భర్త శ్రీనివాసులు 10 ఏళ్ల క్రితం మృతి చెందాడు. కల్పనకు ఇంటర్ పూర్తి చేసిన కొడుకు వున్నాడు. కుటుంబ పోషణం కోసం కల్పన క్యాటరింగ్ వెళ్లడం జరుగుతుంది. గత రెండు నెలలుగా చెన్నైలో పని కోసం వెళ్లింది. బుధవారం ఇంటికి వచ్చింది. ఎండాకాలం కావడంతో కల్పన ఆరుబయట పడుకొంది. ఉదయం కల్పన విగతజీవిగా పడి హత్యకు గురైన సమాచారం తెలుసుకున్న స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY (APCRDA)
Lenin Center, Governorpet, Vijayawada - 520 002. (A.P.)

NIT No. 11/MAU61-USI0HB(OTH)/139/2025-HB Dt.19.06.2025

E PROCUREMENT TENDER NOTICE

Name of Work: "Providing Comprehensive Annual Maintenance Contract to VRV and Split based Mitsubishi Make Air Conditioning Units installed in the buildings of the High Court (Main building and Annexe building) of Andhra Pradesh Nelapadu, Amaravati"– Estimate Cost Rs.1,80,000/-. The bid can be downloaded on AP e-procurement portal from 20.06.2025 to 05.07.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid 05.07.2025 up to 15.00 Hrs, Technical bid opening 05.07.2025 @ 16.00Hrs. For further details please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in

NIT No. 12/MAU61-USI0HB(BG)/7/2025-IFR2 Dt.19.06.2025

E PROCUREMENT SHORT TENDER NOTICE

Name of Work: "Providing Comprehensive Annual Maintenance Contract to Daikin make Air Conditioning Units Installed in the buildings of the High Court (Main building and Annexe building) of Andhra Pradesh, Nelapadu, Amaravati,for the period of 1 Year"– Estimate Cost Rs.79,50,000/-. The bid can be downloaded on AP e-procurement portal from 20.06.2025 to 28.06.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid 28.06.2025 up to 15.00 Hrs, Technical bid opening 28.06.2025 @ 16.00Hrs. For further details please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in

Sd/- Commissioner, APCRDA, Vijayawada

20-6Pg6exHMNWJQE.qxd:20-6Pg6exHMNWJQE.qxd 01/01/01 7:57 AM Page 1



# దుర్గమ్మ ఆలయంలో ఆక్రమణలే భక్తులకు అడ్డంకులు: ఇఒ


కలెక్టర్ లక్ష్మీషా దంపతులకు దుర్గమ్మవారి జ్ఞాపికనందిస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, జూన్ 19, ప్రభాతవార్త** దుర్గమ్మ ఆలయంలో ఆక్రమణలే భక్తులకు అడ్డంకిగా మారాయని వాటిని స్పెషల్ డ్రైవ్ నిర్వహించి తొలగించాలని ఇఒ వికె శీనా నాయక్ అధికారులను ఆదేశించారు. దుర్గాఘాట్‌నుండి కేశఖండన శాలకు రావడానికి నిర్మించిన అండర్‌పాస్ దారిలో ఆక్రమించుకున్న హకర్లను గంటలో తొలగించాలని ఆదేశించారు. ఆక్రమణలు తొలగించిన అధికారులు సిబ్బంది ని ఇఒ అభినందించారు. దుర్గమ్మవారి సన్నిధిలో పనిచేసే పారిశుద్ధ్య సిబ్బంది పనితీరుపై ఆలయ ప్రతిష్ట ఆధారపడి వుందని ఇఒ వికె శీనా నాయక్ అన్నారు. గురువారం ఆయన సిబ్బందితో ముచ్చటించారు. వారికేమేనా ఇబ్బందికలిగితే వెంటనే తనను సంప్రదించాలన్నారు. మీ కష్టాలు నాకు తెలుసు, జీతాలు మరేమైనా ఇబ్బందులుంటే నేరుగా తనను సంప్రదించాలన్నారు. ప్రతిరోజూ ఉదయం 5.30 గంటలకు గూగుల్ లొకేషన్, టైంతో కూడిన సిబ్బంది వర్కింగ ఫోటో పంపాలని సూపర్‌వైజర్స్‌ను ఆదేశించారు. దుర్గమ్మవారి ఆలయానికి సంబంధించిన స్థలం ఆక్రమణలకు గురైందని ఇఒ వికె శీనా నాయక్ ఎమ్మార్వో పోలీస్ అధికారులకు లేఖ రాయగా ఆమేరకు ఆక్రమణలకు గురైన సుధాకర్ హోటల్ స్థలాన్ని ఎమ్మార్వో, పోలీస్ అధికారులు గురువారం పరిశీలించారు. అర్జున వీధి నుండి రథం సెంటర్‌కు వెళ్ళే దారిలో శ్రీ అమ్మవారి సేవా కేంద్రం ఏర్పాటుకు నిర్ణయించిన ఈఓ ఆస్థలం ఆక్రమణకు గురికావడంతో వెంటనే పోలీస్, మున్సిపల్ కమీషనర్లకు లేఖ రాశారు. సుధాకర్ హోటల్‌ను రు.1,82,13,902లకు శ్రీ అమ్మవారి సొమ్ము వెచ్చించి కొనుగోలు చేయగా, ఆస్థలాన్ని ఆక్రమించుకుని వ్యాపారాలు చేస్తున్నట్లు ఇఒ అధికారులకు రికార్డులను చూపారు. రెండు రోజుల్లో ఆక్రమణకు గురైన స్థలాన్ని సరిహద్దులు నిర్ణయించి ఆ మేరకు ఆక్రమణలు తొలగిస్తామని రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఇఒకు వివరించారు. కార్యక్రమంలో ఏఇఒ రంగారావు పాల్గొన్నారు. రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ వికె రామచంద్ర మోహన్‌ను గురువారం శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ వికె శీనా నాయక్ కలిశారు. ఈ సందర్భంగా దుర్గమ్మ ఆలయంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల వివరాలు, భక్తుల సంతృప్తస్థాయి, ఆషాఢమాస ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లు తదితర వివరాలు కమీషనర్‌కు వివరించారు.

**- దుర్గమ్మవారి సేవలో కలెక్టర్ లక్ష్మీషా :**

దుర్గమ్మవారిని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీషా దంపతులు గురువారం దర్శించుకున్నారు. ఇఒ వికె శీనా నాయక్ వారికి దుర్గమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు.

# సేవ్ ఆర్డిటి పేరుతో 22న అనంతపురంలో సీనియర్ క్రికెటర్ల ర్యాలీ


రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్‌కు ఎఫ్‌సిఆర్‌ఏ సమస్యపై సీనియర్ క్రికెటర్ సమావేశమైన దృశ్యం

**అనంతపురం, జూన్ 19 ప్రభాతవార్త బ్యూరో** రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్.డి.టి)ను పరిరక్షించాలి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఆర్డిటికీ విదేశీ నిధులు వచ్చే విధంగా ఎఫ్‌సిఆర్ఏ అనుమతిలు ఇప్పించాలని డిమాండ్ చేస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సీనియర్ క్రికెటర్లు రంగంలో దిగారు. ఈనెల 22వ తేదీన అనంతపురం నగరంలో ర్యాలీ నిర్వహించి జిల్లా అధికారులకు వినతిపత్రం ఇవ్వనున్నారు. ఆర్డిటి వ్యవస్థాపకులు, సామాజిక సేవకుడు విన్సెంట్ ఫెర్రర్ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం సీనియర్ క్రికెటర్లు సమావేశమై ఆర్డిటి గురించి, ఆర్డిటికీ ఎఫ్‌సిఆర్ఏ అనుమతి రాకపోవడంపై చర్చించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనంతపురంతోపాటు పలు జిల్లాల్లో వందల కోట్ల రూపాయలు ఖర్చుతో సామాజిక సేవ, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న ఆర్డిటికీ ఎఫ్‌సిఆర్ఏ అనుమతులు పునరుద్ధరించకపోవడంపై సీనియర్ క్రికెటర్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్య నుంచి ఆర్డిటిని కాపాడాలని సీనియర్ క్రికెటర్లు ఈనెల 22వ తేదీన అనంతపురం నగరంలో ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించారు. జూన్ 22 తేదీన ఆదివారం ఉదయం 9 గంటలకు ఈ ర్యాలీ అనంతపురంలోని టవర్ క్లాక్ వద్ద ప్రారంభమై సప్తగిరి సర్కిల్, ఐరన్ బ్రిడ్జి, సంగమేష్ సర్కిల్ మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు కొనసాగనున్నట్లు తెలిపారు.

వివిధ రంగాలలో అనేక అభివృద్ధి ప్రాజెక్టులను అమలు చేసిన, ముఖ్యంగా క్రికెట్ రంగంలో గణనీయమైన కృషి చేసిన ఆర్డిటికీ మా సమిష్టి మద్దతును ప్రదర్శించడం ఈ ర్యాలీ ఉద్దేశ్యం అని సీనియర్ క్రికెటర్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రికెటర్లందరూ పాటు క్రీడా అభిమానులందరూ పాల్గొనాలని సీనియర్ క్రికెటర్లు విజ్ఞప్తి చేశారు. 22వ తేదీన ఉదయం ఎనిమిదిన్నర గంటలకు స్థానిక టవర్ క్లాక్ వద్ద జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు తొలిత సమావేశమై ఆ తర్వాత ర్యాలీ నిర్వహిస్తారు. ర్యాలీ పూర్తి అయిన తర్వాత జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఆర్డిటి వ్యవస్థాపకులు విన్సెంట్రల్ విగ్రహం వద్ద ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని సీనియర్ క్రికెటర్లు నిర్ణయించారు.

# యోగాతో జీవితకాలం ఆరోగ్యవంతులుగా ఉండాలి

## కలెక్టర్, ఎమ్మెల్యే డాక్టర్ మండలి బుద్ధప్రసాద్, ఎస్పీ ఆర్ గంగాధర్ రావు

**విజయవాడ జూన్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతి రోజూ యోగా సాధన చేసి జీవితకాలం ఆరోగ్యవంతులుగా ఉండాలని జిల్లా కలెక్టర డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు. జూన్ 21వ తేదీని 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవమును రాష్ట్రమంతటా ఘనంగా నిర్వహించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మే 21వ తేదీ నుంచి జూన్ 21 వ తేదీ వరకు యోగాంధ్ర - 2025 కార్యక్రమములు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం మోపిదేవి మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం సమీపంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ అవనిగడ్డ శాసనసభ్యులు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖరరావు, కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. రాంజీ ఇతర అధికారులు ఉత్సాహంగా పాల్గొని విద్యార్థులు, ప్రజలతోపాటు సామూహిక యోగాసనాలు నిర్వహించారు. ప్రత్యేక వేదిక నుండి యోగా శిక్షకులు రెబ్బా పోతన శాస్త్రి నమస్కార ముద్ర ప్రార్థన గీతంతో ప్రారంభించి ఆసనాలు వేసే విధానాన్ని చూపుతూ ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం వారి చేత యోగాసనాలు వేయించి యోగా ప్రతిజ్ఞ చేయించారు. ప్రజలు సౌకర్యంగా ఆసనాలు వేసేందుకు వీలుగా మైదానంలో పచ్చని తివాచీలను ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేసి వారికి అల్పాహారం, తాగునీరు అందించారు. ముఖ్యమైన ఔషదాలతో ఆవరణలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగా సాధనను చిన్నతనం నుంచే అలవాటు చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో జీవితకాలం సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారవుతారని, క్రమం తప్పకుండా సాధన చేయాలని విద్యార్థులకు ఉద్బోధించారు. నిత్యం యోగ చేయడం వల్ల దేహం రబ్బరు మాదిరి వొంగే గుణం కలిగి ఉంటుందని తద్వారా ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయన్నారు. ఇతర శారీరక వ్యాయామాలు చేసినప్పుడు కేవలం శరీరం మాత్రమే ప్రయోజనం పొందుతుందని కానీ యోగ సాధనతో శరీరం మనసు రెండూ ఏకమై బహుళ ప్రయోజనాలు పొందుతామన్నారు. ఆరోగ్యం కోసం చేసే ఖర్చుల బాధ కూడా తప్పుతుందని, తద్వారా డబ్బును ఆదా చేసిన వారవుతారన్నారు. గత సంవత్సరం జూన్ 21 వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజు నుంచి మచిలీపట్నంలో యోగ సాధన చేయటం ప్రారంభించానని, నేటి వరకు దానిని క్రమం తప్పకుండా కొనసాగిస్తూ శారీరక మానసిక ఆరోగ్యం పెంపొందించుకున్నామన్నారు. యోగా వల్ల తన శరీరంలో ఎన్నో మార్పులు వచ్చాయని శరీర బరువు అదుపులో ఉండటంతో పాటు నాణ్యమైన నిద్ర, చురుకుదనం, వృత్తిపరంగా నిర్ణయాలు వేగంగా తీసుకోవడం, ఒత్తిడిని జయించడం వంటివి యోగాతోనే సాధ్యమైందని కలెక్టర్ తన వ్యక్తిగత అనుభవాన్ని ఈ సందర్భంగా పంచుకున్నారు. అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశం యోగాను ప్రపంచానికి ప్రసాదించిన గొప్పవరం అని పేర్కొన్నారు. దాదాపు 5 లక్షల మందితో విశాఖపట్నంలో యావత్ ప్రపంచం ఆంధ్ర రాష్ట్రం వైపు చూసేలా జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమమును ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో యోగ ప్రాముఖ్యతను ప్రజలందరికీ చాటి చెప్పేలా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఇటీవల అవనిగడ్డ నియోజకవర్గంలో జల యోగాసనాలు, అదేవిధంగా నేడు అవనిగడ్డలో ప్రముఖ పుణ్యక్షేత్రం మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం సమీపంలో యోగా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నాగాయలంక గ్రామంలో జల యోగాసనాలు నిర్వహించటం దేశంలోని మొట్టమొదటిదిగా భావిస్తున్నామన్నారు.

## 'సిట్' అధికారులకు 'చెవిరెడ్డి' బహిరంగ లేఖ విడ్డూరం

### - చంద్రగిరి ఎమ్మెల్యే పులవర్తి నాని

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, జూన్ 19:** మాజీ మంత్రి, వైకాపా నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సిట్ అధికారులకు బహిరంగ లేఖ రాసిన తీరు విడ్డూరంగా ఉందని చంద్రగిరి ఎమ్మెల్యే పులవర్తి నాని పేర్కొన్నారు. అసలు లేఖ రాయాల్సింది జగన్ మోహన్ రెడ్డికి అని, 'మీ మీద నమ్మకంతో చేసిన తప్పుకుతాను అధికారులు జైలుపాలయ్యాం' అంటూ జగన్ కు లేఖ రాయాల్సిందని అన్నారు. జగన్, చెవిరెడ్డిల ధనదాహం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా నాసిరకం మద్యంతో 30 వేల మంది మహిళల తాలిబొట్లు తెంచారని దుయ్యబట్టారు. ఇవన్నీ తెలుసుకున్న చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు ఇన్నాళ్లు ఇలాంటి వ్యక్తిని ఎమ్మెల్యేగా ఎన్నుకున్నామా..? అని సిగ్గుపడుతున్నారన్నారు. ప్రజా సేవ పేరుతో అధికార దుర్వినియోగం చేసి, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిన పాలనకు ప్రజలు ఇటీవల జరిగిన ఎన్నికల ద్వారా స్వస్తి పలికారని తెలిపారు. చేసిన తప్పుల నుంచి తప్పించుకోవడానికే చెవిరెడ్డి వాయిస్ మెసేజ్‌లు పంపడం, బహిరంగ లేఖలు రాయడం మొదలుపెట్టారన్నారు. ఈ లేఖలూ, ఆడియోలూ డ్రామాలో భాగమే అన్నారు. కేసులో ఉన్న నిందితులు అప్రూవ్‌లుగా మారకూడదని చెవిరెడ్డి ప్రయత్నం చేస్తున్నారని, సర్వీసులో ఉండి రిటైర్ అయిన తరువాత వచ్చేంత డబ్బులు అందిస్తానని సాక్షులను చెవిరెడ్డి ప్రలోభపెడుతున్నారన్నారు. 2014, 2019లో దొంగ ఓట్లతో చెవిరెడ్డి గెలిచారని, 2024లో మద్యం, డబ్బుతో ఓటు కొనే ప్రయత్నం చేశారని ఆరోపించారు. తాడేపల్లి ప్యాలెస్ నుంచి వచ్చిన అక్రమ ఆదేశాలను నిస్సిగ్గుగా అమలు చేసిన చరిత్ర చెవిరెడ్డిది అని వ్యాఖ్యానించారు. ఎర్రచందనం స్మగ్లింగ్, ఇసుక అక్రమ రవాణాలో 'బ్రాండ్ అంబాసిడర్ చెవిరెడ్డి'అని ఆరోపించారు.

# ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరు యోగాభ్యసనం చేయాలి: మంత్రి సవిత

**నెల్లిమర్ల (విజయనగరం జిల్లా), జూన్ 19 ప్రభాతవార్త:** ఆరోగ్యం కోసం ఆడపిల్లలు సైతం యోగాను అభ్యసించాలని రాష్ట్రబిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత అన్నారు. విజయనగరం జిల్లా పర్యటనలో భాగంగా నెల్లిమర్ల ఎంఎల్‌ఏ లోకం నాగమాధవితో కలిసి గురువారం ఆమె స్థానిక ఎంజెపి ఏపీ బీసీ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను సందర్శించారు. ఉపాధ్యాయులతోనూ, విద్యార్థినులతోనూ విడి విడిగా సమావేశమై మాట్లాడారు. వారి సమస్యలను తెలుసుకున్నారు. జ్యోతి బా పూలే చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పిల్లలు తయారుచేసిన పలు ప్రయోగాలను ఆమె పరిశీలించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా తమ కళాశాలలో ఇంటర్ తరగతుల నిర్వహణ కోసం ప్రత్యేక తరగతి గదులు నిర్మించాలని, అలాగే కళాశాలకు వచ్చే రోడ్డును బాగు చేయాలని ప్రిన్సిపాల్ కె. బిబి రావు ఆమెకు వినతి పత్రం అందజేశారు. సమస్యల పరిష్కారానికి ఆమె హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన పలు పిరమిడ్ ఆకృతులను తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. పిరమిడ్లు వేసిన చిన్నారులను వారి దగ్గరకు వెళ్లి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా రంగ అభివృద్ధి కోసం తమ కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రంలో విద్యా రంగం నిర్వీర్యమైపోయిందని అన్నారు. తమ ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత ఇంటిలో ఎంత మంది విద్యార్థులు ఉంటే వారికందరికి ఖితల్లికి వందనంఖి అమలుచేశామని వివరించారు. ఒక్కో విద్యార్థికి 2500 రూపాయిల విలువైన కిట్లను అందజేశామని అన్నారు. తమ ప్రభుత్వం మహిళా పక్షపాతి అని పేర్కొన్నారు. మహిళలు విద్యావంతులైతే రాష్ట్రం, దేశం బాగుపడుతుందని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 106 గురుకుల పాఠశాలలు గతంలో తమ తెలుగు దేశం ప్రభుత్వాలు ఏర్పాటుచేసినవేనని అన్నారు. గురుకుల వ్యవస్థకు ఆద్యుడు స్వర్గీయ ఎన్టిటి రామారావు అని ఆమె " గుర్తు చేశారు. రాష్ట్ర స్థాయి లో ఇంటర్మీడియేట్ పరీక్షల్లో బిసి గురుకులాలు మొదటి స్థానంలో నిలవడం గర్వంగా ఉందని ఆమె అన్నారు.

## జగన్.. యోగాంధ్రలో పాల్గొని ఫ్రస్టేషన్ తగ్గించుకో

### -మంత్రి అనగాని సత్యప్రసాద్



**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, జూన్ 19:** పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి మానసిక పరిస్థితి సరిగాలేక గంజాయి బ్యాచ్, ఉన్మాదులను, బెట్టింగులకు పాల్పడే నేరగాళ్లను కలుస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్రలో పాలొంటే జగన్ రెడ్డి ఫ్రస్టేషన్ కాస్త తగ్గతుందని రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. అల్లర్లు సృష్టించడం మాని యోగాసనాలు వేస్తే మానసిక పరిస్థితి కాస్తయినా తగ్గుతుందన్నారు. ఫ్రస్టేషన్ లో జగన్ రెడ్డి ఏదేదో మాట్లాడుతున్నారని,. చంపేస్తాం, నరికేస్తాం ...అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న వైసీపీ సైకో బ్యాచ్ చేష్టలను వ్యతిరేకించాల్సింది పోయి చిరునవ్వుతో స్వాగతిస్తున్నారని అన్నారు. నెలకు ఒకరోజు జనాల్లోకి వచ్చి నానా బీభత్సం సృష్టించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. తెనాలికి వెళ్లి గంజాయి బ్యాచ్ ను పరామర్శించారని, ఏడాది క్రితం చనిపోతే ఇప్పుడు వెళ్లి పరామర్శిస్తున్నారని దుయ్యబట్టారు.

# శవ రాజకీయాలు చేయడమే జగన్ పని :

## ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

**విజయవాడ,జూన్ 19,ప్రభాతవార్త ప్రతినిధి:**మాజీ సిఎం జగన్ శవ రాజకీయాలు చేయడమే పనిగా పెట్టుకున్నారని టిడిపి ఎంఎల్ఏ కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పల్నాడు జిల్లా రెంటపాళ్ళ పర్యటనకు వస్తుండగా జరిగిన ర్యాలీలో ఇద్దరి ప్రాణాలను బలిగొన్నారని విమర్శించారు. జగన్ అరాచక ర్యాలీతో సింగయ్య,జయవర్ధన్‌రెడ్డి ప్రాణాలు కోల్పోయారన్నారు. సత్తెనపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో కన్నా మట్లాడారు.ప్రజాస్వామ్యం గురించి జగన్ మాట్లాడుతుంటే ఆశ్చర్యంగా ఉంది. వైకాపా అధికారంలో ఉన్న సమయంలో మేం నిరసన ర్యాలీకి యత్నిస్తే గృహనిర్బంధాలు చేశారు. ఆ రాక్షస పాలనలో చంద్రబాబు పవన్ పర్యటనలు అడ్డుకున్నారు. జగన్ పల్నాడు పర్యటనకు మూడు వాహనాలు వందమందితో వెళ్ళాలని పోలీసులు అనుమతులు ఇచ్చారు. చెప్పినదానికంటే ఎక్కువమందితో వెళ్ళి అరాచకం సృష్టించారు. వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉండగా ఏ నాయకుడినైనా బయటకు రానిచ్చారా?నిబంధనలను ఉల్లంఘించడమే కాకుండా పోలీసులను కూడ నెట్టేశారు...ఎపప్పుడో చనిపోయిన వ్యక్తిని పరామర్శించేందుకు వెళ్ళిన జగన్...బుధవారం జరిగిన అరాచక ర్యాలీలో చనిపోయిన వారిని ఎందుకు పరామర్శించలేదు?ఆ ఇద్దరి మృతికి ఆయనే భాధ్యత వహించాలి.

# పబ్లిక్ ప్రాసిక్యూటర్ పదవికి రాచమల్లు హరినాథరెడ్డి రాజీనామా

**అనంతపురం, జూన్ 19 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పదవికి రాచమల్లు హరినాథ్ రెడ్డి రాజీనామా చేశారు. ఈ మేరకు గురువారం డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్, విజయవాడ వారికి లేఖ రాశారు. తన రాజీనామా లేఖలో ఈ విధంగా పేర్కొన్నారు. రాచమల్లు హరినాథరెడ్డి అను నేను మొట్టమొదటగా 2019 డిసెంబర్ 31వ తేదీన అప్పటి ప్రభుత్వం ఒక జీవో జారీ చేస్తూ అనంతపురం జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా తనను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అప్పటినుండి ఇప్పటివరకు జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఎటువంటి అవినీతి ఆరోపణలు లేకుండా నిజాయితీగా విధులు నిర్వహించాను. అనంతపురం జిల్లాలో కన్విక్షన్ రేటు మా కోర్టులోనే ఎక్కువగా ఉందనే విషయం మీకు తెలుసు. కేవలం ప్రభుత్వం మారిందనే కారణంతో, మమ్ములను తొలగించాలనే ఉద్దేశంతో మాకు కారణాలు తెలపకుండా తొలగించమని ప్రభుత్వానికి సిఫార్సు చేస్తున్నందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ, నేను అనంతపురం జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పదవికి రాజీనామా చేస్తున్నాను. ఈ రాజీనామాను సహృదయంతో స్వీకరించవలసిందిగా కోరుచున్నాను అని హరినాథ రెడ్డి లేఖ రాశారు.

# పోలవరంలో డీ వాటరింగ్ ప్రారంభం..

పోలవరం ప్రాజెక్ట్ లో కీలకమైన ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యామ్ (ఈ సి ఆర్ ఎఫ్) నిర్మాణ పనులు చేపట్టేందుకు అనువుగా ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్ ల మధ్య నిల్వ ఉన్న నీటిని తోడివేసే పనిని గురువారం ప్రారంభించారు. పోలవరం ప్రాజెక్ట్ ఈఈ డి.శ్రీనివాస్, మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎం ఈ ఐ ఎల్) జనరల్ మేనేజర్ గంగాధర్ ఈ సందర్భంగా డీ వాటరింగ్ జరిగే ప్రాంతంలో పూజలు నిర్వహించారు. ఆ తరువాత నీటి తోడకాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మోటార్ల ద్వారా ప్రారంభించారు. పోలవరం ప్రాజెక్ట్ గ్యాప్ 1 నిర్మించాలంటే ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్ల మధ్య నిర్మాణ ప్రాంతంలో నీటి లెవల్ తక్కువగా ఉండాలి. ప్రస్తుతం అక్కడ 16 మీటర్ల కంటే ఎక్కువ నీటి లెవల్ ఉంది. అది 15 మీటర్ల కంటే తక్కువకు చేరే వరకు నీటి తోడకాన్ని చేపడతారు. ఈ సి ఆర్ ఎఫ్ లో భాగంగా గ్యాప్ 1 నిర్మాణాన్ని ఆ వెంటనే చేపడతారు. నిర్మాణ పనులు ప్రారంభించేందుకు అనువుగా ప్రస్తుతం మట్టి తవ్వకం పనులు గ్యాప్ 1 నిర్మాణ ప్రాంతంలో జరుగుతున్నాయి. ప్రస్తుతం నీటి నిల్వలను తగ్గించేందుకు శక్తివంతమైన మోటార్లను వాడుతున్నారు. 80 హార్స్ పవర్ సామర్థం ఉన్న మొత్తం 180 మోటార్లను నీటి తోడకానికి వినియోగించనున్నారు. ఇప్పటికే 86 మోటార్లను సిద్ధం చేశారు. తొలిరోజు 15 మోటర్లతో నీటి 1తోడకం ప్రారంభించారు. నీటి తోడకం పెంచేందుకు మోటర్లను పెంచుకుంటూ పోతామని జలవనరుల శాఖ అధికారులు తెలిపారు.

## 'యోగాంధ్ర' నేపథ్యంలో టిడిపి కార్యాలయంలో 4 రోజులపాటు 'గ్రీవెన్స్' రద్దు

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, జూన్ 19:** ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 21న విశాఖలో 'యోగాంధ్ర' జరుగుతున్న నేపథ్యంలో శుక్రవారం నుంచి నాలుగు రోజుల పాటు మంగళగిరి ఎన్టీఆర్ భవన్‌లో జరగాల్సిన "ప్రజా వేదిక' కార్యక్రమం రద్దయిందని టిడిపి కేంద్ర కార్యాలయం కార్యదర్శి పరుచూరి అశోక్‌బాబు వెల్లడించారు. . ఈనెల 20వ తేదీ నుంచి 23వ తేదీ వరకు (శుక్రవారం నుండి సోమవారం) ఎటువంటి గ్రీవెన్స్ ఉండదని,. కావున తెలుగుదేశం పార్టీ శ్రేణులు, ప్రజలు గమనించాలని అశోక్‌బాబు తెలిపారు.

# తిరుమల సమాచారం

## శ్రీవారి సేవలో గణపతిసచ్చిదానందస్వామి



**తిరుమల,జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని గురువారం ఉదయం దత్తపీఠం మైసూర్ పీఠాధిపతి గణపతిసచ్చిదానందస్వామి దర్శించుకున్నారు. ఉదయం ఆయన శిష్యులతో కలసి ఆలయం వద్దకు రాగానే టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న స్వామివారు తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు, ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, ఆలయ అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తితో మెలిగినపుడు మంచి.

## భక్తుల భద్రతే ధ్యేయంగా భద్రతాదళాల విధులు

### - కాటేజీల ప్రాంతాల్లో మాక్‌డ్రిల్

**తిరుమల,జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమలకు వచ్చే భక్తుల భద్రత ధ్యేయంగా భద్రత దళాలు నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నాయి. అలిపిరి నుండి ఆనందనిలయం వరకు పోలీసు, ఆక్టోపస్, టిటిడి సెక్యూరిటీ, ఎస్‌పిఎఫ్, ఏపిఎస్‌పి దళాలు, టిటిడి విజిలెన్స్ సెక్యూరిటీ బలగాలు నిరంతరం డేగకళ్ళతో అప్రమత్తంగా నిఘా పర్యవేక్షిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తిరుమలకు ఏదేని ప్రమాదం, తీవ్రవాదులు చొరబడిన పరిస్థితుల్లో భక్తుల రక్షణ, వారిని కాపాడే తీరును భద్రతా బలగాలు మాక్‌డ్రిల్ నిర్వహించాయి. తిరుమలలోని పద్మావతి అతిధిగృహాల ప్రాంతంలో అన్ని భద్రత బలగాలు ఎలా స్పందిస్తాయి, ఎలా రక్షిస్తాయనేది కళ్ళకు కట్టినట్లు చేపట్టారు. ఈ కార్యాచరణలో భాగంగా బుధవారం రాత్రి 9.20గంటలకు ఓ ఇన్‌ఫార్మర్‌ద్వారా తిరుమల 2టౌన్ పోలీసులకు దుండగులు పద్మావతి అతిధిగృహంలో చొరబడ్డారు అనే సమాచారంతో తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు, టిటిడి సివిఎస్ఒ కెవిమురళీకృష్ణ, తిరుమల అదనపు ఎస్పీ ఐ.రామకృష్ణ, తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్, ఇంటెలిజెన్స్, బాంబుడిస్పోజల్‌టీమ్, అగ్నిమాపకవిభాగం, రెవెన్యూ, వైద్యఆరోగ్యశాఖల సిబ్బందితో కలసి పద్మావతిఅతిధిగృహం పరిసరాల్లో అతిదిగృహాలను నిశితంగా తనిఖీచేశారు.

## ఎఫ్‌ఎంఎస్ యాప్‌తో పరిశుభ్రతా ప్రమాణాలు పాటించాలి

### - లడ్డూకౌంటర్లలో సిబ్బంది ఉండాలి - టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల,తిరుపతిలోని టిటిడి వసతి గృహాల్లో పరిశుభ్రత పాటించాలని, ఇందుకు రెసెప్షన్, ఐటి విభాగాలు సమన్వయంతో ఎఫ్ఎమ్ఎస్‌యాప్‌ను అందుబాటులోకి తీసుకురావాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీ సమయాల్లో లడ్డూకౌంటర్లలో భక్తులకు ఇబ్బంది లేకుండా ఆలస్యం చేయకుండా అదనపు సిబ్బందిని నియమించాలన్నారు. తిరుపతి,తిరుమల ప్రాంతాల్లో రవాణా వ్యవస్థ పై, విజిలెన్స్,పోలీస్, రవాణావిభాగాలు సమన్వయంతో పనిచేసి నిఘాను మరింత పెంచాలని ఆదేశాలిచ్చారు. కల్యాణకట్టలో విజిలెన్స్ విభాగం ,కల్యాణకట్ట విభాగాలు మరింత సమన్వయంతో భక్తులకు సేవలందించాలని ఇఒ సూచించారు. గురువారం సాయంత్రం టిటిడి పరిపాలన భవనంలో టిటిడి అదనసు ఇఒ చిరుమామిళ్ళవెంకయ్యచౌదరి (వర్చువల్‌గా), సివిఎస్ఒ మురళీకృష్ణ, జెఇఒ వీరబ్రహ్మం, రవాణవిభాగం జిఎం శేషారెడ్డితో కలసి సమీక్షించారు.

## సంక్షేమపథకాలు అమలుచేసే శక్తిని ప్రసాదించాలని వేడుకున్నా

### - తెలంగాణమంత్రి గడ్డం వివేక్‌వెంకటస్వామి



**తిరుమల,జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణారాష్ట్ర ఆర్థికపరిస్థితి మెరుగుపడాలని, ప్రజలకిచ్చిన వాగ్ధానాల మేరకు సంక్షేమపథకాలు అమలుచేసే శక్తిని కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రసాదించాలని శ్రీవేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు తెలంగాణమంత్రి గడ్డం వివేక్‌వెంకటస్వామి తెలిపారు. ఇందిరమ్మ ఇల్లుల కోసం తెలంగాణాప్రజలు దశాబ్ధకాలంగా వేచిచూస్తున్నారని, గత ప్రభుత్వం ఎన్నో మాయమాటలతో ఇల్లునిర్మించి ఇస్తామని మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర పాలనలో ఇచ్చిన హామీలను నెరవేర్చి అమలుచేస్తోందన్నారు. రాష్ట్రముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ప్రజల సంతోషాన్ని కోరుకుంటున్నారన్నారు. తెలంగాణామంత్రిగా తనకు అవకాశం కల్పించడంతో తన బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించి ఇస్తే తెలంగాణ ప్రజల 12ఏళ్ళ నిరీక్షణ పలిస్తుందన్నారు. ఇంకా రైతుభరోసా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాజీవ్‌ఆరోగ్యశ్రీ, సన్నబియ్యం వితరణతో ప్రజలు సంతోషంగా ఉన్నారని వివేక్ తెలిపారు. కార్మికశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా మంత్రిహోదాలో గురువారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు.

## భక్తులకు సులభంగా రవాణాసేవలు

### - తిరుమలలో ఎక్కడనుండైనా తిరుపతికి చేరుకునేలా ఆర్టీసి అదనపు బస్సులు

**తిరుమల,జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం వచ్చిన భక్తులు తాము బసచేసిన కాటేజీలు, అతిధిగృహాల వద్దనుండిగానీ, ఆలయంసమీపంలోనుండి నేరుగా తిరుపతికి చేరుకునేలా టిటిడి అధికారులు ఆర్టీసితో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇందుకోసం తిరుపతి నుండి తిరుమలకు వచ్చే ఆర్టీసి విద్యుత్ బస్సులను భక్తుల సౌకర్యార్థం కొండపై అవసరమైన గమ్యస్థానాలకు చేరేలా ఉచిత సర్వీసు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ ఉచిత ఆర్టీసి బస్సులను గురువారం మధ్యాహ్నం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఏపిఎస్‌ఆర్టీసి ఇడి పైడి చంద్రశేఖర్, టిటిడి రవాణా జిఎం శేషారెడ్డి, డిప్యూటీ ఇఒ లోకనాథం, తిరుపతి జిల్లా ప్రజారవాణా అధికారి వెంకట్రావు, డిప్యూటీ సిటిఎం విశ్వనాథ్, డిప్యూటీ సిఎంఇ బాలాజీ, అలిపిరి డిపో మేనేజర్ శ్రీహరితో కలసి అశ్వినీ ఆస్పత్రి కూడలివద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు ఇఒ మాట్లాడుతూ శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చిన భక్తులకు కొండపై ఒకచోటునుండి మరోచోటుకు భక్తులు సాఫీగా ప్రయాణించేందుకు ఉచిత బస్సులు ఏర్పాటుచేశామన్నారు. ప్రైవేటు వాహనాలు, ట్యాక్సీడ్రైవర్లు భక్తులను అధికఛార్జీలకు దోపిడీచేస్తుండటాన్ని అరికట్టండతోబాటు కాలుష్యాన్ని నియంత్రించేందుకు బస్సులను ఉచితంగా నడిపేందుకు ఆర్టీసిని కోరామన్నారు. సానుకూలంగా స్పందించిన ఆర్టీసి అధికారులు త్వరితగతిన బస్సులను ఉచితంగా తిప్పేందుకు ముందుకు రావడంతో కృతజ్ఞతలు తెలిపారు.

# తమిళనాడు చోరీ కేసులో ఎస్‌పిఎఫ్ కానిస్టేబుల్ అరెస్ట్

**తిరుమల,జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:** ఇటీవల తిరుపతి జిల్లాలో విధులు నిర్వహిస్తున్న కొందరు పోలీసులు అక్రమకేసుల్లో ఇరుక్కుపోతున్నారు. మొన్నటికిమొన్న తిరుపతి ఏఆర్ కానిస్టేబుల్, హెడ్‌కానిస్టేబుల్ గంజాయి అక్రమరవాణా చేస్తూ తెలంగాణ పోలీసులకు పట్టుబడి విధుల నుండి తొలగింపు వేటుకు గురయ్యారు. తాజాగా తమిళనాడులో ఓ ఇంట్లో దోపిడీయత్నంకేసులో తిరుమలలో ఎస్‌పిఎఫ్ కానిస్టేబుల్ అరుణ్‌కుమార్ పేరు అక్కడి నిందితులు వెల్లడించడంతో తమిళనాడు పోలీసులు అరెస్టుచేయడం సంచలనంగా మారింది. తిరుమలలో ఎస్‌పిఎఫ్ కానిస్టేబుల్ అరుణ్‌కుమార్ విధులు నిర్వహిస్తున్నాడు. ఎంతో నిజాయతీ, క్రమశిక్షణకు పేరుగా ఉన్న పోలీసుశాఖలోని ఎస్‌పిఎఫ్ విభాగం తిరుమలలో ఆలయంభద్రత, క్యూలైన్లు భద్రత విధుల్లో నిమగ్నమవుతారు. ఈ సమయంలో తమిళనాడుకు చెందిన కొందరు నేరస్తులు శక్తివేల్, ఇలవరసన్, శాంతికుమారితో కలసి ఎస్‌పిఎఫ్ కానిస్టేబుల అరుణ్‌కుమార్ తమిళనాడు వానియంబాడి సమీపంలోని తోళ్ళపరిశ్రమ యజమాని ఇంతియాజ్ ఇంట్లో దోపిడీయత్నం జరిగింది. వ్యాపారి ఇంట్లో ముసుగులు ధరించి దోపిడీకి పాల్పడిన కేసులో కానిస్టేబుల్ కూడా ఉన్నట్లు గుర్తించారు. పట్టుబడిన తమిళనాడు నిందితులు కానిస్టేబుల్ పేరు కూడా వెల్లడించడంతో బుధవారం రాత్రి తమిళనాడు వేలూరు పోలీసులు తిరుమలకు చేరుకుని అరుణ్‌కుమార్‌ను అరెస్టుచేసి తీసుకెళ్ళారు. గురువారం ఉదయం ఆ విభాగంలో ఇదీ సంచలనంగా మారింది. వ్యాపారవేత్త ఇంట్లోకి పనిమనిషి శక్తివేల్ సహాయంతో ప్రవేశించిన ఇంతియాజ్, యజమాని భార్య సబితా కుల్సుమ్‌ను బంధించి దోపిడీ యత్నానికి పాల్పడ్డారు. తప్పించుకున్న బాధితుని భార్య చుట్టుపక్కలవారికి, స్థానికులకు గట్టిగాకేకలతో చెప్పడంతో నిందితులు అక్కడ నుండి పరారయ్యారు. ఇంతియాజ్ ఫిర్యాదు మేరకు ఇంట్లోని సిసిపుటేజ్ ఆధారాలతో పనిమనిషి శక్తివేల్‌ను అనుమానించి విచారణ చేపట్టారు. విచారణలో స్థానికుడు ఇలవరసన్, తిరుపతికి చెందిన శాంతికుమారి, కానిస్టేబుల్ అరుణ్‌కుమార్ పాత్ర ఉందని నిర్ధారించారు. దీంతో ఎస్‌పిఎఫ్ కానిస్టేబుల్‌ను అరెస్టుచేసి తీసుకెళ్ళారు.అతనిపై శాఖాపరమైన చర్యలకు ఆదేశించినట్లు ఇన్‌ఛార్జి తెలిపారు.

# జస్టిస్ వర్మ ఇంట్లో కరెన్సీ కట్టలు నిజమే

## నివేదిక సమర్పించిన ముగ్గురు జడ్జిల కమిటీ

## సిజెఐ ఆరోపణలు నిజమేనన్న నివేదిక

## విధులనుంచి వర్మ తొలగింపునకు దొరికిన ఆధారాలు చాలని వెల్లడి

**న్యూఢిల్లీ, జూన్ 19:** జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో డబ్బు బయటపడిన మాట వాస్తవమేనని ముగ్గురు న్యాయమూర్తుల ప్యానెల్ నిర్ధారించింది. ఆయన ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తున్న వేళ అధికారిక నివాసంలో పెద్ద సంఖ్యలో కాలిపోయిన నోట్ల కట్టలను గుర్తించారు. దీనిపై ప్యానెల్ తాజాగా 60 పేజీల నివేదిక ఇచ్చింది. ఇందులో 30 తుగ్లక్ క్రిసెంట్ రోడ్‌లోని న్యాయమూర్తి అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం జరిగిన సమయంలో నోట్ల కట్టలను గుర్తించడం వాస్తవమేనని పేర్కొంది. ఆ సొమ్ములున్న స్టోర్‌రూమ్ నియంత్రణ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జస్టిస్‌వర్మ లేదా అతని కుటుంబసభ్యుల ఆధీనంలోనే ఉందని అభిప్రాయపడింది. దీనికి సంబంధించి బలమైన ఆధారాలు ఉన్నట్లు వెల్లడించింది. అగ్నిప్రమాదంలో దగ్ధమైన నోట్లను మార్చి 15వ తేదీ తెల్లవారుజామున అక్కడి నుంచి తొలగించడమే బలమైన సాక్ష్యమని వెల్లడించింది. అసలు ఈ నోట్లను జస్టిస్ వర్మ లేదా ఆయన కుటుంబ సభ్యుల స్టోర్‌రూమ్‌లో ఉంచడం అనుమానాస్పదంగా ఉందని అభిప్రాయపడింది. కాలిపోయిన నోట్లు చిన్న నోట్లు, లేదా తక్కువ మొత్తం కాదని వెల్లడించింది. తమకు లభించిన ఎలక్ట్రానిక్, ప్రత్యక్ష ఆధారాలను దృష్టిలో ఉంచుకుని సిజెఐ ఆరోపణలు నిజమేనని తేలుతోందని నివేదిక పేర్కొంది. అలహాబాద్ హైకోర్టు జస్టిస్‌గా ఉన్న వర్మను విధుల నుంచి తొలగించడానికి ఈ ఆధారాలు సరిపోతాయని అభిప్రాయపడింది. జస్టిస్ వర్మపై దర్యాప్తులో భాగంగా 10 రోజుల పాటు 55 మంది సాక్షులను విచారించారు. వారి వాంగ్మూలాలను వీడియోలో చిత్రీకరించారు.

ఈ సందర్భంగా ఓ సాక్షి మాట్లాడుతూ 'నేను ఆ గదిలోకి వెళ్లాను. అక్కడ కుడివైపు నేలపై రూ.500 నోట్ల కట్టలు భారీగా పడున్నాయి. షాకైపోయాను. నా జీవితంలో నేలపై అంత మొత్తం సొమ్ము పడి ఉండటానిన చూడలేదు' అని పేర్కొన్నారు.

ఈ వ్యవహారంలో జస్టిస్ వర్మ కుమార్తె దియా, ఆయన ప్రైవేట్ కార్యదర్శి రాజేందర్‌సింగ్ కార్కి తదితరులను కూడా ప్యానెల్ విచారించింది. అగ్నిమాపక సిబ్బంది తమ నివేదికలో నోట్ల వివరాలు నమోదు చేయకుండా రాజేందర్‌సింగ్ అడ్డుకొన్నట్లు తెలిసింది.

కానీ, ఆ ఆరోపణలను ఆయన తిరస్కరించారు. ఈయేడాది మార్చి14న ఢిల్లీలోని జస్టిస్ వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చోటుచేసుకోగా ఈ ఘటనలో భారీ మొత్తంలో కాలిన నోట్ల కట్టలు బయటపడటం కలకలం రేపింది.

ఈ ఘటన అనంతరం మార్చి 28న సుప్రీంకోర్టు కొలీజియం జస్టిస్ యశ్వంత్‌వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసి ఆయనకు ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించవద్దని సూచించింది.

నోట్ల కట్టల ఘటనపై సుప్రీంకోర్టు ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని నియమించింది.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayindia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

**టెండర్ ప్రకటన నం. G/E.29/Tr./ టెండర్ నోటీస్/12/2025-26**

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ట్రాక్షన్/గుంతకల్ ఈ క్రింది పనులకు ఇ-టెండర్‌లు ఆహ్వానిస్తున్నారు.

టెండర్ నంబర్ : GTL-TRD-29-eTN-24-2025-26, పనిపేరు : గుంతకల్ డివిజన్-GTL-RU సెక్షన్‌లో 120 TKM ప్రైవేట్ సైడింగ్స్ యొక్క OHE నిర్వహణ కార్యకలాపాల యొక్క అవుట్ సోర్సింగ్. సుమారు విలువ (రూ): 73,00,043/-. బయానా (రూ): 1,46,000/-. టెండర్ ముగింపు తేదీ మరియు సమయం : 10.07.2025 15.00గం. వద్ద.

గమనిక: 1. టెండర్ డాక్యుమెంట్‌ను టెండర్‌దారులు ఉచితంగా www.ireps.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. టెండర్ బిడ్డింగ్ నిమిత్తం మరియు ఇతర వివరాలకు http://www.ireps.gov.in లాగిన్ అవ్వండి. సవరణ ఏవైనా ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ట్రాక్షన్, గుంతకల్.

**ఇ-టెండర్ ప్రకటన నం. 02-2025 తేదీ: 16.06.2025**

భారత రాష్ట్రపతి తరపున డిప్యూటీ చీఫ్ ఇంజనీర్/గతిశక్తి యూనిట్/గుంతకల్ క్రింది పనులకు ఇ-టెండర్ కోరుతున్నారు. ముగింపు తేది మరియు సమయం : 10.07.2025 11.00గం. వద్ద.

క్ర.సం.: 01. టెండర్ నం.: GSU-GTL-ROB-02-2025 పని వివరణ : (1) SW-I-గుంతకల్ డివిజన్: గూటీ-వాడీ సెక్షన్: మరిచేతల్- రాయచూర్ స్టేషన్‌ల మధ్య మ్యేన్డ్ LC 216@ కిమీ.555/1-2 బదులుగా టూ లేన్ రోడ్ ఓవర్ బ్రిడ్జి (ROB) యొక్క నిర్మాణం ప్రతిపాదించబడింది. (2) SW-II-గుంతకల్ డివిజన్: గూటీ-వాడీ సెక్షన్: మరిచేతల్- రాయచూర్ స్టేషన్‌ల మధ్య మ్యేన్డ్ LC 217@ కిమీ.558/6-7 బదులుగా టూ లేన్ రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం ప్రతిపాదించబడింది. (3) SW-III-గుంతకల్ డివిజన్: గూటీ-వాడీ సెక్షన్: రాయచూర్-ఎర్మారాస్ స్టేషన్‌లు (టూ ప్యాకెట్ సిస్టమ్) మధ్య మ్యేన్డ్ LC 219@ కిమీ.567/6-7 బదులుగా టూ లేన్ రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం ప్రతిపాదన. ప్రకటిత విలువ (రూ): 1060037999.28, బయానా (రూ) : 5450200.00.

బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాలకు http://ireps.gov.in లాగిన్ అవ్వండి. ఏ సవరణ అయినా ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది.

డిప్యూటీ చీఫ్ ఇంజనీర్, గతిశక్తి యూనిట్, గుంతకల్.

**టెండర్ నం. 18-WS-25-26-Sr.DEE-M-HYB**

Sr.DEE/M/HYB, భారత రాష్ట్రపతి తరపున క్రింద పేర్కొన్న టెండర్‌లకు ఇ-టెండర్‌లు కోరుతున్నారు. ముగింపు తేదీ: 15.07.2025, 15.00. బిడ్డర్‌లు వారి ఒరిజినల్/రివైజ్‌డు బిడ్స్ ముగింపు తేదీ మరియు సమయం వరకు మాత్రమే దాఖలు చేయగలరు. మ్యేన్యువల్ ఆఫర్స్ ఈ టెండర్‌కు అనుమతించబడవు మరియు వచ్చిన మేన్యువల్ ఆఫర్‌లు అటువంటివి పట్టించుకోబడవు.

క్ర.సం.: 01 పని వివరణ : టెండర్ నం. 18-WS-25-26-Sr.DEE-M-HYB : హైదరాబాద్ డివిజన్: 1) TSMD/MLY: టెండమ్ పిట్ వీల్ లేత్ షెడ్‌కు విద్యుత్ ఏర్పాటు మరియు షెడ్ యొక్క సౌకర్యాల పెంపుదల. 2) రైల్ నిలయం వద్ద మెకానికల్ డిపార్టుమెంట్ సైడ్ ఎంట్రన్స్ వద్ద PCME కార్యాలయం వద్ద కొత్త ఎలివేటర్ యొక్క ఏర్పాటు. లిఫ్ట్‌కు విద్యుత్ ఏర్పాట్లు. సుమారు ధర : రూ.78,10,942/-. బయానా (రూ): 1,56,200/-. పూర్తి చేయు కాలం : 12 నెలలు. ముగింపు తేది : 15.07.2025.

వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in నోటీస్ బోర్డ్ లోకేషన్‌లో టెండర్ పూర్తి వివరాలు చూడవచ్చును. Sr.DEE/M/HYB హైదరాబాద్ భవన్, సికింద్రాబాద్ 500071 కార్యాలయం.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (M), హైదరాబాద్

**టెండర్ నోటీస్ నం. 1-Mech-FIAT-TPTY-R2-25-26**

భారత రాష్ట్రపతి తరపున, DY.CME/CRS/TPTY వారు ఇక్కడ పేర్కొన్న టెండర్ నం.కు ముగింపు తేదీ క్రింద పేర్కొన్న విధంగా 11.00గం. దానికి ఇ-టెండర్‌లు కోరుతున్నారు. బిడ్డర్‌లు వారి ఒరిజినల్/రివైజ్‌డు బిడ్స్ ముగింపు తేదీ మరియు సమయం వరకు మాత్రమే దాఖలు చేయగలరు. ఈ టెండర్‌కు మేన్యువల్ ఆఫర్స్ అనుమతించబడవు. మరియు అటువంటి మేన్యువల్ ఆఫర్స్ వచ్చినవి పట్టించుకోబడవు.

క్ర.సం.: 01 పని వివరణ : టెండర్ నం. 1-Mech-FIAT-TPTY-R2-25-26. "క్యారేజీ రిపేర్ షాప్ తిరుపతి వద్ద SS-I, SS-II మరియు SS-III షెడ్యూల్స్ చేపట్టడానికి, FIAT/LHB బోగీలకు స్ట్రిప్పింగ్, క్లీనింగ్, ఎసెంబ్లింగ్, మరియు పెయింటింగ్. సుమారు ధర : రూ.1,41,35,393.6/-. బిడ్ సెక్యూరిటీ (రూ) : 2,20,700. పూర్తి చేయు కాలం : 12 నెలలు. ముగింపు తేది : 09.07.2025, 11.00గం.

వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in టెండర్ యొక్క పూర్తి వివరాలు నోటీస్ బోర్డ్ లోకేషన్‌లో చూడవచ్చును. చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్, క్యారేజీ రిపేర్ షాప్, తిరుపతి యొక్క కార్యాలయం.

డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ CRS, తిరుపతి

A0905

తదుపరి టెండరు నిబంధనలు /వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in చూడవచ్చును.

# బిన్‌లాడెన్‌ను అప్పుడే మరచిపోయారా?

## మునీర్‌కు డొనాల్డ్ ట్రంప్ విందుపై శశిథరూర్



**న్యూఢిల్లీ, జూన్ 19:** పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్‌కు డొనాల్డ్ ట్రంప్ విందు ఇవ్వడంపై కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ తీవ్రం విమర్శలు గుప్పించారు. ఒసామా బిన్‌లాడెన్‌కు ఆశ్రయం కల్పించడంలో పాక్ పాత్రను అమెరికా మరచిపోకూడదన్నారు. 'వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై దాడిలో ప్రధాన సూత్రధారి ఒసామా బిన్ లాడెన్ ఎపిసోడ్‌ను పాక్ బృందాన్ని కలిసిన కొంతమంది చట్టసభ సభ్యులు మరచిపోయినప్పటికీ అమెరికా ప్రజలు మాత్రం అంత తొందరగా మరిచిపోలేరు. ఇటువంటి వ్యక్తి దొరికేవరకు.. ఓ ఆర్మీ క్యాంపుదగ్గర పాక్ దాచిపెట్టిన విషయాన్ని అమెరికన్లు అంత తొందరగా మరచిపోరు' అని శశిథరూర్ పేర్కొన్నారు. ఉగ్రవాదులకు శిక్షణాపరంగా, ఆర్థికంగా మద్దతు ఇవ్వకూడదనే విషయాన్ని పాకిస్థాన్‌కు అమెరికా అధ్యక్షుడు ఈ సందర్భంగా హెచ్చరించి ఉంటారని ఆశిస్తున్నట్లు చెప్పారు.

**భిన్నాభిప్రాయాలు నిజమే : థరూర్**

కాంగ్రెస్ అగ్రనాయకత్వంలో కొందరితో తనకు భిన్నాభిప్రాయాలు ఉన్న మాట వాస్తవమేనని ఆ పార్టీ సీనియర్ నేత శశిథరూర్ అంగీకరించారు. అయితే, వాటిని పార్టీ అంతర్గత సమావేశంలోనే చర్చిస్తానని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై ఏర్పాటైన ఓ అఖిలపక్ష బృందానికి నాయకత్వం వహించిన థరూర్.. ప్రధాని మోడీని కలిసిన సందర్భంలో పర్యటన గురించి తప్ప వేరే విషయాలేవీ చర్చించలేదని స్పష్టం చేశారు.

# ప్రమాద బాధితకుటుంబాలకు క్షమాపణలు చెపుతున్నా!

## టాటాచరిత్రలోనే ఇలాంటి ప్రమాదం జరగలేదు..

## ఎయిరిండియా ఛైర్మన్, టాటా అధినేత చంద్రశేఖరన్



**న్యూఢిల్లీ,జూన్ 19:** అహ్మదాబాద్‌లో గత గురువారం ఎయిరిండియా విమానం కుప్పకూలిన దురదృష్టకర సంఘటనపై టాటా సన్స్, ఎయిరిండియా ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘోర ప్రమాదంలో 279 మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆయనదిగ్భ్రాంతి వ్యక్తంచేస్తూ, బాధిత కుటుంబాలకు హృదయపూర్వక క్షమాపణలు తెలిపారు. లండన్‌కు బయల్దేరిన డ్రీమ్‌లైనర్ ఏఐ171 విమానం టేకాఫ్ అయిన కొద్ది నిమిషాల్లోనే ఒక భవనంపై కూలిపోయిన విషయం తెలిసిందే. టాటా సంస్థ నడిపే విమానయాన సంస్థలో ఈ ప్రమాదం జరిగినందుకు తీవ్రంగా చింతిస్తున్నాను. ఈ సమయంలో బాధిత కుటుంబాలకు అండగాఉంటాం. వారికి అవసరమైన సాయాన్ని అందించేందుకు కంపెనీ కట్టుబడి ఉంది. ఈ ఘటనకుగానూ బాధిత కుటుంబాలకు హృదయపూర్వకంగా క్షమాపణలు చెబుతున్నానని ఆయన పేర్కొన్నారు. ప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు కొనసాగుతోందని చంద్రశేఖరన్ తెలిపారు. ప్రాథమిక స్థాయి విచారణ ఫలితాలు వెలువడటానికి సుమారు ఒక నెల సమయం పట్టవచ్చని ఆయన అంచనా వేశారు. విమానం అత్యంత భద్రతా ప్రమాణాలతోనే కార్యకలాపాలు సాగిస్తోందని, ఇటీవలే నిర్వహించిన తనిఖీల్లో ఎలాంటి సాంకేతిక లోపాలు బయటపడలేదని ఆయన వివరించారు. ప్రమాదానికి గురైన ఏఐ171 విమానానికి మంచి సేఫ్టీ రికార్డు ఉందని చంద్రశేఖరన్ తెలిపారు. విమానం కుడివైపున ఉన్న ఇంజిన్‌ను మూడు నెలల క్రితమే, అంటే 2025 మార్చి నెలలో ఓవర్‌హాలింగ్ సమయంలో అమర్చాం. ఎడమవైపు ఇంజిన్‌కు చివరిసారిగా 2023 జూన్‌లో నిర్వహణ పనులు చేపట్టారు. తదుపరి షెడ్యూల్ ప్రకారం దానికి 2025 డిసెంబర్‌లో నిర్వహణ చేపట్టాల్సి ఉందని ఆయన వివరించారు. అంతేకాకుండా విమానాన్ని నడిపిన పైలట్లు కూడా అత్యంత అనుభవజ్ఞులని ఆయన స్పష్టం చేశారు.

# ఆంగ్లంలో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షా




**న్యూఢిల్లీ, జూన్ 19:** విదేశీ భాషలకు సంబంధించి కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని, అలాంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవన్నారు. మన దేశ భాషలే మన సంస్కృతికి రత్నాలని పేర్కొన్న ఆయన.. అవి మనగడలో లేకుంటే నిజమైన భారతీయులుగా ఉండలేమని వ్యాఖ్యానించారు. మాజీ ఐఎఎస్ అశుతోష్ అగ్నిహోత్రి రాసిన ఓ పుస్తకాన్ని ఆవిష్కరించిన సందర్భంగా అమిత్‌షా మాట్లాడారు.

'ఈదేశంలో ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి. అటువంటి సమాజం ఏర్పడేరోజులు ఎంతో దూరంలో లేవు. మన దేశ భాషలే మన సంస్కృతికి రత్నాలు. మన భాషలే లేకుంటే మనం నిజమైన భారతీయులుగా ఉండలేం. దేశ భాషా వారసత్వాన్ని పునరుద్ధరించే సమయం ఆసన్నమైంది. ఇందు కోసం ప్రయత్నం చేయాలి' అని అమిత్‌షా పిలుపునిచ్చారు. మన దేశాన్ని, మన సంస్కృతిని, మన మతాన్ని అర్థం చేసుకునేందుకు ఏ పరాయి భాష సరిపోదన్నారు. విదేశీ భాషలతో సంపూర్ణ భారతీయ భావనను ఊహించుకోలేమన్నారు. అయితే, ఇది ఎంత కష్టమో తనకు తెలుసని, అయినప్పటికీ ఇందులో భారత సమాజం విజయం సాధిస్తుందన్న విశ్వాసం ఉందన్నారు. మన దేశంతోపాటు ప్రపంచాన్ని కూడా మన సొంత భాషలతోనే నడిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఐఎఎస్ అగ్నిహోత్రి మాట్లాడుతూ.. కేంద్ర సర్వీసు ఉద్యోగులకు ఇచ్చే శిక్షణలో మార్పు ఎంతో అవసరమని అన్నారు.

# ఉత్తమ స్కూళ్ల పోటీలో భారత్

## హర్యానా, మహారాష్ట్ర, కర్ణాటక, యుపి నుంచి పోటీపడుతున్న పాఠశాలలు



**లండన్, జూన్19:** ప్రపంచ ఉత్తమ పాఠశాల బహుమతులకు సంబంధించి వివిధ కేటగిరీల్లో తుది పది స్థానాల్లో నిలిచిన విద్యాసంస్థల్లో నాలుగు భారతీయ పాఠశాలలకు చోటు లభించింది. ఈ మేరకు ఉత్తమ ఉపాధ్యాయులను ఆకర్షించడానికి, నిలబెట్టుకోవడానికి సహాయపడేందుకు ఉద్దేశించిన 'విధి నిర్వహణకు ఉత్తమ పాఠశాల' సభ్యత్వం కోసం హర్యానా, మహారాష్ట్ర, కర్ణాటక, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి నాలుగు పాఠశాలలు పోటీదారులుగా నిలిచాయి. ఈ యేడాది అక్టోబరులో ఇందుకు సంబంధించి ప్రపంచవ్యాప్తంగా విజేతలను ప్రకటిస్తారు. బ్రిటన్ కేంద్రంగా పనిచేసే 'టి4 ఎడ్యుకేషన్' అనే సంస్థ కొవిడ్ మహమ్మారి నేపథ్యంలో తరగతి గదుల్లో, వెలుపల జీవితాలను మార్చుతున్న పాఠశాలలకు ఓ వేదిక సృష్టించడమే లక్ష్యంగా 'ప్రపంచ ఉత్తమ పాఠశాల బహుమతులు' కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. సమాజ భాగస్వామ్యం, పర్యావరణ కార్యాచరణ, నవకల్పన, ప్రతికూలతను అధిగమించడం, ఆరోగ్యకర జీవితాలకు మద్దతుగా నిలవడం వంటి 5 విభాగాల్లో ఉత్తమ పాఠశాలలను ఎంపిక చేయనున్నారు. హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఉన్న ప్రభుత్వ బాలికల సీనియర్ సెకండరీ స్కూల్ ఆరోగ్యకర జీవితాలకు మద్దతు విభాగంలో, మహారాష్ట్రలోని పుణె సమీపంలో ఖేడ్ తాలూకా జలిందర్ నగర్‌లోని జెడ్పీ స్కూల్, సమాజ భాగస్వామ్యం విభాగంలో, కర్ణాటక రాజధాని బెంగళూరులోని జెపి నగర్ ఎక్యా స్కూల్, నవకల్పన విభాగంలో, కర్ణాటక రాజధాని బెంగళూరులోని జెపి నగర్ ఎక్యా స్కూల్, నవకల్పన విభాగంలో, వారణాసిలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్, పర్యావరణ కార్యాచరణ విభాగంలో తుది పది పోటీదారుల జాబితాలో నిలిచాయి.

వీటితోపాటు కమ్యూనిటీ ఛాయిస్ విభాగంలో ఓ బహుమతి ఉంటుంది. పురస్కారాలకు సంబంధించి 5 విభాగాల్లో తుదిజాబితాలో చోటు సంపాదించిన 50 పాఠశాలలకు కలిపి ఓటింగ్ నిర్వహించి 'సమాజ ఎంపిక' విభాగంలో ఓ పాఠశాలకు పురస్కారం అందిస్తారు. ఇందుకు సంబంధించి ఈ వారంలోనే ఓటింగ్ ప్రక్రియ మొదలవనుంది. మరోవైపు, ఈ పోటీలోని విజేతలు, తుదిజాబితాలో చోటు సంపాదించిన 50 పాఠశాలల ప్రతినిధులను ఈ ఏడాది నవంబరు 15, 16 తేదీల్లో దుబాయ్‌లోని అబుదాబిలో జరిగే ప్రపంచ పాఠశాలల సదస్సుకు ఆహ్వానిస్తారు.




# దెబ్బతిన్న బ్లాక్ బాక్స్

## డేటా విశ్లేషణ కోసం విదేశాలకు తరలింపు

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం కేసు

**న్యూఢిల్లీ, జూన్19:** గుజరాత్‌లో ఇటీవల జరిగిన ఘోర విమాన ప్రమాదం యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. అహ్మదాబాద్ నుంచి టేకాఫ్ అయిన ఎయిరిండియా విమానం కొద్దిసేపటికే కుప్పకూలిన సంగతి తెలిసిందే. ఈ విమానానికి సంబంధించిన అత్యంత కీలకమైన బ్లాక్‌బాక్స్ ప్రమాదంలో దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. అందులోని డేటాను విశ్లేషించేందుకు దాన్ని విదేశాలకు పంపించేందుకు సిద్ధమైనట్లు సమాచారం. ఈ సమాచారాన్ని అధికార వర్గాలు తెలిపినట్లు పలు మీడియాల్లో కథనాలు వెల్లడిస్తున్నాయి. ప్రమాదం అనంతరం స్థానిక బిజె వైద్య కళాశాల భవనంపై నుంచి అధికారులు దీన్ని స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా ప్రమాద సమయంలో అది దెబ్బతిన్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. నుంచి మెరుగైన సమాచారం రాబట్టేందుకు అమెరికాలోని వాషింగ్టన్ డిసిలోని జాతీయ రవాణా భద్రతా బోర్డుకు పంపే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. యూఎస్‌కు పంపే సమయంలో ప్రొటోకాల్స్ పాటించడంతో పాటు భారత్‌కు చెందిన అధికారుల బృందం కూడా బ్లాక్‌బాక్స్‌తో పాటు వెళుతుందని తెలిపారు. దీనిపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ నెల 12న లండన్ వెళ్లేందుకు అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన విమానం గాల్లోకిఎగిరిన వెంటనే ఓ మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంపై కూలిపోయింది. 241 మంది ప్రయాణికులతో సహా మొత్తం 270 మంది ప్రాణాలు కోల్పోయారు. విమాన ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలను తెలుసుకునేందుకు బ్లాక్‌బాక్స్‌లోని సమాచారం కీలకం. నిపుణులు నిమగ్నమయ్యారు.

## స్టూడెంట్ వీసా జారీ ప్రక్రియ షురూ

**వాషింగ్టన్,జూన్ 19:** అమెరికాలో ఉన్నతవిద్యను అభ్యసించాలనుకునే విదేశీ విద్యార్థులకు కీలక అప్‌డేట్. గత కొంత కాలంగా తాత్కాలికంగా నిలిపివేసిన విద్యార్థి వీసా ఇంటర్వ్యూల షెడ్యూలింగ్ ప్రక్రియను డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం తిరిగి ప్రారంభించింది. అయితే, ఈసారి వీసా దరఖాస్తులతో పాటు దరఖాస్తుదారుల సోషల్ మీడియా కార్యకలాపాలను తప్పనిసరిగా పరిశీలించనున్నట్లు అమెరికా విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఇందుకోసం కొత్త మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ కొత్త నిబంధనపై విదేశాంగ శాఖ సీనియర్ అధికారి ఒకరు మాట్లాడుతూ, ఈ సోషల్ మీడియా తనిఖీ ద్వారా మా దేశంలోకి ప్రవేశించే ప్రతి వ్యక్తిని సమగ్రంగా పరిశీలించడానికి వీలు కలుగుతుంది. వీసా కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల సామాజిక మాధ్యమ ఖాతాలను యూఎస్ కాన్సులర్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తారు. ఇందుకోసం దరఖాస్తుదారులు తమ సోషల్ మీడియా ప్రొఫైళ్ల ప్రైవసీ సెట్టింగ్స్‌ను పబ్లిక్‌గా మార్చుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఈ ఏడాది మే నెలాఖరునుంచి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా రాయబార కార్యాలయాలు, కాన్సులేట్లలో కొత్తగా విద్యార్థి వీసాలకు దరఖాస్తు చేసుకునే వారి ఇంటర్వ్యూల షెడ్యూలింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేసిన సంగతి తెలిసిందే.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
నిట్ నెం.05/e-pro./TO/2025-26, తేది: 18.06.2025
విజయవాడ, (R&B) డివిజన్‌లోని 2 భవన నిర్మాణ పనుల కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫామ్ కింద ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానించబడుతున్నాయి. అంచనా విలువ : రూ.6.80 లక్షలు. టెండర్ స్వీకరించడానికి చివరి తేది: 20.06.2025 నుండి 24.06.2025 మ.3.30గం.వరకు. తదుపరి వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.eprocurement.gov.in లో చూడవచ్చును.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, (R&B) డివిజను, విజయవాడ.
DIPR.NO. 16742/CL/ADVT/1/1/2022-23 తేదీ: 19.06.2025

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
నెం. 4/టి.ఓ/2025-26, తేది: 17.06.2025
ర.భ.శాఖ, మైలవరం డివిజను పరిధిలో గల రోడ్డు మరమ్మతు 01 పనికిగాను టెండర్లు ఆహ్వానించడమైనది. 01 పనికి అంచనా విలువ : రూ.9.00 లక్షలు. టెండర్లు స్వీకరించు తేదీలు: 23.06.2025, 10.00గం. నుండి. తదుపరి వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in లో చూడగలరు. ఫోన్ నెం: 08659222239, 9440818058.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) డివిజను, మైలవరం.
DIPR.NO. 16749/CL/ADVT/1/1/2022-23 తేదీ: 19.06.2025

దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayindia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

**ఇ-టెండర్ ప్రకటన నం. 21-2025 తేది: 18.06.2025**

సీనియర్ డివిజనల్ ఇంజనీర్/సమన్వయం/గుంతకల్ వారు భారత రాష్ట్రపతి తరపున క్రింది పనులకు ఇ-టెండర్లు కోరుతున్నారు. ముగింపు తేదీ & సమయం: 15.07.2025 15.00 గం. వద్ద

క్ర.సం.: 01 టెండర్ నం.: Engg-GTL-Central-1870 పని వివరణ: గుంతకల్ డివిజన్: RU-GTL, GTL-WADI, BAY-GTL, KLU-GTL, NDL-DHNE-PDL-GTL, GY-PDL మరియు NDL-YA సెక్షన్లు: Sr.DEN/Central/ GTL మరియు DEN/North/GTL పరిధిలో 5 సంవత్సరాల కొరకు (RDSO అనుమతి గల సంస్థ మాత్రమే) ఏజెన్సీచే (ఎలక్ట్రానిక్ టైప్) కర్వ్-226 నం.లపై ట్రాక్ మౌంటెడ్ ఆటోమేటిక్ గాజ్ ఫేస్ లూబ్రికేటర్స్ యొక్క సరఫరా, స్థాపన, కమిషనింగ్ మరియు నిర్వహణ. (113 నం.లు Sr. DEN/Central సెక్షన్‌లో మరియు 113 నం.లు DEN/North సెక్షన్‌లో) (టూ ప్యాకెట్). ప్రకటిత విలువ: (రూ)లో: 29,56,57,358.4, బయానా (రూ)లో: 16,28,300.00

క్ర.సం.: 02 టెండర్ నం.: Engg-GTL-West-1871 పని వివరణ: గుంతకల్ డివిజన్: KPD-PAK-TPTY, DMM-PAK, DMM-KLU-GY, GDR-RUT-PTY, RU-GY మరియు NDL-YA సెక్షన్లు: Sr.DEN/South/ GTL మరియు DEN/West/GTL పరిధిలో 5 సంవత్సరాల కొరకు (RDSO అనుమతి గల సంస్థ మాత్రమే) ఏజెన్సీచే (ఎలక్ట్రానిక్ టైప్) 242 నం.ల-కర్వ్‌లపై ట్రాక్ మౌంటెడ్ ఆటోమేటిక్ గాజ్ ఫేస్ లూబ్రికేటర్స్ యొక్క సరఫరా, స్థాపన, కమిషనింగ్ మరియు నిర్వహణ. (71 నం.లు Sr. DEN/South సెక్షన్‌లో మరియు 171 నం.లు DEN/West సెక్షన్‌లో) (టూ ప్యాకెట్). ప్రకటిత విలువ: (రూ)లో: 31,65,88,852.8, బయానా (రూ)లో: 17,33,000.00

సవరణ ఏవైనా ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడును.

డివిజనల్ రైల్వే మేనేజర్, వర్క్స్, గుంతకల్

**టెండర్ నం. M232-BTC-09- తేది: 18.06.2025**

భారత రాష్ట్రపతి తరపున, డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్/RYPS, దక్షిణ మధ్య రైల్వే, వేగన్ వర్క్‌షాప్, గుంటుపల్లి-521241 ఇ-టెండర్ కోరుతున్నారు.

టెండర్ నం.: M232-BTC-09 తేది: 18.06.25 వివరణ: దక్షిణ మధ్య రైల్వే, గుంటుపల్లి, వేగన్ వర్క్‌షాప్ వద్ద 06 నెలల కాలానికి "బేసిక్ శిక్షణా కేంద్రం కొరకు మౌలిక సదుపాయాల యొక్క ఏర్పాటు" టెండర్ విలువ: (రూ): 38,44,927.73 (రూపాయలు ముప్పై-ఎనిమిది లక్షల నలభై-నాలుగు వేల తొమ్మిది వందల ఇరవై-ఏడు మరియు పైసలు డెబ్బై మూడు మాత్రమే), డిపాజిట్ చేయవలసిన బయానా (రూ): 76,900.00 (రూపాయలు డెబ్బై-ఆరు వేల తొమ్మిది వందలు మాత్రమే), పూర్తి చేయు కాలం: 06 నెలలు, టెండర్ డాక్యుమెంట్ ధర: ఉచితం, వేలిడిటీ ఆఫర్: ఓపెనింగ్ యొక్క తేదీ నుండి 60 రోజులు, టెండర్ యొక్క టైప్: IRGCC-2022 చే నియంత్రించబడే వర్క్స్ టెండర్ టెండరింగ్ యొక్క పద్ధతి: ఓపెన్ టెండర్-సింగిల్ ప్యాకెట్. బిడ్ ముగింపు యొక్క తేదీ మరియు సమయం: తేదీ 11.07.2025 యొక్క 15.00 గం. టెండర్ డాక్యుమెంట్ మరియు సవరణ: వెబ్‌సైట్ http://www.ireps.gov.in వీక్షించండి. ఉత్తర ప్రత్యుత్తరాలకు పోస్టల్ చిరునామా: చీఫ్ వర్క్ షాప్ మేనేజర్, వేగన్ వర్క్‌షాప్, గుంటుపల్లి-521241.

డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ WWS, గుంటుపల్లి

**టెండర్ నం. N-SG-36-2025-26-DL-10 తేది: 18.06.2025**

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్/నాందేడ్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, నాందేడ్ వారు క్రింది పనులకు ఇ-టెండరింగ్ ద్వారా బహిరంగ టెండర్లు 11.07.2025 యొక్క 15.00 గం. వరకు ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.: 01 టెండర్ నం.: N-SG-36-2025-26-DL-10 పని పేరు: నాందేడ్ డివిజన్‌లో కాలం చెల్లిన డేటా లాగర్ మరియు ఫెయిల్యూర్ ఎనాలిసిస్ సిస్టమ్ యొక్క రిప్లేస్‌మెంట్. సుమారు విలువ: (రూ): 4,66,64,029/-, బిడ్ సెక్యూరిటీ డిపాజిట్ (రూ): 3,83,300/-. పూర్తి చేయు కాలం: 06 నెలలు, టెండర్ ఫారం ధర (రూ): నిల్

పైన పేర్కొనబడిన టెండర్ 11.07.2025న 15.00 గం. వద్ద ముగించబడుతుంది.

సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్, నాందేడ్

**టెండర్ నం. Y/SG/36-2025-26/10 & 11 తేది: 19.06.2025**

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్, హైదరాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు క్రింది పనులకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా బహిరంగ టెండర్లను తేదీ 21.07.2025 యొక్క 11.30 గం. వరకు ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.: 01 టెండర్ నం.: Y/SG/36/2025-26/10 పని పేరు: హైదరాబాద్ డివిజన్‌లో రెండు సంవత్సరాల కాలానికి HBL తయారీ 48 ఇంటిగ్రేటెడ్ విద్యుత్ సరఫరా (IPS) సిస్టమ్‌ల యొక్క వార్షిక నిర్వహణ కాంట్రాక్ట్. సుమారు విలువ: (రూ): 15264000, బయానా (రూ): 226300

క్ర.సం.: 02 టెండర్ నం.: Y/SG/36/2025-26/11 పని పేరు: హైదరాబాద్ డివిజన్‌లో రెండు సంవత్సరాల కాలానికి అమరరాజా తయారీ 22 మేజర్ మరియు 01 మినీ ఇంటిగ్రేటెడ్ విద్యుత్ సరఫరా (IPS) సిస్టమ్‌ల యొక్క వార్షిక నిర్వహణ కాంట్రాక్ట్. సుమారు విలువ: (రూ): 5118300, బయానా (రూ): 102400

సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్, హైదరాబాద్

**టెండర్ నోటీస్ నం. 61 to 62_ DRM_W_HYB_25 తేది: 18.06.2025**

భారత రాష్ట్రపతి తరపున డివిజనల్ రైల్వే మేనేజర్/వర్క్స్, హైదరాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు క్రింది పనులకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా 10.07.2025 యొక్క 15.00 గం. వరకు బహిరంగ టెండర్లు కోరుతున్నారు.

టెండర్ నం.: 61_DRM_W_HYB_25 పని పేరు: SC-MUE సెక్షన్ (DEN/North/HYB) ADEN/MED పరిధి క్రింద MJF-MLY స్టేషన్‌ల మధ్య వివిధ లొకేషన్స్ వద్ద బార్బ్‌డ్ వైర్ ఫెన్సింగ్, ఓవర్ హెడ్, ఆపై పనితో రాయి ఉపయోగించి సరిహద్దు గోడ నిర్మాణం. సుమారు విలువ (రూ): 3,13,62,119, బయానా (రూ): 3,06,800

టెండర్ నం.: 62_DRM_W_HYB_25 పని పేరు: LGD/క్యారేజీ వర్క్‌షాప్ వద్ద 17.50 X 16M చే ట్రింగ్ షాప్ షెడ్ యొక్క పొడిగింపు. సుమారు విలువ (రూ): 1,14,96,867, బయానా (రూ): 2,07,500

సీనియర్ DEN/Co-ord/ హైదరాబాద్

A0912

తదుపరి టెండరు నిబంధనలు/వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద చూడవచ్చును.

20-06pg10exHMNWJQE.qxd:20-06pg10exHMNWJQE.qxd 01/01/01 6:56 AM Page 1



### ఆసియా కప్ స్టేజ్ 2లో

# ఫైనల్స్‌కు భారత్ ఆర్చర్లు

### 5-1తో ఓడిన జపాన్




**న్యూఢిల్లీ:** ఆసియా కప్ స్టేజ్ 2లో భారత జూనియర్ ఆర్చర్లు దూసుకుపోతున్నారు. సింగపూర్‌లో గురువారం జరిగిన ఆసియా కప్ స్టేజ్ 2లో భారత జూనియర్ ఆర్చర్లు మూడు టీమ్ ఫైనల్స్ కు దూసుకెళ్లడం ద్వారా తమ ఆధిపత్య పరుగును కొనసాగించారు. పురుషుల రికర్వ్ విభాగంలో రెండో సీడ్ గా నిలిచిన భారత జట్టు, ఐదో సీడ్ బంగ్లాదేశ్ ను 5-1 తేడాతో ఓడించి, మూడో సీడ్ జపాన్ తో ఫైనల్ పోరుకు సిద్ధమైంది. విష్ణు చౌదరి, పరాస్ హుడా, జుయెల్ సర్కార్ త్రయం ప్రారంభం నుండే ఆధిపత్యం చెలాయించి, తొలి సెట్‌ను 55-48తో కైవసం చేసుకుంది. రెండవ సెట్ 55-55తో సమంగా ఉన్నప్పటికీ, భారత్ ఆర్చర్లు బలంగా పుంజుకున్నారు,

మూడవ సెట్‌లో కేవలం ఒక పాయింట్ మాత్రమే కోల్పోయి 59-56తో గెలిచి పోటీని ముగించారు. నాలుగు సెట్ల తర్వాత రెండు జట్లు 232 పాయింట్లతో సమంగా నిలిచిన తర్వాత షూట్‌ఆఫ్ ద్వారా నిర్ణయించబడిన ఉత్కంఠభరితమైన సెమీఫైనల్లో కుశాల్ దలాల్, గణేష్ తిరుమురు మరియు మిహిర్ అపార్ త్రయం ఐదవ సీడ్ ఆస్ట్రేలియాను ఓడించడంతో కాంపౌండ్ పురుషుల టీమ్ ఈవెంట్‌లో భారతదేశం కూడా పతకాన్ని ఖాయం చేసుకుంది. ఫైనల్లో భారత్ ఆర్చర్లు కజకిస్తాన్‌తో తలపడనున్నారు. ఇక షణ్ముఖి బుడ్డే, తేజల్ సాల్వే మరియు తనిష్కా తోకల్‌లతో కూడిన టాప్‌సీడ్ భారత కాంపౌండ్ మహిళల జట్టు నాల్గవ సీడ్ కజకిస్తాన్‌ను 230-229 తేడాతో ఓడించి మరో పతకాన్ని నిర్ధారించుకుంది. వారు ఫైనల్‌లో మలేషియాతో తలపడతారు. అయితే, భారత మహిళల రికర్వ్ జట్టు నిరాశపరచింది. ఐదో సీడ్ వైష్ణవి పవార్, కీర్తి, తమన్నాతో కూడిన జట్లు ఐదు సెట్ల పోరాటం తర్వాత షూట్‌ఆఫ్‌లో నాల్గవ సీడ్ జపాన్ చేతిలో 4-5 తేడాతో ఉత్కంఠభరితమైన క్వార్టర్ ఫైనల్‌లో ఓడిపోయారు. వారు తొలి సెట్‌ను 47-49 తేడాతో కోల్పోయారు. జపాన్ 5-5తోను, రెండవ సెట్‌లో 3-4 మాత్రమే చేయగలిగిన తర్వాత మరింత దిగజారిపోయారు. భారత్ జట్టు మూడవ సెట్‌ను 55-53తోను, నాల్గవ సెట్‌ను 54-52తో కైవసం చేసుకున్న తర్వాత స్కోర్‌లను 4-4తో సమం చేయడానికి గొప్ప స్థితిని ప్రదర్శించారు. షూట్‌ఆఫ్‌లో జపాన్ కేవలం రెండు పాయింట్ల ఆధిక్యంలో ఉంది.

### ఫుట్‌బాల్ టోర్నీ: తజకిస్థాన్ చేతిలో

# భారత్ ఓటమి



**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ ఫుట్‌బాట్ టోర్నమెట్‌లో భారత పురుషుల జట్టు ఓటమిపాలైంది. సెప్టెంబర్‌లో జరగనున్న ఎఎఫ్‌సి అండర్23 ఆసియా కప్-2026 క్వాలిఫైయర్స్ సన్నాహాల్లో భాగంగా తుర్సు ంజోడాలోని టాల్కో అరీనాలో గురువారం జరిగిన అండర్ 23 భారత్ పురుషుల జట్టు తజికిస్తాన్ చేతిలో 2-3 తేడాతో ఓడిపోయింది. మోహన్ బగాన్ సూపర్ జెయింట్ ఫార్వర్డ్ సుహైల్ అహ్మద్ భట్ 33వ నిమిషంలో ప్రతిష్టంభనను ఛేదించి భారత్‌కు ఆధిక్యాన్ని అందించాడు. ఆ తర్వాత అన్సోర్ ఖబిబోవ్ గంట సమయంలో తజికిస్తాన్ తరపున గోల్ చేసి గోల్‌ను సమం చేశాడు. అయితే, నార్త్ ఈస్ట్ యునైటెడ్ ఫార్వర్డ్ పార్థిబ్ గొగోయ్ 85వ నిమిషంలో భారత్‌కు ఆధిక్యాన్ని అందించాడు. భారత్ మొదటి గోల్ కోసం, మాకార్టన్ కుడివైపు నుండి వేగంగా దూసుకుపోతూ, దూసుకు వస్తున్న సుహైల్ పిన్‌పాయింట్ తక్కువ క్రాస్ పంపాడు, అతను ఒకే టచ్‌తో బంతిని గోల్ కీపర్ దాటి వెళ్ళేలా చేశాడు. తజికిస్తాన్ తొలి గోల్ చేయడానికి కొన్ని నిమిషాల ముందు, ఇండియన్ సూపర్ లీగ్‌లో ఎఫ్‌సి గోవా తరపున ఆడుతున్న ఆయుష్ దేవ్ ఛెత్రికి రెడ్ కార్డ్ చూపించాడు. మ్యాన్ అడ్వాంటేజ్‌తో, 59వ నిమిషంలో ముసో ఖఖోరోవ్ ఇచ్చిన క్రాస్‌లో ఖబిబోవ్ టర్నింగ్ చేయడంతో ఆతిథ్య జట్టు స్కోరును సమం చేసింది. భారత్ రెండవసారి ఆధిక్యంలోకి వెళ్ళగలిగింది, మహమ్మద్ ఐమెన్ హాఫ్‌లైన్ దగ్గర బంతిని అడ్డగించి, పార్థిబ్‌కు ఖచ్చితమైన త్రూ బాల్ ఆడాడు, అతను కీపర్‌ను చుట్టుముట్టి గోల్ చేశాడు. అయితే, ఆతిథ్య జట్టు ఇంజురీ టైమ్‌లో రెండు సెట్‌పీస్‌ల నుండి గోల్స్ చేయడంతో భారత్ ఆశ ఎక్కువసేపు నిలవలేదు. అబుబకర్ సులేమోనోవ్ ఇచ్చిన ఫ్రీకిక్‌ను ముహమ్మదిక్‌బోల్ టర్నింగ్ చేయడం ద్వారా తజికిస్తాన్‌ను సమం చేశాడు, ఆ తర్వాత అజీజ్‌బోవ్ ఒక కార్నర్‌లో ఆతిథ్య జట్టుకు అద్భుతమైన పునరాగమనాన్ని పూర్తి చేశాడు.





# నేటి నుండి ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్

### బ్యాటింగ్, బౌలింగ్‌లో సమస్యలు

### టీమిండియాను వేధిస్తున్న బలహీనతలు

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్‌జట్టు 5మ్యాచ్‌ల టెస్ట్‌సిరీస్‌లో ఇంగ్లాండ్‌ను ఎదుర్కోవడానికి సిద్ధమైంది. ఈ సిరీస్ ఈ నెల 20 నుండి ప్రారంభమవుతుంది. అయితే టీమిండియాకు ఇంగ్లాండ్ పర్యటన ఎప్పుడూ పెద్ద సవాల్‌గా నిలుస్తోంది. మరోపక్క ఈ సిరీస్‌కు ముందు, టీమ్ ఇండియాలో కొన్ని సమస్యలు వెంటాడుతున్నాయి. టీమిండియాకు తలనొప్పిగా ఐదుప్రధాన బలహీనతలు ఉన్నాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి అనుభవజ్ఞులు టెస్ట్‌ల నుంచి రిటైర్ అయిన తర్వాత, టీం ఇండియా బ్యాటింగ్ చాలా సమస్యలను ఎదుర్కొంటోంది. టీం ఇండియా బ్యాటింగ్ లైనప్‌లో అనుభవం లేదు. సాయిసుదర్శన్, కరుణ్‌నాయర్, శుభ్‌మాన్ గిల్, ఇంగ్లాండ్‌లో ప్రతి ఒక్కరూ బ్యాటింగ్ చేయడంలో ఇబ్బంది పడవచ్చు. ఆస్ట్రేలియాలో బుమ్రాపై భారత్ ఎక్కువగా ఆధారపడుతోంది.మరే ఇతర బౌలర్‌వికెట్లు తీయడం కనిపిం చలేదు. మహ్మద్‌షమీ కూడా ఈ పర్యటనలో లేదు, కాబట్టి బుమ్రా మరి యు మహ్మద్ సిరాజ్‌లను ఆడించిన తర్వాత ఇంగ్లాండ్ పరుగులు సాధించే అవకాశం ఉంటుంది. బుమ్రా ఐదు టెస్ట్ మ్యాచ్‌లూ ఆడకపోవచ్చని భారత చీఫ్‌సెలెక్టర్ అగార్కర్ స్పష్టం చేశారు. అటువంటి పరిస్థితిలో, భారత యువ కెప్టెన్ శుభ్‌మాన్ గిల్, ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్ మరియు అనుభవజ్ఞుడైన శార్దూల్ ఠాకూర్ వంటి ఆటగాళ్ళు బాగా రాణిస్తారని ఆశిస్తున్నాడు. కుల్దీప్ యాదవ్‌కు కూడా బాధ్యత ఉంటుంది. భారత కొత్త కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ స్వదేశానికి వెలుపల బ్యాటింగ్ రికార్డు ప్రశ్నార్థకంగా ఉంది. టెస్ట్ క్రికెట్‌లో గిల్ సగటు 35, ఇది అంత బలమైన బ్యాటింగ్ లైనప్ ఉన్న దేశానికి సరిపోదు. స్వింగ్ బాల్‌పై అతని బలహీనత కూడా అందరికీ తెలిసిందే. గిల్ కెప్టెన్సీకి పదోన్నతి పొందడంపై చాలా మంది మాజీ క్రికెటర్లు సందేహం వ్యక్తం చేశారు. అలాగే ఇంగ్లాండ్‌లో బ్యాటింగ్ చేసే పాత పద్ధతి చాలా సులభం. ముఖ్యంగా బంతి స్వింగ్ అవుతున్నప్పుడు. వారు స్వింగ్ ముందు తమ సమతుల్యతను కోల్పోతారు. కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ స్వయంగా స్వింగ్ ముందు అంత బలంగా కనిపించడు. అయితే, కెఎల్ రాహుల్‌కు ఇంగ్లాండ్‌లో ఆడటంలో చాలా అనుభవం ఉంది. బ్యాటింగ్ సరిగా లేకపోవడంతో పాటు, భారత క్రికెటర్లు ఫీల్డింగ్ కూడా సరిగా లేకపోవడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు, సులభంగా క్యాచ్‌లు వదులుకుంటారు. స్లిప్ కార్డన్ కారణంగా ఇంగ్లాండ్‌లో భారత్ చాలా టెస్ట్ మ్యాచ్‌లను కోల్పోయింది. ఇంగ్లాండ్‌లో స్లిప్ క్యాచింగ్ అంత సులభం కాదు. డ్యూక్స్ బంతి కూడా చాలా స్వింగ్ అవుతుంది, బంతి స్టంప్‌లను దాటిన తర్వాత కీపర్ చాలా సమస్యలను ఎదుర్కొంటాడు. స్లిప్ ఫీల్డర్లకు కూడా ఇదే సమస్య వర్తిస్తుంది. బంతి అంచుకు చేరుకున్న తర్వాత కూడా స్వింగ్ అవుతుంది. కాబట్టి క్యాచింగ్ ప్రాక్టీస్ చాలా ముఖ్యం. ఇంగ్లండ్‌ను ఢీకొట్టే ముందు వీటన్నింటినీ టీమిండియా అధిగమించాల్సి ఉంటుంది.

### ఆసియా స్క్వాష్ ఛాంపియన్‌షిప్‌లో

# క్వార్టర్ ఫైనల్స్‌కు వేలవన్

### నిరాశ పరచిన అనాహత్, జోష్నా, ఆకాంక్ష

**న్యూఢిల్లీ:** ఆసియా స్క్వాష్ ఛాంపియన్‌షిప్-2025లో మూడో సీడ్ భారత ఆటగాడు వేలవన్ సెంథిల్‌కుమార్ క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నాడు. మలేషియాలోని కుచింగ్‌లో జరిగిన ఈ టోర్నీలో 16వ రౌండ్‌లో తన జపాన్ ప్రత్యర్థి టోమోటకా ఎండోను తేలికగా ఓడించి, మూడు ఆటలలో (11-3, 11-1, 11-4) కేవలం 8 పాయింట్లు మాత్రమే కోల్పోయి మ్యాచ్‌ను కైవసం చేసుకుని చివరి 8లో తన స్థానాన్ని నిర్ధారించుకున్నాడు. ప్రస్తుత రజత పతక విజేత వేలవన్, గత ఎడిషన్ నుండి తన స్వర్ణం సాధించడంతో పాటు, సౌరవ్ ఘోషల్ తర్వాత ఆసియా వ్యక్తిగత టైటిల్‌ను గెలుచుకున్న రెండవ భారతీయుడిగా అవతరించాలని పట్టుదలతో ఉన్నాడు.



అంతకుముందు, వేలవన్ మొదటి రౌండ్‌లో బై పొందిన తర్వాత రెండో రౌండ్‌లో చైనాకు చెందిన లి హైజెన్‌పై వరుస గేమ్ విజయంతో పోటీని ప్రారంభించాడు. సూరజ్ చంద్ తన ప్రీక్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో హోమ్ ఫేవరెట్ అమీషేన్‌రాజ్ చందరన్ చేతిలో నాలుగు గేమ్‌లలో (11-5, 3-11, 4-111, 3-11) ఓడిపోవడంతో క్వార్టర్ ఫైనల్స్‌లో ఉన్న ఏకైక భారతీయుడు అతనే అయ్యాడు. క్వార్టర్ ఫైనల్లో అతను మలేషియాకు చెందిన జోచిమ్ చువాతో తలపడనున్నాడు, ఈ మ్యాచ్ విజేత అతనికి కనీసం కాంస్య పతకాన్ని నిర్ధారిస్తాడు. కాగా మహిళల సింగిల్స్‌లో జరిగిన 16వ రౌండ్‌కు చేరుకోకపోవడంతో భారతదేశం నిరాశపరిచింది. అనాహత్ సింగ్ మరియు జోష్నా చినప్ప వైదొలిగిన తర్వాత, ఆకాంక్ష సలుంఖే భారత డబ్ల్యూఎస్ బృందానికి నాయకత్వం వహిస్తోంది. కానీ ఆమె రెండవ రౌండ్‌లో మలేషియాకు చెందిన విట్నీ ఇసాబెల్లె విల్సన్ చేతిలో ఓడిపోయి ఘోర పరాజయం పాలైంది. ఫలితంగా వరుసగా మూడో ఎడిషన్‌లో మహిళల సింగిల్స్‌లో భారత్‌కు ఆసియా పతకం చేజారినట్లే అయింది. 2019లో టైటిల్ గెలుచుకున్న జోష్నా చిన్నప్ప భారతదేశం తరపున చివరిగా ఆసియా పతకం గెలుచుకుంది.





# పట్టుబిగిస్తున్న శ్రీలంక

### తొలి ఇన్నింగ్స్‌లో 127 రన్స్‌తో బంగ్లా ఆధిక్యం

**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో శ్రీలంక పట్టు బిగిస్తోంది. నాలుగో రోజు గురువారం ఆట ముగిసే సమయానికి శ్రీలంక తమ తొలి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు నష్టానికి 368 పరుగులు చేసింది. క్రీజులో కమిందు మెండిస్ (37), ధనుంజయ డి సిల్వా (17) ఉన్నారు. లంక బ్యాటర్లలో ఓపెనర్ ఫాథుమ్ నిస్సాంక అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఈ రైట్ హ్యాండ్ బ్యాటర్ తృటిలో డబుల్ సెంచరీ చేసే అవకాశాన్ని కోల్పోయాడు. 256 బంతుల్లో 23 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 187 పరుగులు చేసి ఔటయ్యాడు. నిస్సాంక చండీమాల్ (54)తో కలిసి రెండో వికెట్‌కు 157 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. అంతకు ముందు బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 495 పరుగుల భారీ స్కోర్ సాధించింది. 9 వికెట్లు నష్టానికి 484 పరుగులతో ఓవర్ నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను ప్రారంభించిన బంగ్లా జట్టు కేవలం 11 పరుగులు మాత్రమే చేసి తమ ఇన్నింగ్స్‌ను ముగించింది. బంగ్లా బ్యాటర్లలో ముష్ఫికరల్ రహీమ్ (350 బంతుల్లో 163 పరుగులు, 9 ఫోర్లు), కెప్టెన్ నజ్ముల్ హుస్సేన్ షాంటో (279 బంతుల్లో 148 పరుగులు, 15 ఫోర్లు, 1 సిక్స్) భారీ సెంచరీలతో కదం తొక్కారు. వీరిద్దరితో పాటు వికెట్ కీపర్, బ్యాటర్ లిటన్ దాస్ (123 బంతుల్లో 90 పరుగులు, 11 ఫోర్లు, 1 సిక్స్) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. శ్రీలంక బౌలర్లలో అశిత ఫెర్నాండో 4 వికెట్లు, మిలన్ రత్నానాయకే 3 వికెట్లు, తరిందు రత్ననాయకే 3 వికట్లు పడగొట్టారు.

# వాణిజ్యం

# నష్టాలను వీడని స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 19:** ఇరాన్ ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో మన సూచీలు మరోసారి నష్టాల్లోనే ముగిశాయి. అంతర్జా తీయ మార్కెట్ల నుంచి బల హీన సంకేతాలు, క్రూడాయిల్ ధరల్లో హెచ్చుతగ్గులు దీనికి తోడయ్యాయి. ప్రతీకార సుంకాల అమలుకు ట్రంప్ విధించిన 90 రోజుల విరామం గడువు సమీపిస్తుండడంతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. దీంతో రోజంతా మోస్తరు శ్రేణిలో కదలాడిన సూచీలు.. స్వల్ప నష్టాల్లో ముగిశాయి. బ్లూచిప్ స్టాక్స్ స్వల్ప స్థాయిలో కదలాడగా.. మిడ్, స్మాల్ క్యాప్ స్టాక్స్ మాత్రం అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్ ఉదయం 81,403.94 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,444.66) స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 81,191.04 81,583.94 పాయింట్ల మధ్య కదలాడింది. చివరికి 82 పాయింట్ల నష్టంతో 81,361.87 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 18.80 పాయింట్ల నష్టంతో 24,793.25 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి



మారకం విలువ 86.72గా ఉంది. అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంక్, నెస్లే ఇండియా షేర్లు నష్టాల్లో ముగిశాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, టైటాన్, ఎల్అండ్‌టీ, భారతీ ఎయిర్‌టెల్, మారుతీ సుజుకీ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్‌క్రూడ్ బ్యారెల్ 76.90 డాలర్ల వద్ద కొనసాగింది. బంగారం ఔన్సు 3,392 డాలర్ల వద్ద ట్రేడయింది.

# గోల్డ్ ఈటీఎఫ్‌లతో రెట్టింపు రాబడులు

**న్యూఢిల్లీ, జూన్ 19:** ఎల్ఐసీ ఎంఎఫ్ గోల్డ్ ఈటీఎఫ్ మూడు సంవత్సరాల కాలంలో 23.32 శాతం వార్షిక రాబడిని ఇచ్చింది. దీని నిర్వహణలో ఉన్న ఆస్తులు రూ.330 కోట్లు కాగా మే 9, 2025 నాటికి దాని నికర ఆస్తి విలువ (ఎన్ఏవీ) రూ. 8,848.3616గా ఉంది. దేశీయ బంగారం ధరతో పోలిస్తే ఈ ఈటీఎఫ్ నవంబర్ 2011లో ప్రారంభమైనప్పటి నుంచి 8.42 శాతం వార్షిక రాబడిని ఇచ్చింది. యూటీఐ గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ మూడు సంవత్సరాల కాల వ్యవధిలో 23.14 శాతం వార్షిక రాబడిని ఇచ్చింది. దీని ఏయూఎం రూ.1,983 కోట్లు కాగా మే 9, 2025 నాటికి దాని ఎన్ఏవీ రూ.82.5825గా ఉంది. బంగారం దేశీయ ధరతో పోలిస్తే ఈ ఫండ్ మార్చి 2007లో ప్రారంభమైన ప్పటి నుంచి 12.65 శాతం వార్షిక రాబడిని ఇచ్చింది. ఇన్వెస్కో ఇండియా గోల్డ్ ఈటీఎఫ్ 3 సంవత్సరాలలో 22.84 శాతం వార్షిక రాబడిని అందించింది. దీని ఆస్తి బేస్ రూ. 277 కోట్లు కాగా, మే 9, 2025 నాటికి దాని యూనిట్ ధర రూ.8,528.7274గా ఉంది. దేశీయ బంగారం



ధరతో పోలిస్తే ఈ ఫండ్ మార్చి 2010లో ప్రారంభించినప్పటి నుండి 11.24 శాతం వార్షిక రాబడిని ఇచ్చింది. క్వాంటం గోల్డ్ సేవింగ్స్ ఫండ్ మూడు సంవత్సరాల కాల వ్యవధిలో గోల్డ్ ఇటిఎఫ్ 22.69 శాతం వార్షిక రాబడిని ఇచ్చింది. దీని ఏయూఎం రూ.192 కోట్లుగా ఉంటే మే 9, 2025 నాటికి దాని ఎన్ఏవీ రూ. 37.5149గా ఉంది. బంగారం దేశీయ ధరతో పోలిస్తే ఈ ఫండ్ మే 2011లో ప్రారంభమైనప్పటి నుంచి 9.86 శాతం వార్షిక రాబడిని ఇచ్చింది. హెచ్‌డీఎఫ్‌సీ గోల్డ్ ఈటీఎఫ్ ఫండ్ ఆఫ్ ఫండ్ మూడు సంవత్సరాలలో 22.65 శాతం వార్షిక రాబడిని ఇచ్చింది. దీని నిధి పరిమాణం రూ. 3,871 కోట్లు కాగా, మే 9, 2025 నాటికి దాని యూనిట్ ధర రూ. 30.6635గా ఉంది. దేశీయ బంగారం ధరతో పోలిస్తే ఈ ఫండ్ జనవరి 2013లో ప్రారంభమైనప్పటి నుండి 8.55 శాతం వార్షిక రాబడిని ఇచ్చింది.

# వారెన్ బఫెట్ రూ.52వేల కోట్ల విరాళం!

**న్యూఢిల్లీ, జూన్ 19:** ప్రపంచ కుబేరుల్లో ఒకరైన వారెన్ బఫెట్ మరోసారి తన గొప్ప మనసు చాటుకున్నారు. దాతృత్వ కార్యక్రమాల కోసం ఈ ఏడాది 6 బిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో దాదాపు రూ.52వేల కోట్లు) విలువైన బెర్క్‌షైర్ హాథ్‌వే వాటాలను విరాళంగా ప్రకటించనున్నారు. దీనిపై త్వరలోనే ప్రకటన చేయనున్నట్లు తెలుస్తోంది. బెర్క్‌షైర్ హాథ్‌వే సీఈఓ అయిన బఫెట్ 2006 నుంచి ఏటా జూన్‌లో ఇలా దాతృత్వ కార్యక్రమాల కోసం తన వాటాల్లో కొంత విరాళంగా ఇస్తోన్న సంగతి తెలిసిందే. ఈ మొత్తాన్ని గేట్స్ ఫౌండేషన్‌తో పాటు తన కుటుంబానికి చెందిన నాలుగు ఫౌండేషన్లకు అందజేస్తున్నారు. ఏటా తాను విరాళమిచ్చే వాటాల్లో 5శాతాన్ని బఫెట్ తగ్గిస్తూ వస్తున్నారు. అయితే, బెర్క్‌షైర్ కంపెనీ షేర్ల విలువ పెరుగుతుండటంతో ఈ విరాళాల మొత్తం కూడా పెరుగుతోంది. గతేడాది జూన్‌లో ఆయన విరాళాల ప్రకటన చేసిన తర్వాత నుంచి ఇప్పటివరకు కంపెనీ షేరు విలువ 19శాతం పెరిగింది. 2006 నుంచి ఇప్పటివరకు బెర్క్‌షైర్ కంపెనీల్లో తన వాటా నుంచి సగానికంటే ఎక్కువే బఫెట్ విరాళంగా ఇచ్చేశారు. దీంతో ఆయనకు ఇప్పుడు కంపెనీలో 198119 క్లాస్ఎ షేర్లు ఉన్నాయి. వీటి విలువ ప్రస్తుతం దాదాపు 144 బిలియన్ డాలర్లుగా ఉంది. బఫెట్ ఏటా ఇచ్చే విరాళాల్లో అత్యధికం అంటే దాదాపు 75శాతం గేట్స్ ఫౌండేషన్‌కే వెళ్తుంది. మిగతా మొత్తం తన కుటుంబానికి చెందిన స్వచ్ఛంద సంస్థలకు కేటాయించారు.



# సాఫ్ట్ డ్రింక్స్‌పై రిలయన్స్ దృష్టి..

**ముంబై, జూన్ 19:** ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ కన్జ్యూ మర్ ప్రోడక్ట్స్ సంస్థ శీతల పానీయాల వ్యాపారంపై దృష్టిసారించిం ది. ఈ వ్యాపారంపై పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమవుతోంది. రాబోయే 1215 నెలల్లో దాదాపు రూ.8 వేల కోట్లకు వరకు పెట్టుబడులు పెట్టాలని భావిస్తోందని సంబంధిత వర్గాలు తెలిపాయి. తద్వారా శీతల పానీయాల విభాగంలో పెప్సీ, కోకాకోలా వంటి బహుళజాతి సంస్థల తోపాటు దేశీయంగా ఉన్న చిన్న బ్రాండ్లకు సైతం సవాలు విసరా లని చూస్తోంది. రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్ ద్వారా 2022లో శీతల పానీయాల విభాగంలోకి రిలయన్స్ ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. కాంపా కోలా, సోస్యో సాఫ్ట్‌డ్రింక్స్‌తో పాటు స్పిన్నర్ స్పోర్ట్స్ డ్రింక్, సన్‌క్రష్ జ్యూస్, ఇండిపెండెన్స్ వాటర్ బాటిళ్లను విక్రయి స్తోంది. వీటి ఉత్పత్తిని మరింత పెంచేందుకు 1012 గ్రీన్‌ఫీల్డ్, కోప్యాకింగ్ ప్లాంట్లను ఏర్పాటుచేయాలని కంపెనీ భావిస్తోంది. ఇందుకోసం రూ.68వేల కోట్ల వరకు పెట్టుబడి పెట్టాలనుకొంటోంది. రిలయన్స్ కన్జ్యూమర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ పెట్టబోయే పెట్టుబడుల్లో ఇప్పటివరకు ఇదే అత్యధికం కావడం గమనార్హం. రిలయన్స్‌తో పాటు, భాగస్వామ్య కంపెనీలు కలిసి ఈ మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టనున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో గువాహటిలో జెరిఖో ఫుడ్స్ అండ్ బేవరేజస్ ఎల్ఎల్‌పీతో కలిసి సాఫ్ట్ డ్రింక్స్, వాటర్ బాటిళ్ల ఉత్పత్తి ప్లాంట్‌ను నెలకొల్పింది. ఈశాన్య ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకొని ఈ ప్లాంట్‌ను కంపెనీ ఏర్పాటు చేసింది. త్వరలో బిహార్‌లోనూ ఇలాంటి ప్లాంట్ అందుబాటులోకి రాబోతోంది.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14